RNI.No. APTEL/2014/57702

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం

Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal




సంపుటి : 11 ‖ సంచిక : 281 ‖ గుంటూరు ‖ సోమవారం, ఏప్రిల్ 07, 2025 ‖ VOODAYAM Telugu Daily ‖ వెల : రూ. 1.00 ‖ పేజీలు : 12

# చంద్రబాబు భారీ విరాళం




ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించిన పీ4 విధానానికి అనూహ్య స్పందన వస్తోంది. పీ4 విధానం కింద కొమ్మమూరు లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణానికి నిధులు అందించేందుకు ప్రసాద్ సీడ్స్ ముందుకు వచ్చింది. కొమ్మమూరు లిఫ్ట్ ఇరిగేషన్ పథకం నిర్మాణానికి రూ.10 కోట్లు వితరణగా అందించనున్నట్లు ప్రసాద్ సీడ్స్ అధినేత ప్రసాద్ తెలిపారు. ఈ నేపథ్యంలో ఆయన నిర్ణయాన్ని చంద్రబాబు అభినందించారు. వారితో సమన్వయం చేసుకోవాలని ఇరిగేషన్ అధికారులను చంద్రబాబు ఆదేశించారు. కొమ్మమూరు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌తో గుంటూరు జిల్లా కాకుమాను మండలం రైతులకు లబ్ధి చేకూరనుంది. మండలంలోని 5,315 ఎకరాలకు తాగునీటి స్థిరీకరణ జరగనుంది.

పీ4 విధానం అంటే ఏమిటి?

పీ4 విధానం అంటే పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ పార్ట్‌నర్‌షిప్ అని అర్థం. 2047 నాటికి రాష్ట్రంలో పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించడం సహా సామాజిక-ఆర్థిక అసమానతలను తగ్గించడం, సమగ్ర అభివృద్ధిని సాధించడమే లక్ష్యంగా స్వర్ణాంధ్ర -2047 విజన్ ఆధారంగా ఏపీ ప్రభుత్వం ఈ కార్యక్రమం అమలు చేస్తోంది. ఉగాది పండుగ రోజున మార్చి 30వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పీ4 విధానం ప్రకారం టాప్ పదిశాతంలో ఉన్న సంపన్న వ్యక్తులు, లేదా సంస్థలు అట్టడుగున ఉన్న 20 శాతం పేద కుటుంబాలను ఆదుకోవాలనేది ఆలోచన. పేద కుటుంబాలకు స్థలాలు, ఇళ్ల నిర్మాణం, పారిశుద్ధ్యం, తాగునీటి సదుపాయం, ఎల్‌పీజీ కనెక్షన్లు, విద్యుత్ సరఫరా వంటి సౌకర్యాలు కల్పించాల్సి ఉంటుంది. మొదటి దశలో రాష్ట్రంలోని 20 లక్షల పేద కుటుంబాలను ఎంపిక చేసి వారిని ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వం సంకల్పించింది. ఆర్థిక భరోసా అందించే సంపన్న వర్గాలను మార్గదర్శిగా.. సహాయం పొందే పేద కుటుంబాలను బంగారు కుటుంబంగా పిలుస్తారు. ప్రభుత్వం ఈ కార్యక్రమంలో సంధానకర్తగా మాత్రమే వ్యవహరిస్తుంది. తమ వద్ద ఉన్న సమాచారం ఆధారంగా అత్యంత పేద కుటుంబాలను గుర్తించడం, మార్గదర్శులతో వారిని అనుసంధానం చేయడం చేయటం ప్రభుత్వం పని. మరోవైపు పీ4 కార్యక్రమంలో ఎవరినీ బలవంతంగా చేర్చరు. ఇది పూర్తిగా స్వచ్ఛందంగా జరిగే ప్రక్రియ. బాపట్ల జిల్లాలోని కొత్త గొల్లపాలెంలో ఈ విధానాన్ని పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేశారు.

# పంజాబ్ రైతు నేత దల్లెవాల్ నిరశన దీక్ష విరమణ

### 130 రోజుల పాటు సాగిన నిరాహార దీక్ష తమ పోరు కొనసాగుతుందన్న రైతు నేత



చండీగఢ్ : పంటలకు కనీస మద్దతు ధరపై చట్టబద్ధమైన గ్యారంటీతో సహా ఉద్యమ రైతుల వివిధ కోర్కెలకు మద్దతుగా నిరుడు నవంబర్ 26న ప్రారంభించిన తన నిరశన దీక్షను పంజాబ్ రైతు నేత జగ్జీత్ సింగ్ దల్లెవాల్ ఆదివారం విరమించారు. తన ఆమరణ నిరాహార దీక్షను విరమించవలసిందిగా కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, రైల్వే శాఖ సహాయ మంత్రి రవ్నీత్ సింగ్ బిట్టూ విజ్ఞప్తి చేసిన మరునాడు దల్లెవాల్ ఈ ప్రకటన చేశారు. పంజాబ్ ఫతేగఢ్ సాహిబ్ జిల్లా సిర్‌హింద్‌లో ధాన్యం మార్కెట్‌లో నిర్వహించిన 'కిసాన్ మహాపంచాయత్'లో తన నిరవధిక నిరశన దీక్ష విరమిస్తున్నట్లుగా దల్లేవాల్ ప్రకటించారు. పంటలకు ఎంఎస్‌పికి చట్టబద్ధమైన గ్యారంటీ. తదితర డిమాండ్లపై తమ పోరు కొనసాగుతుందని అదే సమయంలో ఆయన స్పష్టం చేశారు. దల్లెవాల్ ఒక స్ట్రెచర్‌పై నుంచి సభికులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, 'ఆమరణ నిరాహార దీక్ష విరమించవలసిందని మీరంతా కోరారు. నాకుప్రజలు దైవ స్వరూపులు. నేనే ప్రకటించిన రూపంలో ఉద్యమాన్ని మీరు పరికించిన తీరుకు నేను మీకు రుణపడ్డాను. మీ మనోభావాలను మన్నిస్తాను' అని చెప్పారు. 'మోర్చా (ఆందోళన) కొనసాగుతుంది. ఇప్పటికీ నిరవధిక నిరశన విరమించాలని నేను కోరుకోవడం లేదు. కానీ (దీక్ష విరమించాలని) మీరు నన్ను పదే పదే కోరారు

నేను దానిని మన్నిస్తాను' అని దల్లెవాల్ చెప్పారు. ఆందోళనకు మద్దతు సూచనగా చేతులు ఎత్తవలసిందిగా సభికులను దల్లెవాల్ కోరారు. నిరాహార దీక్ష విరమించవలసిందిగా దల్లెవాల్‌కు కేంద్ర మంత్రి శివరాజ్ చౌహాన్ శనివారం విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రి బిట్టూ కూడా దల్లెవాల్‌కు అదే విధమైన విజ్ఞప్తిని శనివారం చేశారు.

# ఆ జిల్లాల్లో వానలు.. ఈ జిల్లాల్లో ఎండలు..




ఆంధ్రప్రదేశ్‌లో మరో ఐదు రోజుల పాటు భిన్నమైన వాతావరణ పరిస్థితులు కొనసాగనున్నాయి. కొన్ని ప్రాంతాల్లో వానలు, మరికొన్ని ప్రాంతాల్లో ఎండలతో విభిన్న వాతావరణ పరిస్థితులు ఏర్పడతాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. దక్షిణ అండమాన్ సమీపంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో కొన్నిచోట్ల వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేశారు. ఈ ఉపరితల ఆవర్తనం ప్రభావంతో వాతావరణంలో మార్పులు చోటు చేసుకుంటాయని, కొన్ని జిల్లాల్లో పిడుగులతో కూడిన భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వెల్లడించారు. రాష్ట్రంలోని కొన్నిచోట్ల వచ్చే ఐదు రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేశారు.

మరోవైపు మరికొన్ని జిల్లాల్లో ఎండ తీవ్రత కూడా క్రమంగా పెరగనుంది. పగటి పూట ఉష్ణోగ్రతలు 2 నుంచి 4 డిగ్రీల వరకూ పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. సోమవారం కొన్నిచోట్ల పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. పిడుగులు పడే అవకాశాలు ఉన్న నేపథ్యంలో పొలాల్లో పనిచేసే కూలీలు, రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వర్షం పడే సమయంలో చెట్ల కింద నిల్చోవద్దని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరోవైపు ఆదివారం అనకాపల్లి, కాకినాడ, శ్రీకాకుళం, బాపట్ల, పల్నాడు జిల్లాలలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసింది. పెరగనున్న ఎండలు.. ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరికలు

మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లో క్రమంగా ఎండతీవ్రత పెరగనున్నట్లు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. సోమవారం రాయలసీమలో 41 నుంచి 43 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేశారు. ఉత్తరాంధ్రలో 39 నుంచి 41 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందన్నారు. కొన్నిచోట్ల అకస్మాత్తుగా పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇక గరిష్ట ఉష్ణోగ్రతల విషయానికి వస్తే ఆదివారం కర్నూలు జిల్లా కామవరంలో 40.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ప్రకాశం జిల్లా పెద్దదోర్నాల 40.7, నంద్యాల జిల్లా దొర్నిపాడు 40.6, పల్నాడు జిల్లా రావిపాడు 40.5లో, శ్రీకాకుళం జిల్లా పొందూరు 40.3లో చొప్పున అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.

# ఏపీలో ఉపాధ్యాయులకు గుడ్ న్యూస్.




ఆంధ్రప్రదేశ్‌లోని ఉపాధ్యాయులకు శుభవార్త. టీచర్ల బదిలీలకు ఏపీ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. మే నెలలో బదిలీ ప్రక్రియ చేపట్టేందుకు ఏపీ పాఠశాల విద్యాశాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఉపాధ్యాయుల బదిలీల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటికే ప్రత్యేక చట్టం తీసుకొచ్చింది. ఈ చట్టం ప్రకారం తొలిసారిగా ఉపాధ్యాయుల బదిలీలు చేయబోతున్నారు. ఇదేసమయంలో ఈసారి ఆదర్శ ప్రాథమిక పాఠశాలల విధానాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకురానున్న సంగతి తెలిసిందే. ఈ ఆదర్శ ప్రాథమిక పాఠశాలల విధానానికి అనుగుణంగా టీచర్ల సర్దుబాటు చేపట్టనున్నారు. ఆదర్శ ప్రాథమిక పాఠశాలల విధానం ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా ఒకటి నుంచి ఐదో తరగతులకు ఐదుగురు ఉపాధ్యాయుల చొప్పున కేటాయిస్తారు.

ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా 7,500 వరకూ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలు ఏర్పాటు కానున్నాయి. వీటిలో 95 శాతానికి పైగా ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ దాదాపుగా పూర్తైనట్లు సమాచారం. 430 పాఠశాలలకు సంబంధించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. రాష్ట్రంలోని ప్రతి వార్డు, గ్రామ పంచాయతీకి ఓ పాఠశాల ఏర్పాటు చేసేలా ఏపీ పాఠశాల విద్యాశాఖ అధికారులు ప్రణాళిక రూపొందించారు. ఈ ప్రక్రియ ఈ నెలాఖరుతో ముగియనుంది. మరోవైపు టీచర్ల సీనియారిటీ జాబితా తయారీ ప్రక్రియను కూడా ఏప్రిల్ 20వ తేదీ నాటికి పూర్తి చేయనున్నారు. టీచర్ల సీనియారిటీ జాబితా విడుదల ఓ వైపు.. ఆదర్శ ప్రాథమిక పాఠశాలల ఏర్పాటు, ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ మరోవైపు జరుగుతోంది. ఇవన్నీ పూర్తైన తర్వాత ఉపాధ్యాయుల బదిలీలు చేపడతారు. మరోవైపు ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించి మే మొదటి వారంలో ప్రకటన విడుదలయ్యే అవకాశం ఉంది. ఆన్‌లైన్‌లో ఈ ప్రక్రియ మొత్తం నడుస్తుంది. ఖాళీల ఆధారంగా ఆప్షన్లను నమోదు చేసుకోవాలి. సీనియారిటీ, రిజర్వేషన్ రోస్టర్ ప్రకారం పోస్టులను విద్యాశాఖ కేటాయిస్తుంది. ఇదే సమయంలో బదిలీ తప్పనిసరి అయిన ఉపాధ్యాయులు ప్రస్తుతం తాము పనిచేస్తున్న పాఠశాలను ఎంపిక చేసుకోకూడదు. అలాగే రెండేళ్లు సర్వీసు పూర్తైన ఉపాధ్యాయులు తమకు నచ్చిన వాటితోపాటు తమ పాఠశాలను కూడా ఆప్షన్ కింద ఎంపిక చేసుకోవచ్చని తెలిసింది. ప్రధానోపాధ్యాయులు,

స్కూలు అసిస్టెంట్లు, ఎస్జీటీలకు పదోన్నతులు, ఎస్జీటీల బదిలీలు ఇలా ప్రక్రియ నడవనుంది. మే 30లోపు ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ఏపీ విద్యాశాఖ భావిస్తోంది.

# వక్ఫ్ చట్టంలో మార్పులకు రాష్ట్రపతి ఆమోదం

### స్వాతంత్ర్యం పూర్వపు ముసల్మాన్ వక్ఫ్ చట్టం రద్దు



న్యూఢిల్లీ : పార్లమెంట్ ఉభయ సభల్లో వాడిగా వేడిగా చర్చ అనంతరం ఇంతకు ముందు పార్లమెంట్ ఆమోదించిన వక్ఫ్ (సవరణ) బిల్లు 2025కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శనివారం ఆమోద ముద్ర వేశారు. ముర్ము ముసల్మాన్ వక్ఫ్ (రద్దు) బిల్లు 2025ను కూడా ఆమోదించారు. 'పార్లమెంట్ ఆమోదించిన ఈ దిగువ చట్టానికి శనివారం (5న) రాష్ట్రపతి అంగీకారం లభించింది. ఇందుమూలంగా సాధారణ సమాచారం కోసం ప్రచురించడమైంది: ది వక్ఫ్ (సవరణ) చట్టం 2025' అని ప్రభుత్వం ఒక నోటిఫికేషన్‌లో తెలియజేసింది.

13 గంటలకు పైగా చర్చ అనంతరం రాజ్యసభ వివాదాస్పద శాసనానికి సమ్మతి తెలిపిన అనంతరం బిల్లును పార్లమెంట్ శుక్రవారం తెల్లవారు జామున ఆమోదించిన విషయం విదితమే. బిల్లుపై చర్చలో ప్రతిపక్షాలు తీవ్ర స్థాయిలో అభ్యంతరాలు వ్యక్తం చేశాయి. అవి బిల్లును 'ముస్లిం వ్యతిరేకం'గాను, 'రాజ్యాంగ విరుద్ధం'గాను అభివర్ణించాయి. కాగా, ప్రభుత్వం ఈ 'చరిత్రాత్మక సంస్కరణ' మైనారిటీ సమాజానికి ప్రయోజనం కలిగిస్తుందని స్పష్టం చేసింది. రాజ్యసభలో బిల్లుకు అనుకూలంగా 128 మంది, వ్యతిరేకంగా 95 మంది వోటు వేయగా, బిల్లుకు సభ ఆమోదం లభించింది. బిల్లును లోక్‌సభ గురువారం తెల్లవారు జామున ఆమోదించింది. సభలో బిల్లుకు అనుకూలంగా 288 మంది, వ్యతిరేకంగా 232 మంది వోటు వేశారు. కాగా, రాజ్యసభ తన సమ్మతి తెలియజేయడంతో పార్లమెంట్ ముసల్మాన్ వక్ఫ్ (రద్దు) బిల్లును ఆమోదించింది. లోక్‌సభ ఇదివరకే బిల్లుకు ఆమోదం తెలిపింది. రాష్ట్రపతి ఆమోద ముద్ర వేసిన తరువాత ముసల్మాన్ వక్ఫ్ చట్టం 1923 రద్దు అయింది.

# సెలవుల సీజన్‌లో పండగలాంటి వార్త..




పరీక్షల సీజన్ ముగిసింది. సెలవుల కాలం మొదలైంది. ఇన్ని రోజులు పరీక్షల హడావిడితో విద్యార్థులు.. విద్యార్థులు పడే ఒత్తిడి చూసి వారి తల్లిదండ్రులు తెగ టెన్షన్ పడిపోయింటారు. ఇక సెలవులు మొదలుకానున్న నేపథ్యంలో విద్యార్థులు, తల్లిదండ్రులు వినోదయాత్రలకు, విహారయాత్రలకు ప్లాన్ చేస్తుంటారు. ఇలాంటి సమయంలో కాకినాడ వాసులకు అదిరిపోయే న్యూస్ అప్ డేట్ వచ్చింది. కాకినాడలో గోకార్ట్ కార్ రేసింగ్ అందుబాటులోకి రానుంది. కాకినాడ బీచ్‌కు పర్యాటకులు, సందర్శకులు తరలి వస్తుంటారు. ప్రకృతి సౌందర్యం చూసి మైమరిచిపోతుంటారు. ఈ నేపథ్యంలో కాకినాడ సాగరతీరాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నారు. దీంతో పర్యాటకుల సంఖ్య కూడా క్రమంగా పెరుగుతూ వస్తోంది. చిన్న పిల్లల నుంచి పెద్దల వరకూ కాకినాడ సాగరతీరంలో ఎంజాయ్ చేసేందుకు వస్తున్నారు. అలాంటి వారికోసం ఇక్కడ ప్రత్యేక ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే గోకార్ట్ కార్ రేసింగ్ అందుబాటులోకి రానుంది. కాకినాడ బీచ్‌కు సమీపంలో సుమారు ఐదెకరాల్లో ఈ గోకార్ట్ కార్ రేసింగ్ ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇప్పటికే పనులు ప్రారంభం కాగా.. ఈ నెలాఖరు నాటికి గోకార్ట్ రేసింగ్ అందుబాటులోకి తేవాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. గోకార్టింగ్?తో పాటుగా హ్యూమన్ గైరో, క్రికెట్, జెయింట్ స్వింగ్, వర్చువల్ రియాలిటీ గేమ్స్ వంటి ఎమ్యూజ్‌మెంట్ యాక్టివిటీస్ కూడా ఉండనున్నాయి. ఇక ఫుడ్ కౌంటర్లు, రైఫిల్ షూటింగ్, ఆర్చరీ వంటి క్రీడా సౌకర్యాలు కూడా కల్పిస్తున్నారు. అన్నింటికీ మించి గోకార్ట్ కార్ రేసింగ్‌కు ఎంట్రీ ఉచితమని అధికారులు చెప్తున్నారు. అయితే గోకార్ట్ కార్ యాక్టివిటీస్‌కు మాత్రం రూ.300 వసూలు చేయనున్నారు. దీంతో కాకినాడ వాసులతో పాటుగా పర్యాటకులకు సమ్మర్ సీజన్‌లో మంచి కాలక్షేపం దొరకనుంది. మరోవైపు కాకినాడలోని వాకాలపూడి పోర్ట్ రోడ్డులో మరో గోకార్టింగ్ ట్రాక్ అందుబాటులోకి రానుంది. ఏస్క్వేర్ గోకార్టింగ్ ఆధ్వర్యంలో రెండో గోకార్ట్ రేసింగ్ ట్రాక్ త్వరలోనే అందుబాటులోకి రానుంది. వాటర్ పార్కు, స్నో వరల్డ్, ఫుడ్ కోర్టులు, మూవీ థియేటర్ సహా 42 రకాల అడ్వెంచర్ యాక్టివిటీస్ ఇందులో ఉండనున్నాయి. దీంతో వేసవి సెలవులలో కాకినాడ వాసులతో పాటుగా.. ఇరుగు పొరుగు జిల్లాల నుంచి వచ్చే పర్యాటకులకు కూడా మంచి వినోదం లభించనుంది.

# సంపాదకీయం

## గ్రీన్ హౌస్ దిశగా 'సాగు'దాం!

మన దేశ జనాభా శరవేగంగా పెరుగుతోంది. దీనికి అనుగుణంగా ఆహారోత్పత్తి పెరగవలసిన అవసరం ఉంది. అయితే దేశంలో 90% మంది సాంప్రదాయ వ్యవసాయం చేస్తున్నారు. ఈ సంప్రదాయ వ్యవసాయంలో అనిశ్చిత వర్షాలు, కరువులు, వరదలు, ఇతర వాతావరణ వైపరీత్యాలు వలన పంటలను నాశనం అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఉష్ణోగ్రతలు పెరగడం వలన పంటల దిగుబడి తగ్గిపోతుంది. వ్యవసాయానికి అవసరమైన నీరు తగ్గిపోవడం వలన పంటలు ఎండిపోతున్నాయి. భూగర్భ జలాలు తగ్గిపోవడం వలన లోతుగా బోర్లు వేస్తున్నారు. రసాయన ఎరువులు, పురుగు మందులను అధికంగా ఉపయోగించడం వలన నేల సారం తగ్గిపోతుంది. పర్యావరణం కలుషితం అవుతున్నది.నేల కోత వలన, పంటలను తెగుళ్ళు, వ్యాధులు ఆశించడం వలన పంటల దిగుబడి తగ్గిపోతున్నది. కార్మికుల వేతనాలు పెరగడం వలన ఉత్పత్తి ఖర్చులు పెరుగుతున్నాయి. ఆధునిక వ్యవసాయ పద్ధతుల గురించి రైతులకు తగినంత అవగాహన ఉండదు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం వలన దిగుబడి పెరుగుతుందని రైతులకు తెలియదు. ఈ సవాళ్లను అధిగమించడానికి, రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించాలి. ఇందులో గ్రీన్ హౌస్ వ్యవసాయం చెప్పుకోదగినది. గ్రీన్‌హౌస్ వ్యవసాయం అంటే నియంత్రిత వాతావరణంలో పంటలను పండించడం. గ్రీన్‌హౌస్‌లు ఉష్ణోగ్రత, తేమ, ఇతర అంశాలను నియంత్రించడానికి సాంకేతికతను ఉపయోగించి అదర్శవంతమైన పరిస్థితులను సృష్టించడం.ప్రత్యేకంగా తయారు చేసిన ఒక కట్టడంలో పంటలను పండిస్తారు. ఇది సాధారణంగా గాజు లేదా ప్లాస్టిక్ వంటి పారదర్శక పదార్థాలతో నిర్మించబడి ఉంటుంది. దీని వలన సూర్యరశ్మి లోపలికి ప్రసరించి లోపల వేడిని నిలుపుతుంది. ఈ వేడి వలన మొక్కలు వేగంగా, ఆరోగ్యంగా పెరుగుతాయి. గ్రీన్‌హౌస్ వ్యవసాయ ముఖ్య ఉద్దేశం పంటలకు అనుకూలమైన వాతావరణ పరిస్థితులను సృష్టించడం. సూర్యుని కాంతి పైకప్పు ద్వారా లోపలికి ప్రవేశించి భూమిని, మొక్కలను వేడి చేస్తుంది. ఈ వేడిని పైకప్పు బయటికి పోకుండా నిరోధించడం వలన లోపల ఉష్ణోగ్రత పెరుగుతుంది. ఈ ప్రక్రియను గ్రీన్‌హౌస్ ప్రభావం అంటారు. లోపల ఉష్ణోగ్రత, తేమ, కాంతి, గాలి ప్రసరణ వంటి వాతావరణ పరిస్థితులను నియంత్రించే అవకాశం ఉండడం మూలాన పంటలకు అనుకూలమైన పరిస్థితులను కల్పించి దిగుబడి పెంచుతుంది.కాలానుగుణ వైవిధ్యాలతో సంబంధం లేకుండా, గ్రీన్‌హౌస్ వ్యవసాయం ఏదైనా పొడవునా పంటల సాగును అనుమతిస్తుంది. నియంత్రిత వాతావరణాన్ని అందించడం ద్వారా గ్రీన్ హౌస్‌లలో మొక్కలు పెరుగుదలకు అనువైన పరిస్థితులను నిర్వహించవచ్చు. పెరుగుతున్న కాలాన్ని పొడిగించడం ద్వారా మరింత స్థిరమైన, ఊహించదగిన ఆహార సరఫరా నిర్ధారించబడుతుంది. ఇది వాతావరణ అంతరాయాలకు గురయ్యే అవకాశాన్ని తగ్గిస్తుంది. ఆఫ్-సీజన్‌లో కూడా రైతులు తమ పంటలను వైవిధ్యపరచగల, మార్కెట్ డిమాండ్‌ను తీర్చగల సామర్థ్యం ఫలితంగా మెరుగైన ఆహార భద్రత ఏర్పడుతుంది. ఈ పద్ధతిలో నేలకోతకు గురికాదు. పంటలను తెగుళ్ళు, వ్యాధులు, వాతావరణ వైపరీత్యాల నుండి రక్షించవచ్చు. తక్కువ భూమిలో ఎక్కువ దిగుబడి పొందవచ్చు.గ్రీన్‌హౌస్ వ్యవసాయం పంట ఉత్పత్తిని పెంచుతుంది. బహిరంగ ప్రదేశంలో పంటలను పండించడం కంటే చదరపు అడుగుకు ఎక్కువ మొక్కలను పెంచవచ్చు. ఇది పంటలకు హాని కలిగించే పక్షులు, ఇతర జంతువుల నుండి పంటలను దూరం ఉంచుతుంది. అధిక విలువైన, వాతావరణ నియంత్రణ అవసరమయ్యే పంటలకు అనుకూలంగా ఉంటుంది. కొన్ని పంటలు గ్రీన్ హౌస్ వాతావరణంలో బాగా పెరుగుతాయి. టమోటాలు, దోసకాయలు, మిరపకాయలు, కరివేపాకు, గులాబీలు, లిల్లీలు, స్ట్రాబెర్రీలు, ద్రాక్ష, పుచ్చకాయలు, ఔషధ మొక్కలు, నారు మొక్కలకు గ్రీన్ హౌస్ వ్యవసాయం మరింత అనుకూలంగా ఉంటుంది. ఎక్కువ నీరు అవసరమైన వరి పంటకు, ఎక్కువ స్థలం, సూర్యరశ్మి అవసరమైన చెరకు, పత్తి పంటలకు, లోతైన నేల అవసరమైన వేరుశనగ, కారెట్ వంటి వాటికి, తక్కువ విలువైన పంటలను గ్రీన్‌హౌస్‌లో పండించడం లాభదాయకం కాదు. ఇటువంటి వాటికి గ్రీన్ హౌస్ వ్యవసాయం అంత ఆచరణీయం కాదు. అనేక ప్రయోజనాలు ఉన్నప్పటికీ, కొన్ని ప్రతికూలతలు కూడా ఉన్నాయి.గ్రీన్ హౌస్ నిర్మాణం, పరికరాల నిర్వహణకు అధిక పెట్టుబడి అవసరం. చిన్న, సన్నకారు రైతులకు ఇది చాలా ఖర్చుతో కూడుకున్నది. రైతులకు తగిన సాంకేతిక నైపుణ్యాలు లేవు. ఈ రంగానికి సంబంధించి మన దేశంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఇంకా పూర్తి స్థాయిలో అందుబాటులోకి రాలేదు. గ్రీన్ హౌస్ లోపల ఉష్ణోగ్రత, తేమ, కాంతిని నియంత్రించడానికి విద్యుత్, నీరు అవసరం. లోపల తేమ, వెచ్చని వాతావరణం వలన తెగుళ్ళు, వ్యాధులు త్వరగా వ్యాప్తి చెందుతాయి. కావలసిన ఉష్ణోగ్రతలను నిర్వహించడానికి, కాంతిని అందించడానికి వెంటిలేషన్ కోసం చాలా విద్యుత్ అవసరం. ఇది శక్తి వినియోగాన్ని పెంచుతుంది. ఇది పర్యావరణానికి హానికి దారి తీయవచ్చు. ఈ సవాళ్లను అధిగమించడానికి, ప్రభుత్వాలు, రైతులు, పరిశోధకులు కలిసి పనిచేయాలి.మన దేశంలో గ్రీన్‌హౌస్ వ్యవసాయం వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ అగ్రదేశాలతో పోల్చితే మన దేశ వాటా ఇంకా పరిమితంగానే ఉంది. దీనికి అనేక కారణాలు ఉన్నాయి. గ్రీన్‌హౌస్ వ్యవసాయ విస్తీర్ణం ఇతర దేశాలతో పోలిస్తే తక్కువగా ఉంది. అధిక పెట్టుబడి పెట్టడం లేదు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఇంకా పూర్తి స్థాయిలో అందుబాటులోకి రాలేదు. దీని వలన రైతులు పూర్తి స్థాయిలో లాభాలు పొందలేకపోతున్నారు. ప్రభుత్వం గ్రీన్ హౌస్ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నప్పటికీ సహకారం మాత్రం అంతంత మాత్రమే ఉంది. పండించిన పంటలను మార్కెట్ చేయడం, విక్రయించడం ఒక సవాలుగా ఉంది. మన దేశంలో గ్రీన్ హౌస్ వ్యవసాయంలో తన వాటాను పెంచుకోవడానికి ఈ సవాళ్లను అధిగమించాలి.ఈ పద్ధతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి ఇంకా అధికంగా ప్రభుత్వం రాయితీలు, సబ్సిడీ అందించాలి. ముఖ్యంగా, చిన్న, సన్నకారు రైతులకు సులభంగా అందుబాటులో ఉండేలా రుణాలు, సబ్సిడీ సౌకర్యాలు కల్పించాలి. ఈ చర్యల ద్వారా దేశం గ్రీన్‌హౌస్ వ్యవసాయంలో తన వాటాను పెంచుకోవచ్చు. భారతదేశంలో గ్రీన్ హౌస్ వ్యవసాయ భవిష్యత్తు చాలా ఆశాజనకంగా ఉంది. గ్రీన్ హౌస్ వ్యవసాయ రాబోయే రోజులలో విస్తృతంగా వ్యాప్తి చెందుతుందని అంచనా వేస్తున్నారు. గ్రీన్ హౌస్‌లలో సెన్సార్లు, ఆటోమేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించబడుతుంది.గ్రీన్ హౌస్ వ్యవసాయం నీటిని ఎరువులను సమర్థవంతంగా ఉపయోగించడం ద్వారా సుస్థిర వ్యవసాయానికి దోహదం చేస్తుంది. తక్కువ స్థలంలో ఎక్కువ దిగుబడిని పొందడానికి వర్టికల్ ఫార్మింగ్ పద్ధతులు ఉపయోగించబడతాయి. నగరాల్లో గ్రీన్ హౌస్‌లను ఉపయోగించి పంటలను పండించడం పెరుగుతుంది. ఇప్పటికే గ్రీన్ హౌస్ వ్యవసాయం అనేక రాష్ట్రాలలో విస్తరిస్తోంది. కూరగాయలు, పువ్వులు, ఇతర విలువైన పంటలను పండిస్తున్నారు. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెంది, ప్రభుత్వ సహకారం పెరిగితే ఈ రంగం మరింత వృద్ధి చెందుతుంది. సుస్థిర వ్యవసాయ పద్ధతులు, సమర్థవంతమైన నీటి యాజమాన్యంపై దృష్టి సారించడం ద్వారా పర్యావరణ ప్రభావాలను తగ్గించవచ్చు.

# రాజయ్య చిత్రాలు... సజీవ రూపాలు

కాపు రాజయ్య. ఈ పేరు తెలియని తెలుగు వారు ఉండరంటే అతిశయోక్తి కాదేమో. కాపు రాజయ్య ( ఏప్రిల్ 7, 1925 %–% ఆగష్టు 20, 2012) తెలంగాణ రాష్ట్రానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు. గ్రామీణ నేపథ్యం గల చిత్రాలకు ఆయన పెట్టింది పేరు. ఈయన చిత్రపటాలు ప్రపంచం లోని పలు దేశాలలో ప్రదర్శింప బడడం తెలుగు వారికి గర్వకారణం.



తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయంలో ఊరూరా వీధి వీధిన, వాడవాడలా ప్రదర్శితాలై, ఉద్యమ కారుల తో మమేకమైన తెలంగాణ గ్రామీణ సాంస్కృతిక రూపాలు అయిన బోనాలు, బతుకమ్మలు, ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు జరిగి పాలనా పగ్గాలు తెరాస చేపట్టాక, అధికారిక పండుగలుగా ప్రకటింప బడటం అందరికి తెలిసిందే. అయితే రాజయ్య ఆయా సాంస్కృతిక వారసత్వ ప్రతీకలను కళా రూపాలుగా దశాబ్దాల క్రితమే కాన్వాసుపై చిత్రీకరించి గ్రామీణ సంస్కృతి ప్రాధాన్యత చాటి చెప్పారు. దైవదత్తమైన ఆయన కుంచెతో ఏ గీత గీసినా, ఆ కుంచె వాటికి ప్రాణం పోసేది. అందుకే ఆయన చిత్రాలు జీవం పోసుకుని కళ్లముందు సజీవంగా కదలాడుతున్నట్లు కనిపిస్తాయి. గ్రామీణ జీవితాలను నిశితంగా పరిశీలించి, సృజనాత్మకత ఉట్టి పడేలా ఆయన వేసిన చిత్రాలు సహజత్వానికి ప్రతిబింబాలు. నిజానికి ఆ చిత్రాలు సామాన్యమైన జనజీవనం తో ముడివడి ఉన్నవే. చీరలపై కనిపించే కోలాటం వంటి బొమ్మలు, కూడా వసంత కేళి, రాధాకృష్ణుల చిత్రం, 'పొలం పనులు' సోది చెప్పే మహిళ, పాలమ్మో పాలు అంటూ వీధుల్లోకి వెళ్ళే గొల్లభామల చిత్రాలు, వడ్డెర మహిళ, ఎల్లమ్మ జోగి ఒక్కొక్కటి రాజయ్య మునివేళ్లతో అలవోకగా చిత్రీకరించిన ఒక కళా ఖండమే. తెలంగాణ పల్లె సీమలకు సంబంధించి జానపదుల జీవితాలతో పెనవేసుకున్న సహజ దృశ్యాలను చిత్రించిన కళాకారులు మరొకరు లేరనేది నూటికి నూరుపాళ్లు నిజం. కాపు రాజయ్య మెదక్ జిల్లా సిద్ధిపేటలో 1925 ఏప్రిల్ 7వ తేదీన జన్మించారు. హైదరాబాద్ ప్రభుత్వ పాఠశాలలో ఆయన చిత్రకళలో డిప్లమా పొందారు. డ్రాయింగ్‌లో మద్రాసు ప్రభుత్వ డిప్లమా కూడా పొందారు. 1963 లో తాను స్థాపించిన లలితకళా సమితి / అకాడమీ ద్వారా ఆయన చెకోస్లోవికియా, హంగేరి, రుమేనియా, బల్గేరియా దేశాల్లో ప్రదర్శనలు పెట్టారు. నిరుపేద కుటుంబంలో పుట్టిన ఆయన కళారంగంలో అత్యున్నత స్థాయికి చేరుకున్నారు. చిన్న వయస్సు లోనే తండ్రి మరణించడంతో ఆయన తీవ్రమైన ఇబ్బందుల పాలయ్యారు. కాపు రాజయ్య కుటుంబాన్ని తండ్రి మిత్రుడు మార్క చంద్రయ్య ఆదుకున్నారు. చిత్రకళలో కాపు రాజయ్యకు కుబేరుడు అనే ఉపాధ్యాయుని ప్రోత్సహించారు. ఉన్నత పాఠశాల లో చదువు తున్నపుడు ఆయన మొదటి చిత్ర ప్రదర్శన జరిగింది. ఆ తర్వాత దాదాపు ఏడు దశాబ్దాలకు పైగా ఆయన తన కుంచెతో చిత్రాలకు ప్రాణప్రతిష్ట చేశారు. తెలుగు చిత్ర కళకు అంతర్జాతీయ కీర్తిని ఆర్జించి పెట్ట గలిగారు. రాజయ్య తొలి చిత్రాలు సంప్రదాయబద్ధమైన, కాలపరీక్షకు నిలిచిన ప్రాచ్య విధానంలో, అంటే వాష్ పద్ధతిలో చిత్రాలు వేశారు. ఆ తర్వాత నకాషీ చిత్రకారుల అద్భుతమైన టెక్నిక్ ఆయను ముగ్ధుడ్ని చేసింది. దాంతో టెంపరా రంగుల వాడకాన్ని ప్రారంభించారు. నకాషీ చిత్రకారులంటే ఆయనకు ఎనలేని అభిమానం. ఇరవై ఏళ్ల పాటు 1950 నుంచి 1970 వరకు ఆయన టెంపరా చిత్రాలు వేశారు. రాజయ్యను 50కి పైగా అవార్డులు వరించాయి. రాష్ట్రప్రభుత్వం ఆయనను 1966లో రజత పత్రంతో, 1969లో తామ్ర పత్రంతో సత్కరించింది. 1975లో ఆయనకు చిత్ర కళాప్రపూర్ణ సత్కారం లభించింది. సీనియర్ ఫెలోషిప్ (1988 లో భారతదేశ ప్రభుత్వం చే), 1992లో తెలుగు విశ్వ విద్యాలయం నుండి చిత్రలేఖనంలో విశిష్ట పురస్కారం లభించింది. రాజయ్య 1993లో కళా ప్రవీణ, 1997లో కళా విభూషణ్, 2000లో హంస, 2007లో లలిత కళారత్న అవార్డు అందుకున్నారు. విదేశాల్లో సైతం ఆయన చిత్రాల ప్రదర్శనలు జరిగాయి. రాజయ్య చిత్రాలు పార్లమెంటు హౌస్, న్యూఢిల్లీలోని నేషనల్ గ్యాలరీ ఆఫ్ మోడరన్ ఆర్ట్, సాలార్‌జంగ్ మ్యూజియం, ఆంధ్రప్రదేశ్ లలితా కళా అకాడమీల్లో ప్రదర్శనకు ఉంచారు.గ్రామీణ పేదల జీవన వైవిధ్య భరితమైన అశేష అజరామర చిత్రాలకు ప్రాణం పోసి, తెలుగు వారి ప్రాచీన కళా రూపాల ను దిగంతాలకు పరిచయం చేసి తెలుగు వారి హృదయాలలో చిరస్థాయిగా నిలిచి పోయిన కాపు రాజయ్య 20 ఆగష్టు 2012 ఆగస్టు 20న 87వ ఏట తనువు చాలించి శాశ్వత చిత్తరువుగా జన హృదయాలలో నిలిచి పోయారు.

# కులాల లెక్కలు.. బిజెపికి చిక్కులు

కులాల వారీగా జనాభా లెక్కలను సేకరించాలని కాంగ్రెస్, ఇతర విపక్షాలు ఎప్పటి నుంచో కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నా చెవిటివాని ముందు శంఖంలా ఉంటోంది. మంగళవారం (ఏప్రిల్ 1) కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్షనాయకుడు మల్లికార్జున ఖర్గే ఈ అంశంపై సవివరంగా ప్రస్తావించారు. కులాల వారీగా జనగణన ఆలస్యం కారణంగా పెద్ద సంఖ్యలో ప్రజలు సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారని పేర్కొన్నారు. యుద్ధాలు, అత్యవసర పరిస్థితులు, ఇతర సంక్షోభాల సమయంలో కూడా జనాభా లెక్కల సేకరణ జరిగిందని, కానీ చరిత్రలో మొదటిసారిగా ప్రభుత్వం రికార్డు స్థాయి లో జనగణన నిర్వహించడంలో జాప్యం చేయడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. దీన్ని నిర్వహించడానికి ప్రభుత్వం ఇష్టపడటం లేదని స్పష్టమవుతోందని విమర్శించారు. ఖర్గే చెప్పిన వివరాల ప్రకారం కేంద్ర ప్రభుత్వానికి కులాల ప్రాతిపదికపై జనాభా గణనపై విముఖత ఉన్నట్టు తెలుస్తోంది. కులాల ప్రాతిపదికగా జనాభా లెక్కలను సేకరించడం సాధ్యం కాదని కేంద్ర ప్రభుత్వం ఎప్పుడో సుప్రీం కోర్టు ముందు చేతులెత్తేసింది. అప్పటినుంచి ఈ సమస్య కొన్నేళ్లపాటు వాయిదా పడుతోంది. 1881 నుంచి దేశంలో ప్రతి పది సంవత్సరాలకు ఓసారి జనాభా లెక్కలను సేకరించడం పరిపాటిగా వస్తోంది. 1931 జనాభా లెక్కలకు ముందు మహాత్మాగాంధీ జనాభా లెక్కలు దేశానికి ఎంత ముఖ్యమో ఆయన గుర్తు చేశారు. మన ఆరోగ్యాన్ని అంచనా వేయడానికి మనకు కాలానుగుణంగా వైద్య పరీక్షలు ఎంత అవసరమో జనాభా లెక్కలు కూడా అంతే అవసరంగా గాంధీజీ ఉదహరించడం ఇక్కడ గమనించాలి. అయితే కులాల వారీ జనాభా లెక్కలు మాత్రం బ్రిటిష్ వారి పాలనలోనే దేశం లో 1933లో చివరిసారి జరిగింది. అప్పటి నుంచి ఆగిపోయిన ఈ ప్రక్రియను తిరిగి చేపట్టాలన్న డిమాండ్ చిరకాలంగా వెనుకబడిన తరగతుల నుంచి వస్తోంది. 1933 నాటి కులాల వారీ సేకరణ ఆధారంగానే ఒబిసిలు దేశ జనాభాలో 36 శాతం మాత్రమే ఉంటారని ఒక వర్గం, 60 నుంచి 70 శాతం వరకు ఉంటారని మరోవర్గం ఎవరికి తోచిన విధంగా వారు వాదన లేవదీయడమే తప్ప కచ్చితమైన వివరాలు ఎవరూ చెప్పలేకపోతున్నారు. అయితే దేశ జనాభాలో వెనుకబడిన తరగతులు అధిక సంఖ్యలోనే ఉంటారని ఎక్కువ శాతం మంది అభిప్రాయపడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో తమకు కేవలం 27 శాతం మాత్రమే రిజర్వేషన్ కల్పించడం న్యాయం కాదని వెనుకబడిన తరగతుల ఆవేదన అరణ్య రోదనగా ఉంటోంది.విపి సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు 1990లో ఒబిసిలకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో 27% కోటా కల్పించారు. అప్పటినుంచి తమ జనసంఖ్య ఎంతో తేల్చి ఆ మేరకు రిజర్వేషన్లు కల్పించాలన్న డిమాండ్ ఆ వర్గాలనుంచి బయలుదేరింది. 2001లోను, 2011లోను జనాభా లెక్కలతోపాటు కులాల వారీ లెక్కలు సేకరించాలన్న ఆలోచన అప్పటి ప్రభుత్వాలు పట్టించుకోలేదు. అయితే యుపిఎ ప్రభుత్వం 2011 జనాభా లెక్కల సేకరణలో వేర్వేరుగా సామాజిక, ఆర్థిక కులగణన పేరుతో కొంత సమాచారాన్ని సేకరించింది. ఈ సమాచారం తమకు అందజేస్తే జిల్లా పరిషత్తులు, పంచాయతీ సమితుల చట్టం కింద ఒబిసిలకు 27% రిజర్వేషన్లు అమలు చేయడానికి వీలవుతుందని 2021లో మహారాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని అభ్యర్థించింది.ఆ మేరకు సుప్రీం కోర్టులో కూడా వ్యాజ్యాన్ని దాఖలు చేసింది. అయినా కేంద్రం చలించలేదు. ఆ సమాచారం తప్పుల తడకగా ఉందని, దానివల్ల ఎలాంటి ప్రయోజనం కలగదని కేంద్రం సాకులు చెప్పి తప్పించుకుంది. 2021 జనాభా లెక్కల సేకరణలో భాగంగా కులాల వారీ లెక్కలు సేకరించడం సాధ్యం కాదని కేంద్రం సుప్రీం కోర్టుకు స్పష్టం చేసింది. బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ కూడా కుల ప్రాతిపదికన జనగణన చేపట్టాలని నాలుగేళ్ల క్రితం ప్రధాని మోడీకి విజ్ఞప్తి చేసినా ఫలించలేదు. ప్రతి పదేళ్లకు ఓసారి చేపట్టే జనాభా లెక్కల సేకరణలో ఎస్‌సి, ఎస్‌టిల జనగణన సాధ్యమవుతున్నప్పుడు ఇతర వెనుకబడిన తరగతుల వివరాలు సేకరించడం ఎందుకు కష్టమవుతుందని కాంగ్రెస్‌తో సహా విపక్షాలు ప్రశ్నిస్తున్నాయి.మండల్ కమిషన్ నివేదిక ఆధారంగా గతంలో విపి సింగ్ ప్రభుత్వం ఒబిసిలకు రిజర్వేషన్ కల్పించినప్పుడు దానికి వ్యతిరేకంగా ఆర్‌ఎస్‌ఎస్ నేతృత్వంలోనే హింసాత్మక ఆందోళనలు చెలరేగడం మరిచిపోలేని వాస్తవం. కులాల గణన పేరు చెబితే కాషాయ నాథులకు కంపరం పుట్టుకొస్తోంది. దీనికి కారణం కులాల శాతాలు బయటపడితే అగ్రవర్ణాలకు దూరం కావలసి వస్తుందని వారి భయం. బిజెపి మొదటి నుంచి హిందుత్వ భావజాలంతో అగ్రవర్ణాలను అక్కునచేర్చుకుని వారిని ఓటు బ్యాంకుగా కొల్లగొడుతోంది. జనాభాలో ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసిలు, మైనారిటీలు దాదాపు 80% వరకు ఉన్నారు. వీరంతా పేదరికంలోనే మగ్గుతున్నారు. మిగిలిన 20% అగ్రవర్ణాలు. అగ్రవర్ణాలదే అన్నిటిలో పైచేయిగా ఉంటోంది.

దేశ సంపద అంతా అగ్రవర్ణాల అనుభవంలోనే ఉందన్న వాస్తవం గణాంకాలతో బయటపడితే తమ ఉనికికే ముప్పు తప్పదన్న పిరికితనం కమలనాథులను వెంటాడుతోంది. ఈ నేపథ్యంలో బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కులాల గణనకు ముందుకు రాకుండా ఏవో సాకులతో విపరీత కాలయాపన చేస్తోందన్న విమర్శలు కాంగ్రెస్ తదితర విపక్షాల నుంచి వస్తున్నాయి. అంతేకాదు ఈ సంవత్సరం బడ్జెట్‌లో జనాభా గణన కోసం రూ. 575 కోట్లు మాత్రమే కేటాయించడం బట్టి చూస్తే కేంద్ర ప్రభుత్వానికి కులాల వారీ జనాభా లెక్కల సేకరణ బొత్తిగా ఇష్టం లేదనిపిస్తోందని రాజ్యసభలో విపక్ష నాయకుడు మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యల్లో యదార్థం లేకపోలేదు.

# ఓపెన్ వర్సిటీ స్థాపకులు భవనం వెంకట్రామ్

అవిభక్త ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి భవనం వెంకట్రామ్ పేరు రాగానే రెండు ప్రధాన అంశాలు గుర్తుకు వస్తాయి. ఒకటి భవనం వెంకట్రామ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి, ఆయన ఆహ్వానంపై హాజరైన, విద్యాభ్యాస సమయంలో ఆయనకు సన్నిహితంగా మెదిలిన ఎన్టీ రామారావుకు ఆ సంఘటనే రాజకీయాల లోకి రావడానికి ప్రేరణగా భావించడం, రెండవది చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డి ఇరువురు భవనం మంత్రివర్గంలో పని చేయడం. భవనం వెంకట్రామ్ (జూలై 18, 1931 – ఏప్రిల్ 7, 2002) అని అందరూ పిలిచే భవనం వెంకట్రామిరెడ్డి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర 9వ ముఖ్యమంత్రి. ఆయన 1982 ఫిబ్రవరి 24 నుండి సెప్టెంబర్ 20 వరకు ఏడు నెలల పాటు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా విధులు నిర్వర్తించారు. రాష్ట్ర గత ముఖ్య మంత్రులు నారా చంద్రబాబు నాయుడు, వై.ఎస్.రాజశేఖరరెడ్డి ఆయన మంత్రి వర్గములో కలసి మంత్రులుగా పనిచేశారు.వెంకట్రామ్ 1931 జూలై 18 న గుంటూరు జిల్లా ముప్పాళ్ల మండలం గొల్లపాడు గ్రామంలో జన్మించారు. ఆయన గుంటూరు పట్టణములో న్యాయవాద వృత్తి ప్రాక్టీసు చేసేవారు. రాజకీయాలలో రాకముందు ఆయన పూర్వపు ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వములో మంత్రి అయిన కందుల ఓబులరెడ్డి దగ్గర పర్సనల్ అసిస్టెంటుగా పనిచేశారు. 1978లో మర్రి చెన్నారెడ్డి ప్రభుత్వములో విద్యా శాఖా మంత్రిగా చేరి శాసన మండలికి నియమితుడైనారు. వెంకట్రామిరెడ్డి కుల రాజకీయాలకు వ్యతిరేకముగా పేరులోని రెడ్డి వదిలి వేశారు. తరువాత అధికారములోకి వచ్చిన అంజయ్య మంత్రివతంలో కూడా మంత్రిగా కొనసాగారు.కాంగ్రెస్ అధిష్టానంతో సన్నిహిత సంబంధాలు కలిగిన వెంకట్రామ్ 1982లో కాంగ్రెస్ పార్టీ అధిష్టాన వర్గ అండతో ముఖ్యమంత్రి అయ్యారు. ఆయన ప్రమాణ స్వీకారోత్సవానికి తన ఒకనాటి రూం మేట్ అయిన నందమూరి తారక రామారావు ను ఆహ్వానించారు. ఆయన హాజరు కాగా, ఆ సంఘటనే రామారావుకు రాజకీయాలలోకి రావలన్న ఆలోచనకు బీజము పడినదని చెబుతారు. పలనాడు ప్రాంతానికి చెందిన వెంకట్రామ్... నందమూరి తారక రామారావుకు గుంటూరు లోని ఆంధ్రా క్రిస్టియన్ కళాశాల (ఎ.సి.కాలేజి)లో చదివే రోజులలో సన్నిహిత స్నేహితులు. 7 నెలల పాలన తర్వాత ఆయన అధిష్ఠాన వర్గము కోరిక మేరకు రాజీనామా చేసి కోట్ల విజయభాస్కరరెడ్డి ముఖ్యమంత్రి అయ్యేందుకు మార్గము సుగమము చేశారు. 1982లో దేశములోనే మొదటిదైన ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వ విద్యాలయం (ఓపెన్ యూనివర్శిటీ) ను నెలకొల్పడం వెంకట్రామ్ ముఖ్యమంత్రిగా సాధించిన పనులలో ఒకటి. కొంతకాలం రాజకీయ సన్యాసము తరువాత వీ.పీ.సింగ్ నేతృత్వంలో జనతా దళ్ పార్టీలో చేరి, తిరిగి కాంగ్రెస్ గూటికి చేరారు. 2000లో రాం విలాస్ పాశ్వాన్, లోక్ జన శక్తి అనే కొత్త పార్టీ పెట్టినప్పుడు ఆయన ఆ పార్టీ ఆంధ్ర ప్రదేశ్ శాఖ అధ్యక్షుడయ్యారు.ఆయన సతీమణి భవనం జయప్రద 1967 నుండి 1978 వరకు వినుకొండ నియోజక వర్గం నుండి శాసనసభ సభ్యురాలుగా గెలుపొందారు. ఆమె పి.వి.నరసింహారావు మంత్రివర్గంలో, జలగం వెంగళరావు మంత్రివర్గంలో మంత్రిగా పని చేశారు.వెంకట్రామ్ 2002 ఏప్రిల్ 7 న 71 సంవత్సరాల వయసులో గుండె పోటుతో హైదరాబాదులోని మహావీర్ ఆసుపత్రిలో మరణించారు.

# విద్యుత్ వ్యాపారాన్ని వ్యతిరేకించిన తాతారావు

భారత దేశ విద్యుత్ రంగానికి నార్ల తాతారావు చేసిన సేవలు చిర స్మరణీయాలు. విద్యుత్ కేంద్రాల డిజైన్లు మార్చడంలో ఆయన చూపిన ప్రతిభ మార్గదర్శకం అయింది. వివిధ పదవులు నిర్వహించి విద్యుత్ ఉత్పాదన సామర్థ్య పెంపుకు విశేష కృషి చేశారు.నార్ల తాతారావు ప్రఖ్యాత భారత విద్యుత్తు రంగ నిపుణుడు, పూర్వపు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విద్యుత్తు బోర్డు మాజీ ఛైర్మన్.నార్ల తాతారావు కృష్ణా జిల్లా కౌతవరం గ్రామంలో 1917 మార్చి 8వ తేదీన జన్మించారు. కౌతవరం లోనే ప్రాథమిక విద్య నభ్యసించారు. బెనారస్ హిందూ విశ్వ విద్యాలయం నుండి 1941లో ఇంజినీరింగ్ పట్టా పొందారు. అమెరికా లోని ఇల్లినాయిస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఎం.ఎస్ డిగ్రీ చదివిన తాతారావు మొదట టాటా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీలో ఉద్యోగిగా జీవితము ప్రారంభించారు. పిదప ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్తు సంస్థ (ఏపీఎస్ఈబీ) డివిజనల్ ఇంజినీరుగా ఉద్యోగ జీవితం మొదలు పెట్టారు. తర్వాత మధ్యప్రదేశ్ విద్యుత్తు బోర్డులో పనిచేసిన కాలంలో దేశం లోనే ఆ సంస్థను అగ్రగామిగా నిలిపారు. థర్మల్ విద్యుత్తు కేంద్రాల డిజైన్లను మార్చడం ద్వారా ఈ రంగంలో పెద్ద విప్లవమే తీసుకొచ్చారు. ఆ తర్వాత ఆ డిజైన్లు దేశాని కంతటికీ ఆదర్శమయ్యాయి. 1974 నుంచి 1988 వరకూ 14 ఏళ్లపాటు ఏపీఎస్ఈబీ ఛైర్మన్ గా పని చేసారు. విద్యుత్తు రంగానికి విశిష్ట సేవలందించి నందుకు గాను 1983లో కేంద్ర ప్రభుత్వం ఆయనను పద్మశ్రీ అవార్డుతో సత్కరించింది.నాగార్జున సాగర్, శ్రీశైలం, దిగువ సీలేరులలో విద్యుత్ ఉత్పాదక సామర్థ్యము పెంచడంలో ప్రముఖ పాత్ర వహించారు.రైతులకు ఉచిత విద్యుత్తు ఇవ్వడాన్ని నార్ల తాతారావు గట్టిగా సమర్థించారు. పేదలకు తక్కువ ధరకే విద్యుత్తు అందజేయాలనేది ఆయన లక్ష్యం. విద్యుత్తుతో వ్యాపారం చేయవద్దనేది ఆయన నినాదం.నార్ల తాతారావు 2007 ఏప్రిల్ 7 న హైదరాబాద్ నగరంలో గుండెపోటుతో మరణించారు. ప్రముఖ పాత్రికేయుడు నార్ల వెంకటేశ్వరరావు తాతారావుకు సోదరులు.మధ్య ప్రదేశ్ విద్యుత్ శాఖ, డివిజనల్ ఇంజినీర్ గాబీ విద్యుత్ బోర్డు, మధ్య ప్రదేశ్, కార్యదర్శి గాబీ మధ్య ప్రదేశ్ విద్యుత్ శాఖ, ఛీఫ్ ఇంజినీర్ గాబీ మధ్య ప్రదేశ్ విద్యుత్ శాఖ, ఛైర్మన్ గాబీ కేంద్ర ప్రభుత్వ జల విద్యుత్ కమిషన్, సభ్యుడుగాబీ సూపర్ థర్మల్ పవర్ స్టేషన్లుకమిటీ, ఛైర్మన్ గాబీ ఎనర్జీ రీసర్చ్ శాఖ, భారత శాస్త్ర సాంకేతిక పరిశోధక పరిషత్, ఛైర్మన్ గాబీ కేంద్రీయ జల విద్యుత్ సమితి, అధ్యక్షుడుగాబీ భారత అల్యూమినియమ్ కంపెనీ, డైరెక్టర్ గాబీ బంగ్లాదేశ్ పవర్ డెవలప్ అడ్వైజర్ గా, తదితర పదవులు నిర్వహించారు.ఓమ్ ప్రకాశ్ భాసిన్ పురస్కారము, పద్మ శ్రీ 1983బీ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ అసోసియేషన్, అమెరికా,గౌరవ సభ్యుడుబీ భారతరత్న, శ్రీ విశ్వేశ్వరయ్య అవార్డు 1985 ఆయన అందుకున్నారు.

# నేటి ఆరోగ్యమే రేపటి ఉజ్వల భవిత

ఆరోగ్యమే ప్రగతికి సోపానం. ఆరోగ్యమే ఆనంద మహాభాగ్యం. శారీరక మానసిక ఉల్లాసానికి ఊతం సణపూర్ణ ఆరోగ్యమే. దీర్ఘాయువు, మహదానంద హేతువు కేవలం మన ఆరోగ్యం మాత్రమే. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్వచనం ప్రకారం శారీరక, మానసిక, సామాజిక, భావోద్వేగ సమతుల్యత మాత్రమే సంపూర్ణ ఆరోగ్యమని, కేవలం జ్వరం లేకపోవడం ఆరోగ్యం కాదని వివరించడం జరిగింది. ఏవి లేకపోయినా ఆరోగ్యం వరంగా పొందిన వారు మాత్రమే భాగ్యవంతులని, అన్నీ ఉండి కూడా ఆరోగ్య సమస్యలు ఉన్న వారు నిరు పేదలుగానే పరిగణించాలి. కరోనా విపత్తు తర్వాత ప్రతి ఒక్కరికీ ఆరోగ్య ప్రాధాన్యత అవగతం అయ్యింది. నేటి అత్యాధునిక వేగవంతమైన డిజిటల్ యుగంలో పర్యావరణ కాలుష్యం, ఆహారపు అలవాట్లు, జీవనశైలిలో మార్పులు ఆరోగ్యాన్ని నిశ్శబ్దంగా హరిస్తూనే ఉన్నాయి, ఆసుపత్రుల గిరాకీలు పెరుగుతూనే ఉన్నాయి. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం–2025 ఇతివృత్తం:

ప్రపంచ ఆరోగ్య సంస్థను ఏర్పాటు చేసిన శుభ సందర్భానికి గుర్తుగా 1950 నుంచి ప్రతి ఏట 07 ఏప్రిల్‌న విశ్వవ్యాప్తంగా "ప్రపంచ ఆరోగ్య దినం" లేదా "వరల్డ్ హెల్త్ డే"ను పాటించుట ఆనవాయితీగా మారింది. ప్రపంచ దేశాల ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, పలు ఇతర సంస్థలు ప్రపంచ ఆరోగ్య దినోత్సవం–2025ను "ఆరోగ్యమే ప్రాధాన్యం, ఆరోగ్యమే భవిష్యత్తు ఆశ (హెల్దీ బిగినింగ్ : హెూప్స్ ఫ్యూచర్)" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేస్తున్నారు. నేటి మాతాశిశు ఆరోగ్యమే రేపటి సౌభాగ్య భవితకు పునాది అని ప్రచారం చేయడం తప్పనిసరి. మాతృ శిశు మరణాలను కట్టడి చేయడం, గర్భిణులకు పోషకాహారం అందించడం,నవజాత శిశువులను పూలలో పెట్టి కాపాడుకోవడం, మహిళాలోక ఆరోగ్యానికి ఊపిరులూదడం లాంటివి నిరంతరం విధిగా కొనసాగాలి. నేటి ఆధునిక యుగంలో సహితం సాలీనా 3 లక్షల గర్భిణి స్త్రీలు మరణించడం, 2 మిలియన్లకు పైగా శిశువులు తొలి మాసంలోనే ప్రాణాలు వదలడం, 2 మిలియన్స్ బిడ్డలు గర్భంలోనే ప్రాణాలోదలడం విచారకరం.సరళ జీవనశైలినా విధిగా పాటించడం: వేకువజామున నిద్ర లేవడం, నిత్యం శారీరక వ్యాయామం చేయడం, సరళ ఆహారపు అలవాట్లను పాటించడం, తగు సమయం నిద్ర పోవడం,

సమయపాలన పాటిస్తూ దినచర్యను అనుసరించడం, ఆశావహ దృక్పథంతో ముందుకు సాగడం, దురలవాట్లకు దూరంగా ఉండడం, రాత్రి 9 గంటలకు నిద్రించే అలవాటు చేసుకోవడం, పోషకాహారం పరిమితంగా తీసుకోవడం లాంటివి సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదిస్తాయని తెలుసుకొని అనుసరించే ప్రయత్నం చేద్దాం. ప్రజలకు ఆరోగ్యకర జీవనశైలి పట్ల అవగాహన కల్పించడం, వ్యాధుల వ్యాప్తి పట్ల వివరణలు, మానసిక ఆరోగ్య ప్రాధాన్యం, వైద్య ఆరోగ్య రంగానికి నిధుల కేటాయింపులో పెద్ద పీట వేయడం, మాతాశిశు ఆరోగ్యం గూర్చి ప్రచారం చేయడం, ఆరోగ్యాన్ని మింగజూస్తున్న దురలవాట్ల పట్ల హెచ్చరికలు చేయడం లాంటివి ఈ రోజున నిర్వహించడం జరుగుతుంది. ఆరోగ్యకర కుటుంబాలు, పౌర సమాజానికి పునాదులు మాతా శిశు ఆరోగ్య పరిరక్షణ మాత్రమే అని తెలుసుకుంటూ, నేటి వైద్య ఆరోగ్య పెట్టుబడి రేపు వందల రెట్ల అభివృద్ధికి పునాదులుగా మారతాయని తెలుసుకుందాం. సమోన్నత సంతోషం, కుటుంబ శ్రేయస్సు, శాంతియుత సమాజ నిర్మాణానికి ఆరోగ్యమే వరప్రసాదమని తెలుసుకుందాం. నేటి తల్లులు, రేపటి తరాలకు సంపూర్ణ ఆరోగ్యాన్ని బహుమతిగా అందజేద్దాం.

## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



మరికల్ మండల ఏప్రిల్06(వుదయం ప్రతినిధి): కేంద్రంలో ఆదివారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం ఫర్నిక రెడ్డి దంపతులు పాల్గొన్నారు స్వామివారికి తలంబ్రాలు పట్టు వస్త్రాలు సమర్పించారు ఆమె మాట్లాడుతూ సీతారాముల ఆశీర్వాదం మరికల్ మండలం ప్రజలకు అందరికీ ఉండాలని అందరూ ఆయుర్ ఆరోగ్య సుఖ సంతోషాలతో ఉండాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి మండల నాయకులు హరీష్ వీరన్న మాజీ ఎంపిటిసి గోపాల్ గోవర్ధన్ పెంట మీది రాఘవేందర్ మండల యువ నాయకులు ఆంజనేయులు మండల యువజన నాయకుడు శ్రీకాంత్ రెడ్డి తో ప అధిక సంఖ్యలో గ్రామస్తు పాల్గొన్నారు

## కన్నుల పండగ సీతారాముల కళ్యాణం..

### భక్తి పర్వశంతో కదిలి వచ్చిన భక్తజనం.





పరకాల ఏప్రిల్ 6 (వుదయం ప్రతినిధి): పరకాల పట్టణంలోని శ్రీ మహాలక్ష్మీదేవి శ్రీ గోదాదేవి సమేత శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం శ్రీరామ్నగర్ బస్ డిపో దగ్గర హుజురాబాద్ రోడ్ లో దేవస్థానము నందు శ్రీరామనవమి పురస్కరించుకొని సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవము చిట్టి రెడ్డి సమ్మక్క పుల్లారెడ్డి నిత్య పరమపద నివాసిని దేవస్థానం వ్యవస్థాపకురాలు ఆధ్వర్యంలో పరకాల శాసనసభ్యులు రేవూరి సునంద ప్రకాష్ రెడ్డి సీతారాముల కళ్యాణ పట్టు వస్త్రములు మరియు ముత్యాల తలంబ్రాలను సమర్పించగా ఉదయము 9:30 నిమిషాల నుండి మధ్యాహ్నం ఒకటి గంటల వరకు అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు రాముల వారి కళ్యాణ మహోత్సవమును సీతాదేవితో వేద పండితుల మంత్రోచ్ఛరణలు మంగళ వాయిద్యాలతో అశేష భక్తజనుల జయ జయ ధనుల నడుమ ముత్యాల తలంబ్రాలతో శ్రీ వైష్ణవి సంప్రదాయంలో జగత్ రక్షకులైన శ్రీ సీతారాముల దివ్య కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వివిధ రకాల సంస్కృత కార్యక్రమాలు నిర్వహిస్తూ భక్తులు సకుటుంబ సపరివార సమేతంగా స్వామివారి కళ్యాణముకు విచ్చేసిన అశేష భక్త జనులను ఆహ్లాదపరుస్తూ భక్తిశ్రద్ధలతో స్వామివారి కళ్యాణమును కన్నులారా తిలకించారు. పరకాల పట్టణ నికి చెందిన లలిత నర్సింగ్ హోమ్ డాక్టర్ శ్రీమతి డాక్టర్ లలితా దేవి రాజేశ్వర్ ప్రసాద్ దాతలు ఇచ్చే మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమంను నిర్వహించగా స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి వచ్చిన భక్తులు స్వామి వారి తీర్థ ప్రసాదము స్వీకరించి వారి కృపకు ప్రాప్తులైనట్లు తెలిపారు.

## పరకాల ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు..

### కుంకుమేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వెంకటేశ్వర్లు.




పరకాల ఏప్రిల్ 6 (వుదయం ప్రతినిధి) పరకాల పట్టణంలోని ప్రముఖ దేవస్థానాలు శ్రీ కుంకుమేశ్వర దేవస్థానం, పరకాల డిపో పరిసరాలలోని శ్రీరామాలయం మలకపేట హనుమాన్ టెంపుల్ పరకాల పరిసరాల్లో గల పలు ఆలయాల్లో శ్రీరామనవమిని పురస్కరించుకొని శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం లో భాగంగా స్వస్తి శ్రీ చాంద్రమాన శ్రీ విశ్వ వసు నామ సంవత్సర చైత్ర శుద్ధ నవమి ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒకటి గంటల వరకు పునర్వసు నక్షత్ర యుక్త అభిజిత్ లగ్న సుముహూర్తమున శ్రీ శ్రీ అయోధ్య పురాదీశ్వర మహారాజాదిరాజా శ్రీ కౌసల్య దశరథ మహారాజు జేష్ఠ పుత్రుడు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు రామచంద్ర ప్రభు కళ్యాణ మహోత్సవం చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి జనకమహారాజు జేష్ట పుత్రిక సీతాదేవితో వేద ప్రమాణంగా దివ్య సుమహూర్తమున పండితోత్తముల మంత్రోచ్ఛరణల మంగళ వాయిద్యాల అశేష భక్తజనం జయ జయ ధనుల నడుమ అత్యంత వైభవంగా నిర్వహించిన కళ్యాణ మహోత్సవంలో పాల్గొని భక్తిశ్రద్ధలతో కనులారా తిలకించి స్వామివారి తీర్థ ప్రసాదం స్వీకరించి శ్రీరామచంద్ర ప్రభు వేషధారణలో ఉన్న చిన్నారులతో ముచ్చటిస్తూ పరకాల పరిసర గ్రామ ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు.

## భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



మరికల్ మండల ఏప్రిల్06(వుదయం ప్రతినిధి): కేంద్రంలోని ఆదివారం భారతీయ జనతా పార్టీ అవిశ్వాయ దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు మండల యువజన నాయకుడు వేణుగోపాల్ మరికల్ పాత బస్టాండ్ దగ్గర జెండా పండుగ నిర్వహించార ఏప్రిల్ ఆరు 1980లో నుండి విడిపోయి బిజెపి పార్టీ ఏర్పడి పార్టీ అధ్యక్షునిగా అటల్ బీహార్ వాజ్పేయి ఎన్నికయ్యారు ఈ సందర్భంగా జెండా పండుగ జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర

## రాజ్యాంగం పుస్తకం కాదు ఒక పవిత్ర గ్రంథం పరిరక్షించుకోవడం మనందరి బాధ్యత

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 06(వుదయం ప్రతినిధి) రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, అంబేద్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప గొప్ప వ్యక్తుల ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథం అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం భూపాలపల్లి పట్టణంలోని 7, 26 వార్డు(టీ – 2 క్వార్టర్స్)లల్లో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ ఆద్వర్యంలో నిర్వహించిన పాదయాత్రలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ముందుగా బాపూజీ, అంబేద్కర్, రాజ్యాంగం చిత్రపటాలకు ఎమ్మెల్యే పూల మాల వేసి యాత్రను ప్రారంభించారు. యాత్ర అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ మన దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నేడు పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యమన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, అంబేద్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. గ్రామ, మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. గాంధీ అంబేద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. ఈ యాత్రలో ఎమ్మెల్యే వెంట పలువురు మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

## తీలేరు ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



మరికల్ మండల ఏప్రిల్06(వుదయం ప్రతినిధి): కేంద్ర పరిధిలోని తీలేరు గ్రామంలో ఆదివారం ఘనంగా శ్రీరామనవమి వేడుకలు నిర్వహించారు పేట జిల్లా అధ్యక్షులు కె ప్రశాంత్ కుమార్ రెడ్డి పవిత్ర దంపతులు కళ్యాణ వేడుకల్లో పాల్గొన్నారు 19 సంవత్సరాల నుండి కల్యాణ వేడుకలు వైభవంగా గ్రామంలో జరుపుకుంటామని ఆయన అన్నారు గ్రామ ప్రజలని భగవంతుడు చల్లగా చూడాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రేవంతమ్మ మాజీ ఎంపిటిసి తో పాటు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## నకిరేకల్ లో మెగా రక్తదాన శిబిరం



నకిరేకల్ ఏప్రిల్ 6 ( వుదయం ప్రతినిధి ): నకిరేకల్ పట్టణంలోని ముస్లిం మైనార్టీ కమిటీ హాల్ నందు మెగా రక్తదాన శిబిరాన్ని కేర్ హాస్పిటల్ సహకారం తో ,15వ వార్డు మైనార్టీ ఇంచార్జీ ఆర్గనైజర్ ఎండి. సోహెల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా యువకులు పెద్ద ఎత్తున రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం అనేది ప్రతి ఒక్కరు చేయాల్సిన సామాజిక బాధ్యత అని, రక్తం సరైన సమయంలో అందకపోవడం వల్ల ఆపదలో ఉన్న ఎంతోమంది తమ ప్రాణాలను కోల్పోతున్నారని తెలిపారు. రక్తదానం వల్ల ఆపదలో అత్యవసర సమయాల్లో ఉన్న వారి ప్రాణాలను కాపాడడానికి తోడ్పడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలు కండి అని, ఒకరికి జీవితాన్ని ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు మతిన్, జాకీర్ హుస్సేన్, అక్బర్, నవీజుద్దీన్, అర్షద్, అబ్బు, వసీం, యాసిర్, ఖలీల్, యహియ, ఫయాజ్, షోయబ్, నదీం, దిల్షాద్, అతీక్ మరియు మర్రి నిఖిల్, ప్రవీణ్, భాస్కర్,చెరుకు మధు, శశి, తదితరులు పాల్గొన్నారు.

## మాదారంలో మంచినీటి ఎద్దడి.. తిప్పలు పడుతున్న కార్మికులు, ప్రజలు





బెల్లంపల్లి, ఏప్రిల్ 06 (వుదయం ప్రతినిధి) తాండూరు మండలంలోని మాదారం టౌన్ షిప్ కార్మికవాడల్లో మంచినీటి ఎద్దడి నెలకొన్నది. అసలే ఎండాకాలం అందులో గత ఐదు రోజులుగా సింగరేణి మంచినీళ్లు రాకపోవడంతో కార్మికులు, విశ్రాంత కార్మికులు, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తక్షణమే నీటిని పునరుద్ధరణకు సింగరేణి యాజమాన్యం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. నెలల వ్యవధిలో రెండు సార్లు మోటర్లు చేడిపోవడంతో నీళ్లు రాక ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.వెంటనే మాదారం టౌన్ షిప్ ప్రజల దాహార్తిని తీర్చాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ సింగరేణి అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోటార్లు రిపేర్ అయిన సందర్భంలో యాజమాన్యం స్టాండ్ బై మోటర్లను ఏర్పాటు చేసుకుంటే ఇలాంటి పరిస్థితి రాదని తక్షణమే స్టాండ్ బై మోటార్లను ఏర్పాటు చేసుకొని మంచినీటి సమస్యకు పురస్కార మార్గాన్ని చూపలని ఆయన సూచించారు. గత ఐదు రోజుల నుంచి సకాలంలో మంచినీళ్లు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే చర్యలు చేపట్టి రోజూ రెండు పూటలా మంచినీళు అందించాలని డిమాండ్ చేశారు సింగరేణి డివైసి సివిల్ భాషా ను వుదయం ప్రతినిధి చారవణిలో సంప్రదించగా యుద్ధ ప్రాతిపదికన మంచినీళ్లు ఇచ్చేందుకు చర్యలు చేపడుతున్నామని, రేపు లేదా ఎల్లుండి నుంచి సకాలంలో మంచినీళ్లు వస్తాయని అలాగే కొత్త మోటర్లను కొనుగోలు చేయుటకు యాజమాన్యం ఆర్డర్ ఇచ్చిందనిఆయన తెలిపారు.

## శ్రీ సరస్వతి విద్యాపీఠం ఆవిర్భావ దినోత్సవం...



కోరుట్ల ఏప్రిల్ 06 (వుదయం ప్రతినిధి) ఆదివారం శ్రీరామ నవమి పర్వదిన సందర్భంగా కోరుట్ల పట్టణ శ్రీ సరస్వతి శిశు మందిరం పాఠశాలలో విద్యాపీఠం ఆవిర్భావ దినోత్సవం వేడుకను నిర్వహించారు ఉదయాన్నే ప్రబంధ కారిణి కార్యదర్శి వనపర్తి చంద్ర మోహన్ – రమ్య దంపతుల ఆద్వర్యంలో శ్రీరామునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు విద్యాపీఠం ఏ విధంగా ఆవిర్భవించిందొ వివరించారు ఈకార్యక్రమంలో సమితి కార్యదర్శి చెట్పల్లి శంకర్ ఉపాధ్యక్షులు వడ్లకొండ రాజ గంగాధర్ సభ్యులు ముదిగొండ రాజేశం బీమనాతి రాజగంగారాం ప్రబంధ కారిణి సహ కార్యదర్శి కొత్త సందీప్ సభ్యులు అందె శివ ప్రసాద్ కొండబత్తిని అమర్నాథ్ తాడికొండ విశాల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపు వెంకటేష్ ఆచార్య బృందం తదితరులు పాల్గొన్నారు

## భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం...

### బిజెపి జెండాను ఆవిష్కరించిన మల్యాల మారుతి



కోరుట్ల ఏప్రిల్ 06 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా ఆదివార కథలాపూర్ మండల భారతీయ జనతా పార్టీ మండల కార్యాలయంలో మండల అధ్యక్షులు మల్యాల మారుతి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేపట్టారు ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ప్రపంచంలోని అతిపెద్ద రాజకీయ పార్టీ అని అన్నారు రాబోయే రోజుల్లో రాష్ట్రంలో స్థానిక సంస్థ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయ దుందుబి మోగిస్తుందని అలాగే భారతీయ జనతా పార్టీ దిన దిన అభివృద్ధిగా దేశం మొత్తం కాషాయామయం అవుతుందని సంతోషం వ్యక్తం చేశారు ఈకార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిపేల్లి గోపాల్ రెడ్డి భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు రాచమడుగు వెంకటేశ్వరరావు పిడుగు ఆనంద్ రెడ్డి అల్లూరి బాపు రెడ్డి నరెడ్ల రవి గడ్డం జీవన్ రెడ్డి జిల్లా సత్యం మ్యాకల రాజేష్ దయ్యి లక్ష్మీనర్సయ్య గంగాధర్ రాజారెడ్డి మహేష్ శ్రీకర్ గణేష్ శ్రీకాంత్ ప్రణీత్ శివకుమార్ మహేష్ గణేష్ గంగమల్లయ్య కిషోర్ రాజశేఖర్ గణేష్ రాజేష్ మధు తదితరులు పాల్గొన్నారు

## శ్రీరాముని దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి...

### ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

### భారత రాష్ట్ర సమితి పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు సతీమణి సరోజినమ్మ దంపతులు

మేట్ నుంచి ఏప్రిల్ 06 (వుదయం విలేఖరి) మెట్ పల్లి పట్టణ ఎస్సారెస్పీ క్యాంపులో గల రామాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం నిర్వహించారు ఇట్టి కళ్యాణ మహోత్సవంలో కోరుట్ల నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ జగిత్యాల జిల్లా భారత రాష్ట్రపతి అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు సరోజనం దంపతులు పాల్గొన్నారు శ్రీసీతారాముల దీవెనలతో ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ తెలిపారు శ్రీ రామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఎస్సారెస్పీ క్యాంపులో గల రామాలయంలో నిర్వహించిన కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఇద్దరం ఆయన మాట్లాడుతూ సకల గుణ సంపన్నుడు శ్రీరాముడు రామచంద్రుడికి ఎన్ని కష్టాలు ఎదురైనా ఏనాడూ ధర్మం వీడలేదని అబద్ధం ఆడలేదన్నారు ప్రజారంజక పాలకుడు శ్రీరాముని జీవితం తరతరాలకు ఆదర్శనీయమని ఆ జానకీ వల్లభుడి ఆశీస్సులు ప్రజలందరిపై సదా ఉండాలని కోరుకుంటూ అందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో



ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు సతీమణి సరోజనము దంపతులతో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ఆలయ కమిటీ సభ్యులు పట్టణ పుర ప్రముఖులు యువకులు మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

## అత్యంత వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవం...



కోరుట్ల ఏప్రిల్ 06 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ సీతారాముల కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు కళ్యాణ మహోత్సవానికి విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ పక్షాన ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు బీర్నంది నర్సింహాచారి ఆలయ ఈవో ఎం విక్రమ్ జూనియర్ అసిస్టెంట్ పేడిపల్లి నర్సయ్య పేస్ చైర్మన్ ఎలిశెట్టి భూమారెడ్డి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ పుప్పాల ప్రభాకర్ ఉమాదేవి దంపతులు ప్రముఖులు ఏతిరాజం నర్సయ్య వెంకటేశ్వర భజన మండలి సభ్యులు ఆండాల్ గోష్టి బృందం సభ్యులు యువకులు మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

## సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ జన్మదిన వేడుకలు...

### వయోవృద్ధుల సంరక్షణ మహిళా చట్టాలపై అవగాహన సదస్సు...



జగిత్యాల ఎప్రిల్ 06 (వుదయం ప్రతినిధి) తెలంగాణ అల్ సీనియర్ సిటిజన్స్ పెన్షనర్స్ అసోసియేషన్ల జగిత్యాల జిల్లా శాఖల ఆధ్వర్యంలో ఆ సంఘాల రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ జన్మదినోత్సవం సందర్భంగా వయోవృద్ధుల రక్షణ పోషణ సంక్షేమ చట్టంపై సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ సఖి భరోసా మహిళా చట్టాలపై రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కే కృష్ణా రెడ్డి లు అవగాహన కల్పించారు ఆదివారం తెలంగాణ అల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ కార్యాలయంలో జరిగిన ఇట్టి అవగాహన సదస్సుల్లో సీనియర్ సిటిజన్స్ పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షులుహరి ఆశోక్ కుమార్ జన్మదిన వేడుకలు నిర్వహించారు ఈజన్మదిన వేడుకల్లో 20 మంది నిరుపేద వయోధికులకు పాదరక్షలు గొడుగులు హరి ఆశోక్ కుమార్ అందజేశారు జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ సూచనల మేరకు వయోధికులకు అండగా ఉంటూ ఆర్డీవోలకు వృద్ధుల సమస్యల పరిష్కారం కు కేసులు దాఖలు జేస్తూ వారి సంక్షేమంకు కృషి చేస్తున్న సీనియర్ సిటిజన్స్ జిల్లా డివిజన్ మండల.గ్రామాల ప్రతినిధులను హరి ఆశోక్ కుమార్ రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కృష్ణా రెడ్డిలు సన్మానించారు ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కందుకూరి కృష్ణా రెడ్డి ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం కౌన్సెలింగ్ అధికారులు పిసి హన్మంత్ రెడ్డి పబ్బా శివానందం ఉపాధ్యక్షులు ఎండి యాకూబ్ ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల ఆశోక్ రావు జిల్లా టీబీసీ జేఏసీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గంగం జలజ పట్టణ అధ్యక్షురాలు సింగం పద్మ,సీనియర్ సిటీజన్స్ జగిత్యాల మండల మహిళా అధ్యక్షురాలు బైరి రాధ వివిధ సంఘాల నాయకులు సీనియర్ న్యాయవాది పి సతీశ్ రాజ్ జర్నలిస్టు అల్లే రాము సింగం గంగాధర్ సింగం భాస్కర్ సింగం గంగాదర్ కాలగిరి గంగారెడ్డి ఎండి ఎక్బాల్ సయ్యద్ యూసుఫ్ యాకూబ్ హుస్సేన్ సీనియర్ సిటీజన్స్ పెన్షనర్స్ టీఎన్జీఓ టీ రెవెన్యూ వివిద యువజన మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు

# నర్సంపేటలో బిజెపి 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

ఇది ఆవిర్భావ దినోత్సవమే కాదు మాకందరికీ పండుగ రోజు.

కాంటెస్టెడ్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కంభం పాటి పుల్లారావు.





నర్సంపేట ఏప్రిల్06(వుదయం ప్రతినిధి): నర్సంపేట మున్సిపాలిటీ పరిధి లోని 13 వ వార్డ్ మరియు అంబేద్కర్ సెంటర్ 161 బూత్ లలో ఘనంగా భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించినారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ కంభంపాటి పుల్లారావు కార్యకర్తలకు బిజెపి కుటుంబ సభ్యులకు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ అనేది నాయకుల పార్టీ కాదని దేశంలోని ప్రజల పార్టీ అని పార్టీ కార్యకర్తలు అదరూ క్రమశిక్షణతో రెండు ఎంపీ స్థానాలతో ప్రస్థానం మొదలుపెట్టి ఇప్పుడు వాజ్పేయి అద్వానీ లాంటి నేతల దిక్సూచితో నాటి నుండి నేటి నాయకత్వం మోది అమిత్ షా ద్వయం వరకు దేశానికి మొదటి స్థానం ఇచ్చి పార్టీకి రెండో స్థానం తర్వాతే తను అంటూ ఒక సైదాంతిక సిద్ధాంతాన్ని ఏర్పరచుకొని దేశ ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తూ ప్రతి కార్యకర్త నిస్వార్ధంగా పార్టీకి కృషి చేస్తూ కార్యకర్తలే నాయకులు గా ఉన్న ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని అన్నారు. చిట్టచివరి పేదల సంక్షేమమే లక్ష్యంగా అంత్యోదయ విధానంతో ఏకాత్మక మానవతావాదం ఆచరణగా ఆర్థిక, సాంస్కృతిక జాతీయవాదమే సిద్ధాంతంగా సర్వస్పర్శి - సర్వవ్యాపిగా దేశవ్యాప్తంగా నలుమూలల విస్తరించి వికసిత్ భారత్ నిర్మాణమే లక్ష్యంగా, దేశహితం కోసం పనిచేస్తున్న ప్రతియొక్క కార్యకర్తకి, నాయకులకు మరియు మద్దతుదారులకు భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి మల్యాల వినయ్ కుమార్ గుప్తా, జిల్లా ప్రచార కార్యదర్శి బాల్నే జగన్, సీనియర్ నాయకులు చిన్న రవీందర్ సింగ్, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి పంజాల రాము, జిల్లా గిరిజన మోర్చా ఉపాధ్యక్షులు దుగ్యాల సమ్మయ్య, పట్టణ ఉపాధ్యక్షులు శివ సింగ్, 152 వ బూత్ అధ్యక్షులు రమేష్ పాండ్యా, మల్లాజీ నరేందర్, సీనియర్ నాయకులు మడ్లపల్లి క్రాంతి కుమార్, పప్పు రాజు, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఔట్సోర్సింగ్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి.

బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు గోనే యువరాజు.



నర్సంపేట ఏప్రిల్06(వుదయం ప్రతినిధి): నర్సంపేట జిల్లా ఆస్పత్రిలో కొత్తగా మంజూరైన కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పోస్టుల్లో సీనియార్టీ ప్రకారం నియమించాల ని వైద్య విధాన పరిషత్ లో పనిచేసిన కాంట్రాక్టు ఉద్యోగులను జిల్లా ఆస్పత్రిలో తీసుకోవాలని జీవో 45 (2022) ఉన్న రాజకీయ ఒత్తిడితో అధికారులు పట్టించుకోవడంలేదని కొత్తగా రిక్రూట్ చేసే పోస్టుల్లో అవినీతి లేకుండా పారదర్శకంగా నియమించాలని ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు బి ఆర్ టి యు అండగా ఉంటుందని జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు తెలిపారు. నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో గత 20 సంవత్సరాల నుండి విధులు నివర్తిస్తున్న 15 మంది అవుట్సోర్సింగ్ ఉద్యోగులను జిల్లా ఆస్పత్రిలో విధులను నిర్వర్తించుటకు తీసుకోవాలని గత 20 సంవత్సరాల నుండి సి హెచ్ సి ఏరియా ఆసుపత్రిలో వైద్య విధాన పరిషత్ పరిధిలో ఏఎన్ఎం, ఎల్ టి ఎల్ , డిఆర్ఏ, ఎంఎన్ఓ, జె ఎస్ డబ్ల్యూ, ఎస్ జి, పి సి జి, ఈసీజీ, తదితర విభాగాల్లో అమ్మ ఏజెన్సీ క్రింద పనిచేస్తూ విధులు నిర్వర్తిస్తూ వచ్చే చాలీచాలని జీతాలతో కుటుంబాలను గడిపారని ఇప్పుడు జిల్లా ఆసుపత్రిగా అప్ గ్రేడ్ అయి మెడికల్ కళాశాలగా రూపుదిద్దుకున్న తర్వాత మెడికల్ కళాశాల మరియు జిల్లా ఆస్పత్రిలో పర్మినెంట్ ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు సుమారు 150 కి పైగా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పోస్టులు కూడా మంజూరయ్యాయని అట్టి పోస్టుల్లోకి సీనియారిటీ ప్రకారం వీరిని తీసుకోకుండా మీ ఏజెన్సీ రెన్యువల్ సమయము అయిపోయిందనె నేపంతో మరియు మీ ఏజెన్సీ జిల్లా ఆసుపత్రి పరిధిలోకి రాదని విధులనుండి తొలగించడం అన్యాయమని ఒకవైపు వైద్య విధాన పరిషత్ లో పనిచేసిన కాంట్రాక్టు ఉద్యోగులను అప్ గ్రేడ్ అయినా జిల్లా ఆస్పత్రిలో వీరిని కొనసాగించాలని జీవో 45, 2022 సంవత్సరంలోనే మెడికల్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేసిన రాజకీయ ఒత్తిడితో ఆ జీవోను పట్టించుకోవడంలేదని ఫలితంగా ఇప్పుడు కార్మిక కుటుంబాలు రోడ్డున పడాల్సిన పరిస్థితి వచ్చిందని కొత్తగా మంజూరైన 150 పోస్టులలో ఏజెన్సీ వారు పారదర్శకంగా నియమాకాలు చేపట్టకుండా తమకు అనుకూలంగా ఉన్నవారిని రాజకీయ ఒత్తిడితో అవినీతికి పాల్పడుతున్న ఆరోపణలు ఉన్నాయని పాత 15 మందిని కొనసాగిస్తే వారికి వచ్చే ముడుపులు రావనె దురుద్దేశంతో వీరిని తొలగించడం అన్యాయమని అన్నారు. జిల్లా కలెక్టర్ డీఎంఈ లు స్పందించి చొరవ చూపి వారికి న్యాయం జరిగే విధంగా చూడాలని వారికి అండగా బి.ఆర్.టి.యు జిల్లా కమిటీ ఉంటుందని బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొల్లూరి లక్ష్మి నారాయణ, రుద్రరావు పైదయ్య , వేణు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి కృష్ణారావు రజిని దంపతులు



కోరుట్ల ఏప్రిల్ 06 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన కళ్యాణ మహోత్సవంలో పాల్గొని శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు కృష్ణారావు రజనీ దంపతులు ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు బీర్నంది నర్సింహ చారి ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ ఆ సీతారామచంద్ర ప్రభు కృపా కటాక్షాలు ప్రజలందరిపై ఉండి వర్షాలు సమృద్ధిగా కృషి పంటలు బాగా పండి ప్రజలు సుఖ సంతోషాలతో జీవించారని వేడుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు రజనీ దంపతులతో పాటు పేస్ చైర్మన్ ఎలిశెట్టి భూమారెడ్డి మాజీ ఆలయ చైర్మన్ పుప్పాల ప్రభాకర్ ఉమాదేవి దంపతులు నాయకులు ఎతిరాజం నర్సయ్య పలువురు పట్టణ ప్రముఖులు యువకులు మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

# వీడ్కోలు హంగామా..

లిటిల్ జీనియస్ హై స్కూల్ 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు పార్టీ..







కోరుట్ల ఏప్రిల్ 06 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ పివి గార్డెన్లో లిటిల్ జీనియస్ హై స్కూల్ 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు వీడ్కోలు పార్టీని నిర్వహించారు పాఠశాల కరస్పాండెంట్ అధ్యక్షతన నిర్వహించబడిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోరుట్ల మండల విద్యాధికారి గంగుల నరేష్ ఈ సందర్భంగా మండల విద్యాధికారి గంగుల నరేష్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రమశిక్షణతో మంచి చదువులు దానితో ఉన్న స్థానాన్ని పొందాలని క్రమశిక్షణతో ప్రణాళిక జీవితాన్ని దిద్దుకోవాలన్నారు అనంతరం డాక్టర్ స్వీటీ అనుప్రావ్ మాట్లాడుతూ ఉన్నత విలువలు కలిగిన జీవితం ఉన్నత స్థానాన్ని స్థాయిని అందిస్తుందని దానికోసం నిరంతరం శ్రమించాలని చిన్ననాటి నుంచి క్రమశిక్షణతో చదువుకోవడమే మార్గమన్నారు అనంతరం పాఠశాల పేరెంట్స్ టీచర్స్ అసోసియేషన్ సెక్రటరీ యూసఫ్ అలీ మాట్లాడుతూ థామస్ ఎడిషన్ బల్బును కనుగొనకపోతే మనం ఈరోజు వరకు కూడా చీకట్లోనే ఉండే వారమని అలా చిన్ననాటి నుండే పరిశోధనలు చేస్తూ కొత్త కొత్త విషయాలను కనుగొనాలని మంచి సైంటిస్టులు కావాలని సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బండి మహదేవ్ హై స్కూల్ ప్రిన్సిపాల్ రాధాకృష్ణ ప్రైమరీ ప్రిన్సిపాల్ వినోద ప్రీ ప్రైమరీ ప్రిన్సిపాల్ సంధ్యారాణి పాఠశాల డైరెక్టర్ కొత్త రాజు పాఠశాల అడ్వైజర్ శంకర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ల బండి లావణ్య జ్యోతి ఉపాధ్యాయులు ప్రమీల సుధాకర్ జీవిత మహేష్ విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మండల అధ్యక్షులు గుండెబోయిన వీరబాబు ఆధ్వర్యంలో



మేళ్లచెరువు/ హుజూర్నగర్ ఏప్రిల్ 6 (వుదయం ప్రతినిధి):భారతీయ జనతా పార్టీ 45 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగామేళ్లచెరువు మండల కేంద్రంలో మండల అధ్యక్షులు గుండెబోయిన వీరబాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినటువంటి భారతీయ జనతా పార్టీ 45వ వార్షికోత్సవంలో భాగంగా ఏర్పాటుచేసిన జెండా కార్యక్రమాన్ని మాజీ సర్పంచ్ జిల్లా నాయకులు తుమ్మల శ్రీనివాస్ ఆవిష్కరించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ కార్యకర్తల త్యాగం మరువలేనిదని అన్నారు, భారతదేశం అగ్రగామి దేశంగా అభివృద్ధి చెందాలంటే అది భారతీయ జనతా పార్టీ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. పేదల అవసరాలు తీర్చి, దేశ విపత్కాల పరిస్థితులను ఎదుర్కొనే సామర్థ్యం భారతీయ జనతా పార్టీకే ఉందన్నారు, తెలంగాణ రాష్ట్రంలో కూడా భారతీయ జనతా పార్టీకి అవకాశం ఇచ్చినట్లయితే రాష్ట్రం అభివృద్ధికి మరింత తోడ్పాటు అందుతుందన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ కీత శీను, సీనియర్ నాయకులు రామారావు, మండల నాయకులు సురేష్ నాయక్, గోళ్ళ వినోద్, పంగా గురుస్వామి, సైదయ్య నాయుడు, సాయి, శివ, సతీష్ తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా రాములోరి కళ్యాణం



నారాయణపేట టౌన్ ఏప్రిల్ 06(వుదయం ప్రతినిధి)
శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని నారాయణపేట జిల్లాలోని పలు గ్రామాల్లో జరిగిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాల్లో భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి,ఫౌండేషన్ సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్థులతో కలిసి పాల్గొని సీతారాములను దర్శించుకున్నారు. ఇందులో భాగంగా కోయిలకొండ మండలం కోత్లాబాద్ గ్రామంలో, అప్పిరెడ్డిపల్లి గ్రామంలోని శ్రీ నిర్మలానంద గౌనోళ్ల రాంరెడ్డి రాజయోగి అచలగురు ఆశ్రమం,సీతారాముల దేవాలయంలో, అప్పిరెడ్డిపల్లి దేవునిగుట్ట దేవాలయ ప్రాంగణంలో జరిగిన సీతారాముల కల్యాణ మహోత్సవాల్లో రాజ్ కుమార్ రెడ్డి పాల్గొని సీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారాముల ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, పోలీసు పటేల్ మధుసూదన్ రెడ్డి, గోపాల్ గౌడ్, రుద్రారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అనిల్, శివరాజ్, ఎం.సంతోష్,
అశోక్, వెంకటరావు, నాగురావు, శ్రీనివాస్, ఆయా దేవాలయాల నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు

# భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...

బిజెపి జండాను ఎగరవేసిన డాక్టర్ భోగ శ్రావణి



జగిత్యాల ఏప్రిల్ 06 (వుదయం ప్రతినిధి) జగిత్యాల నియోజకవర్గ కార్యాలయం కమల నిలయంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి ఈ సందర్భంగా డాక్టర్ బోగ శ్రావణి మాట్లాడుతూ శ్యాం ప్రసాద్ ముఖర్జీ 1952లో భారతీయ జన సంఘంగా స్థాపించబడిన పార్టీ 1980లో అద్వానీ అటల్ బిహారీ వాజ్పేయి నేతృత్వంలో భారతీయ జనతా పార్టీగా రూపుదిద్దుకోవడం జరిగిందని పెద్దలు స్థాపించిన భారతీయ జనతా పార్టీ ఇప్పుడు దినదిన అభివృద్ధి చెందుతూ భారత దేశంలోనే ఒక గొప్ప రాజకీయ పార్టీగా ఎదిగిందన్నారు అంతేకాకుండా ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన పార్టీ ఏది అంటే అది భారతీయ జనతా పార్టీగా రూపుదిద్దుతుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు భారతీయ జనతా పార్టీ ఒక వటవృక్షంగా తన వేర్లను విస్తరించుకుంటూ భారతదేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు భారతీయ జనతా పార్టీ ఆవిర్భవ దినోత్సవని పురస్కరించుకొని జగిత్యాల నియోజకవర్గ కార్యాలయం కమల నిలయంలో స్థానిక నాయకులతో కలిసి పార్టీ జెండా ఆవిష్కరించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు దురిశెట్టి మమత మ్యాకల లక్ష్మి బద్దెల గంగరాజం పవన్ సింగ్ అబ్బడి సోమేశ్వర్ కశేటి తిరుపతి మహేష్ బాపురపు శేఖర్ మల్లారెడ్డి సింగం పద్మ పిండేరు భాను ప్రియ గడ్డల లక్ష్మి సోమ లక్ష్మి కడార్ల లావణ్య మామిడాల కవిత రాజగోపాల్ వంశీ నారాయణ భారతీయ జనతా పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న కూన గోవర్ధన్ దంపతులు



మేట్ పల్లి ఏప్రిల్ 06 (వుదయం విలేకరి) మెట్పలి పట్టణ శ్రీ కోదండ రామాలయంలో ఆదివారం నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలను ఖాది హనుమాన్ ఆలయం నుండి శ్రీరాములవారిని ఎదుర్కోలుగా తీసుకువచ్చి కోదండ రామాలయంలో కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కోన గోవర్ధన్ దంపతులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ పక్షాన నిర్వహించారు

ఈ కార్యక్రమంలో మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ దంపతులతో పాటు ఆలయ కమిటీ నిర్వాహకులు కమిటీ సభ్యులు హనుమాన్ దీక్ష స్వాములు పట్టణ గ్రామీణ ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# వెంకటేశ్వర స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే సంజయ్



కోరుట్ల ఏప్రిల్ 06 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ విచ్చేసి వెంకటేశ్వర స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ ప్రధాన అర్చకులు బీర్నంది నర్సింహ చారి ప్రత్యేక పూజలు నిర్వహించే శాలువాతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ కోరుట్ల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ ఆలయ ఈవో ఎం విక్రమ్ జూనియర్ అసిస్టెంట్ పేడిపల్లి నర్సయ్య భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# రేండ్లగూడలో బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



జన్నారం, ఏప్రిల్ 6(వుదయం విలేఖరి) జన్నారం మండలంలోని రేండ్లగూడ గ్రామంలో బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఆదివారం రోజున కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు బెడద గోపాల్ ఆధ్వర్యంలో బిజెపి జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో రేండ్లగూడ బూత్ అధ్యక్షులు వేయికండ్ల రవి చారి, తోట్ల కొమురయ్య,బీజేవైఎం కార్యదర్శి సందవేని పవన్,లక్ష్మణాచారి,రాజశేఖర్,నాగరాజు,మహేష్,
ఎల్లమ్మ, రవి తదితరులు పాల్గొన్నారు.

# సీత రాముల కలుషం దక్కించుకున్న లేతకారి రమ్య రాజబాబు



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 06(వుదయం ప్రతినిధి) సీత రాముల కలుషం కొబ్బరికాయ ను మహాదేవపూర్ మండల ఎస్సి సెల్ అధ్యక్షుడు లేతకారి రమ్య రాజబాబు ఆదివారం వేలంపాట లో దక్కించుకున్నరు కాళేశ్వరం గ్రామంలోని దేవాలయం లో శ్రీరామ నవమి వేడుకలో జరిగితున్న సీత రాముల కళ్యాణం లో స్వామి వారి ఉత్సవా విగ్రహ ల ముందు పెట్టిన కలుషం, కొబ్బరి కాయ ను వేలం పాట లో 7116 రూపాయలతో మహాదేవపూర్ మండలం ఎస్సి సెల్ అధ్యక్షులు లేతకారి రమ్య రాజబాబు దక్కించుకున్నారు అనంతరం అక్కడే ఆలయం ఈవో మహేష్, ప్రధాన అర్చకులు కృష్ణ మూర్తి శర్మ, రామాచార్యులు, నాగేష్ శర్మ, భద్రాచలం వేదంపండితులు ఆశీర్వచనం చేసి, స్వామి వారి శేష వస్త్రాలతో సన్మానం చేసి అందజేశారు.

## జిల్లా ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు ఎస్పీ యోగేష్ గౌతమ్



నారాయణపేట టౌన్ ఏప్రిల్ 06(వుదయం ప్రతినిధి)శ్రీరామనవమి సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ పల్లా హనుమాన్ దేవాలయం దగ్గర హిందూ మత పెద్దలు, యువకులతో కలిసి శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ శ్రీరాముని జీవితం అందరికీ ఆదర్శమని సమాజంలో మంచిని స్వీకరిద్దాం మంచిని పంచుదాం శ్రీ రామచంద్రుడి దివ్య ఆశీస్సులతో అంత సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ జిల్లా ప్రజలకు, ప్రజాప్రతినిధులకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా తమ పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని జిల్లాలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, విశ్వహిందూ పరిషత్ నాయకులు, బజరంగ్దళ్ యువకులు పాల్గొన్నారు.

# భక్తాంజనేయ స్వామి ఆలయ కమిటీ ఎన్నిక



జన్నారం, ఏప్రిల్ 6(వుదయం విలేకరి) మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ఉన్న శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయ ఆలయ కమిటీని ఎన్నుకున్నారు. ఆదివారం మధ్యాహ్నం దేవాలయం ఆవరణలో నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ చైర్మెన్ గా జాడి రాజన్న,వైస్ ఛైర్మెన్ గా కనక వెంకటస్వామి,గౌరవ అధ్యక్షులుగా దాసరి లచ్చయ్య, ప్రధాన కార్యదర్శిగా సిందం గోపాల్, కోశాధికారిగా పెరుగు మల్లికార్జున్ సలహాదారులుగా కెమెరా దుర్గయ్య, పెరుగు లింగన్న, గుండారపు సత్తయ్య, కార్యదర్శి గా వేముల నగేష్ ప్రచారకార్యదర్శిగా జునుగూరి తిరుపతి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం...

కోరుట్ల ఏప్రిల్ 06 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ ఆదర్శనగర్ లో గల శ్రీ అష్టలక్ష్మి సహిత శ్రీ లక్ష్మీ నారాయణస్వామి దేవాలయంలో ఆదివారం శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు బూరుగు రామస్వామి గౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అర్చకులు కార్తీక్ భరద్వాజ శర్మ వైదిక నిర్వహణలో నిర్వహించడం జరిగిందన్నారు అలాగే కళ్యాణాన్ని తిలకించేందుకు విచ్చేసిన భక్తుల సౌకర్యం కొరకు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేసినట్లు



తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు బూరుగు రామస్వామి గౌడ్ సుభద్ర దంపతులతో పాటు బూరుగు తిరుమల్ గౌడ్ గాయత్రి దంపతులు అర్చకులు కార్తీక్ భరద్వాజ శర్మ ఇందుర్తి మధుసూదనా చారి ఇందుర్తి లక్ష్మీనర్సింహ చారి శ్రీ పేరంబదూరి శ్రీనివాసాచారి ముత్యాల గంగాధర్ పడాల వెంకటేశ్వరరావు పురుషోత్తం ఇల్లెందుల వెంకట్రాములు చిలుక గంగాధర్ ఉప్పునూటి రాఘవులు పట్టణ పరిసర గ్రామాల ప్రజలు కాలనీవాసులు భక్తులు మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

# దమ్మపేటలో అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

## పలుచోట్ల మహా అన్నదాన కార్యక్రమం

దమ్మపేట, ఏప్రిల్06(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేట గ్రామంలో పలుచోట్ల శ్రీ సీతారామ కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమాలన్నీ ఉదయం 6 గంటలకు ప్రారంభమయ్యాయి వీటిలో భాగంగా దమ్మపేట సాయిబాబా మందిరంలో, కాపులు బజార్లో, అర్బన్ కాలనీలో, బంజారా కాలనీలో, ఎన్టీఆర్ కాలనీలో, జంగాల వీధిలో, అదేవిధంగా మందలపల్లి ఆంజనేయ స్వామి ఆలయంలో, మందలపల్లి గ్రామంలో శ్రీ సీతారాముల ఆలయంలో, కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు

ఉదయం తోరణాలతో ప్రారంభమై గ్రామంలోని పలు జంటలు పీటలపై కూర్చొని మంగళ వాయిద్యాల మధ్య అంగరంగ వైభవంగా స్వామివారికి కళ్యాణాన్ని నిర్వహించారు అదేవిధంగా వచ్చిన భక్తులందరూ అమ్మవారికి స్వామివారికి తలంబ్రాలు పోయించడం జరిగింది తదనంతరం ప్రత్యేకంగా స్వామివారి పానకం తీర్థప్రసాదాలు భక్తులకు అందజేశారు పలుచోట్ల మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు వీటిలో భాగంగా కాపుల బజార్లో, బంజారా కాలనీలో, ఎన్టీఆర్ కాలనీలో, మందలపల్లి ఆంజనేయస్వామి ఆలయం వద్ద,





మందలపల్లి సీతారామ ఆలయం వద్ద, మహా అన్నదాన కార్యక్రమాన్ని కమిటీ వారు ఘనంగా నిర్వహించారు

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళా భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ సీతారాముల కళ్యాణం లో పాల్గొన్న ఎమ్మెల్యే



జన్నారం, ఏప్రిల్ 6(వుదయం విలేకరి) లోకానికి ఆదర్శ దంపతులైన సీతారాముల ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు ఆకాంక్షించారు. శ్రీరామ నవమి పురస్కరించుకొని ఆదివారం మధ్యాహ్నం జన్నారం పట్టణంలోని రామాలయంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ సీతారాముల మూల విగ్రహాలకు ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీతారాములు లోకానికి ఆదర్శ దంపతులని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు, దేవాలయ కమిటీ సభ్యులు, పట్టణ ప్రముఖులు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# విద్యార్థి దశ నుండే సామాజిక సేవ పై ఆలోచన రావడం అభినందనీయం

జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 06(వుదయం ప్రతినిధి) విద్యార్థి దశ నుండే సామాజిక సేవ పై ఆలోచన రావడం అభినందనీయమని మహాదేవపూర్ ఎస్ఐ కే పవన్ కుమార్, పిఏసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి లు అన్నారు ఆదివారం మహాదేవపూర్ జిల్లా పరిషత్ బాలురు ఉన్నత పాఠశాల హెచ్ ఎం. బి రాజిరెడ్డి, టీచర్స్ ప్రభాకర్ రెడ్డి, తిరుపతిరెడ్డి ల ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులు శ్రీ మందరగిరి వేంకటేశ్వరస్వామి దేవస్థానం వద్ద చలివేంద్రం ఏర్పాటు చేసి చల్లని నీళ్లతో భక్తులకు దాహం తీరుస్తు వారి సేవాగుణాన్ని చాటుకున్నారు కార్యక్రమం లో పాల్గొన్నా ఎసై పవన్ కుమార్, చైర్మన్ తిరుపతి రెడ్డిలు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో సేవ అనేది మృగ్యమైపోతున్న ఈ తరుణంలో బాలుర పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల్లో సేవా దృక్పథం పెంపొందించే కార్యక్రమం నిర్వహించడం ఓ శుభపరిణామం అన్నారు విద్యార్థుల్లో సేవాదృక్పథం చిన్నతనంలోనే బలంగా నాటితే వారు ఎదిగిన తరువాత సమాజం పట్ల సానుకూలంగా స్పందించి తనవల్ల సాధ్యమయ్యే సహాయం,సేవ చేసే సహృదయత వృద్ధి చెందుతుందని అన్నారు ఇలాంటి పనులు అలవాటు చేయగలిగితే పిల్లల్లో సేవాదృక్పథంతో పాటు ఒక కార్యక్రమాన్ని ఎలా



నిర్వహించడమో అనేది కూడా నేర్చుకుంటారని అన్నారు. ఇదిలా ఉంటే ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు సేవ చేయాలనే ఆలోచనతో ముందుకు రావడంతో పిఏసిఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి వాటర్ ప్లాంట్ నుండి 800 లీటర్ల మినరల్ వాటర్ ను విద్యార్థుల చలివేంద్రానికి అందించారు మరోవైపు అంబటిపల్లి గ్రామానికి చెందిన సాయిరాం టెంట్ హౌస్ వారు ఉచితంగా టెంటును ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, మధు, నాయకులు అన్కరి ప్రభాకర్, దేవేందర్ పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

వెల్దండ ఏప్రిల్ 6 (వు దయం ప్రతినిధి) మండల కేంద్రంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో, బుధవార్ పేట ఆంజనేయ స్వామి దేవాలయంలో వైభవంగా నిర్వహించిన సీతారాముల కళ్యాణోత్సవం జరుపుకున్నారు ఉత్సవాలలో ముఖ్య అతిథులుగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, సతీమణి మాధవి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యే దంపతులను శాలువాలతో ఘనంగా సన్మానించారు మరియు నాయకులు మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి , నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, మార్కెట్ చైర్మన్ ఉమా మనీలా



సంజీవ యాదవ్ , మాజీ ఎంపీటీసీ చిందం కృష్ణయ్య, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్,, పురుషోత్తం చారి, తిరుపతి రెడ్డి , నిర్వాహకులు మిరియాల రాజయ్య, పద్మ పూరి చిన్న బాలరాజ్ ప్రకాష్ తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు

# రాములోరిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి కృష్ణారావు విజేత దంపతులు





కోరుట్ల ఏప్రిల్ 06 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ సాయిరామ నది తీరాన గల శ్రీ సాయి రామ దేవాలయంలో ఆదివారం సీతారాముల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు కృష్ణారావు రజనీ దంపతులు పాల్గొని శ్రీ సీతారామచంద్ర ప్రభువును దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి సీతారామచంద్ర ప్రభు కళ్యాణ మహోత్సవానికి సంబంధించి స్వామివారికి వస్త్రాలను సమర్పించారు ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి నాయకులు ఆడెపు మధు పెంబేరి నాగభూషణం జక్కుల ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ఆలయ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

# రామ నామస్మరణతో మార్మోగిన నియోజకవర్గం



ఖానాపూర్, ఏప్రిల్ 6(వుదయం విలేకరి) ఖానాపూర్ నియోజకవర్గంతో పాటు నియోజకవర్గంలోని పలు మండలాలలో శ్రీరామ నామ స్మరణతో మారుమ్రోగింది. ఆదివారం రోజున శ్రీరామనవమి పురస్కరించుకొని ఖానాపూర్ నియోజకవర్గం లోని ఖానాపూర్, కడెం, దస్తురాబాద్, జన్నారం, ఉట్నూర్ మండలాలతో పాటు తదితర మండలాల్లో శ్రీరామనవమి వేడుకలను ఆయా ఆలయ కమిటీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని భక్తులు వీక్షించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయ పురోహితులు మూల విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. జన్నారం మండల కేంద్రంలో గల రామాలయం తో పాటు తిమ్మాపూర్, రేండ్లగూడ, కిష్టాపూర్ తదితర గ్రామాలలో శ్రీ సీతారాముల కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు లోకానికి ఆదర్శ దంపతులైన శ్రీ సీతారాములను దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు ఆలయ కమిటీల ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అడ్లూరులో" కన్నుల పండుగగా రాములోరి కళ్యాణం





తుంగతుర్తి/ శాలిగౌరారం, ఏప్రిల్ 6, (వుదయం ప్రతినిధి): సీతారాముల కల్యాణ మహోత్సవం శాలిగౌరారం మండలంలోని అడ్లూరు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారి ప్రభాకర శాస్త్రి శ్రీరామనవమి విశిష్టత గురించి మాట్లాడుతూ... శ్రీరామచంద్రమూర్తి అంటే సాక్షాత్తు శ్రీమన్నారాయణ అవతారమని, తండ్రికి ఇచ్చిన మాటకు కట్టుబడి 14 సంవత్సరాలు అరణ్యవాసం చేసిన గొప్ప వ్యక్తి శ్రీరామచంద్రమూర్తని తెలిపారు. ఈ కార్యక్రమంలో నోముల భాస్కర్, భూపతి అంజయ్య, నిమ్మల కృష్ణయ్య, గరిగంటి శంకర్, మధుసూదన్ రెడ్డి, ఉప్పల రమేష్, గాదె చిన్న లింగయ్య, గాదె ఆంజనేయులు,శీలం వెంకన్న, తుల వెంకటేశ్వర్లు, బోడ రాజు, నిమ్మనగోటి నరేష్, శీలం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 06(వుదయం ప్రతినిధి)

మహాదేవపూర్ మండల కేంద్రంలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ%శీ% పురస్కరించుకొని ఆదివారం మహాదేవపూర్ బీజేపీ మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్ అధ్యక్షతన బీజేపీ గద్దె వద్ద భారతీయ జనతా పార్టీ జెండాను ఆవిష్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ 1980 ఏప్రిల్ 06 తేదీన ఆవిర్భవించి నేటితో 45 సంవత్సరాలు పూర్తి చేసుకుందని, 2 ఎంపీ సిట్ల తో మొదలయినా బీజేపీ నేడు దేశం లో వరుసగా 3 వ సారి అధికారం లో ఉందని,అలాగే ప్రపంచ దేశాలు అన్ని ఈ రోజు భారతదేశం వైపు చూస్తున్నాయని దానికి కారణం మన దేశ ప్రధాని నరేంద్ర మోదీ అని అన్నారు, రామ మందిర నిర్మాణం, ఆర్టికల్ 370 రద్దు, త్రిబుల్ తలాక్, అలాగే మొన్న పార్లమెంట్ లో వాక్ఫు బోర్డు లో సవరణ లు కావచ్చు ఇలా చెప్పుకుంటూ పోతే బీజేపీ సాధించిన చరిత్ మాత్మక విజయాలు ఎన్నో ఉన్నాయని,రానున్న రోజులలో బీజేపీ తెలంగాణాలో కూడా అధికారంలోకి వస్తుందని



ఆశాభావం వ్యక్తం చేశారు ప్రజలను బిఆర్ఎస్, కాంగ్రెస్ మాయ మాటలతో నమ్మించి మోసం చేశాయని, 10 సంవత్సరాలు పాలించిన బిఆర్ఎస్ తెలంగాణాను అప్పుల కుప్పగా చేసిందని,ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా 6 గ్యారెంటీల పేరుతో గెద్దె నెక్కి, వాటిని అమలు చేయడంలో అడ్రస్ లేకుండా పోయిందని,ఈ రెండు పార్టీలు ఉచ్చిత పథకాల పేరుతో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మారుస్తున్నాయని ఆరోపించారు తెలంగాణాలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ అధిక మొత్తంలో సిట్లను కైవసం చేసుకొని సత్తా చాటుతుందని, అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో బీజేపి జిల్లా కౌన్సిల్ నెంబర్ ఆకుల శ్రీధర్, నాయకులు కన్నెబోయిన ఐలయ్య పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

# ప్రగతిసింగారంలో ఘనంగా సీతారాముల కళ్యాణం..

## కళ్యాణ మహోత్సవానికి హాజరై పట్టువస్త్రాలు సమర్పించిన చల్లా దంపతులు..

పరకాల ఏప్రిల్ 6 (వుదయం ప్రతినిధి): శ్రీరామనవమి సందర్భంగా శాయంపేట మండలం ప్రగతి సింగారం గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవానికి పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి – జ్యోతి దంపతులు హాజరై పట్టువస్త్రాలు సమర్పించి కళ్యాణంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు.

ఆ శ్రీరాముని చల్లని దీవెనలు



ప్రజలందరి మీద ఉండాలని,సుఖ సంతోషాలతో వారి జీవనం కొనసాగాలని ఆ దివ్యమూర్తులను ప్రార్థించడం జరిగిందని తెలిపారు. ఈ కళ్యాణ మహోత్సవ వేడుకలు ఇంత ఘనంగా గ్రామంలో నిర్వహించడానికి కృషిచేసిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూఅభినందించారు.

అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు,భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# సీతారాముల కళ్యాణోత్సవంలో ఎమ్మెల్యే దంపతులు

నారాయణపేట టౌన్ ఏప్రిల్ 06(వుదయం ప్రతినిధి)

నారాయణపేట జిల్లాలోని వివిధ గ్రామాలలో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణోత్సవంలో నారాయణపేట ఎమ్మెల్యే దంపతులు డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి పాల్గొని సీతారాముల వారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కోయిలకొండ ,ధన్వాడ మరికల్, జాజాపూర్, పేరపళ్ళ ,దామరగిద్ద మండలాలతో పాటు వివిధ గ్రామాలలో జరిగిన ఉత్సవాలలో వారు పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలను చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తో పాటు గ్రామాలలో జరిగిన ఉత్సవాలలో ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. అంతేకాకుండా మాజీ డిసిసిబి అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి తో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.



# జయశంకర్ ఫౌండేషన్ చలివేంద్రం ఏర్పాటు






జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 06(వుదయం ప్రతినిధి) జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని శ్రీ మందరగిరి వెంకటేశ్వర స్వామి దేవస్థానం వద్ద శ్రీరాముని కళ్యాణానికి వచ్చే భక్తుల కోసం ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి ఆదివారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి శ్రీ మందరగిరి వెంకటేశ్వర స్వామి ఆలయ ఈవో బిల్లా శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమం లో దేవస్థానం అర్చకులు తిరునగిరి నవీన్ కుమార్, ఆలయ సిబ్బంది, చింతల వెంకటేశ్వర్లు, అవినాష్, చింతకింది రాజు, చేకూర్తి సందీప్, తదితర సభ్యులు పాల్గొన్నారు

# శ్రీరామనవమి సందర్భంగా ఆలయాల వద్ద పటిష్ఠ భద్రత...

## భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు



కోరుట్ల ఏప్రిల్ 06 (వుదయం ప్రతినిధి) జిల్లా సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మెట్పల్లి డివిజన్ పోలీస్ అధికారి రాములు సూచన ప్రకారం కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా పలు ఆలయాల్లో నిర్వహించిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం సందర్భంగా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు ఆలయాల వద్ద ఎలాంటి అవాచనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు ఈ సందర్భంగా కోరుట్ల పట్టణ సాయిరాం నది తీరాన గల శ్రీ సీతారామస్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు తో పాటు సబ్ ఇన్స్పెక్టర్ రామచంద్రం పోలీసు సిబ్బంది ఆలయ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

# రైతుల సంక్షేమం, అవినీతి రహిత సమాజాన్ని నిర్మించడమే మోదీ లక్ష్యం

బెల్లంపల్లి, ఎప్రిల్ 06 (వుదయం ప్రతినిధి)భారతీయ జనతా పార్టీ 1980 సంవత్సరంలో స్థాపించారని అప్పుడు ఇద్దరు ఎంపీలు మాత్రమే ఉన్నారని. ఈరోజు భారతదేశంలో బలమైన ప్రభుత్వంగా బిజెపి పార్టీ ఏర్పడిందన్నారు. భారతీయ జనతా పార్టీ నలబై అయిదవ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తాండూరు బీజేపీ మండల అధ్యక్షుడు దూడపాక భరత్ కుమార్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో పార్టీ జెండాలను ఆవిష్కరించి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ. భారతీయ జనతా పార్టీకి కార్యకర్తలే వెన్నుముకలని , 21 రాష్ట్రాలలో బిజెపి అధికారంలో ఉండడం గర్వించదగ్గ విషయం అన్నారు. ఎందరో త్యాగమూర్తుల ఫలితంగా ఈరోజు భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉందని, భారతదేశానికి పద్ధతిగా మోడీ ప్రమాణ స్వీకారం చేసిన దాటి నుండి ఇప్పటివరకు ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని అన్నారు. 370 ఆర్టికల్ రద్దు, అయోధ్యలో రామ మందిరం నిర్మాణం, భరోసత్వ సవరణ చట్టం, త్రిపుల్ తలాక్ రద్దు, ఆర్థిక సంస్కరణలు, భారతదేశ రక్షణ దేశ భద్రత



విషయంలో ముందుడడం హర్షనీయమన్నారు. రైతుల సంక్షేమం, అవినీతి రహిత సమాజాన్ని నిర్మించడమే ప్రధాని మోదీ లక్ష్యమని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో కాషాయా జెండా ఎగరడానికి నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పులగం తిరుపతి,జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు, జిల్లా కార్యవర్గ సభ్యులు విజయ్ కుమార్,సీనియర్ నాయకులు చిలువేరు శేషగిరి,యంగార్ తుకారాం,రాచర్ల సురేష్,మండల ప్రధాన కార్యదర్శులు పుట్ట కుమార్,కొమండ్ల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు సిద్ధం మల్లేష్,చోక్కాల నాగభూషణ్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏముర్ల ప్రదీప్, మండల నాయకులు ఆవుల చందు,ధర్మరాజుల రవేష్,దుర్గ చరణ్ రేవెల్లి శ్రీనివాస్,వేముల ప్రవీణ్,రావుల మధుకర్,మార్కర్ చందు,మాసాడి శ్రీనివాస్,మాసాడి వెంకట్,చరణ్,శ్రీకాంత్,మాసాడి రవీందర్, అరికల శంకర్,ఎలిగేటి నరేష్,ఆనంద్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నవునూరి సుధీర్ గౌడ్, అడవుల సతీష్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం.

**కళ్యాణ మహోత్సవం పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.**
**కళ్యాణముల వద్ద ఎస్ఐ ఆధ్వర్యంలో బందోబస్తు.**
**అన్ని ఆలయాల వద్ద మహా అన్నదానం.**
**అన్ని ఆలయాల వద్ద సదుపాయాలను కల్పించిన ఆలయాల చైర్మన్లు.**



ఖానాపురం ఏప్రిల్06(వుదయం ప్రతినిధి): శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవమును మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలోని ఆయా ఆలయాలలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవమును ఆలయ అర్చక స్వాములు అంగరంగ వైభవంగా కళ్యాణం నిర్వహిస్తుండగా భక్తులు కనులారా చూస్తూ రామయ్య సీతమ్మ కళ్యాణతో భక్తులు పరవశించిపోయారు. మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలోని, రంగాపురం గ్రామంలోని కోదండ రామాలయంలోని, ధర్మరావుపేట గ్రామంలోని శివరామ క్షేత్రంలోని కళ్యాణ మహోత్సవంలో నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, ఉమ్మడి జిల్లా ఓ డిసిఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, దుగ్యాల పాపారావులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయా ఆలయల అర్చక స్వాములు మాజీ ఎమ్మెల్యే పెద్ది గోత్రనామాలు చదివి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ఆవరణలోని కళ్యాణంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది రామయ్యకుసీతమ్మకు తలంబ్రాలను సెటగోపంపై పోశారు. అనంతరం ఆయా ఆలయాల వద్ద ఆలయ కమిటీ బాద్యులు మాజీ ఎమ్మెల్యేను నాయకులను సన్మానించారు. అనంతరం ఆయా ఆలయాల వద్ద మహా అన్నదానం నిర్వహించారు. ఆయా ఆలయాల స్వాములవారికి పట్టు వస్త్రాలను దేవినేని వేణుగోపాల్ రావుజ్యోతి దంపతులు, ఎర్రబెల్లి శ్రీనివాసరావుమాధవి దంపతులు, కల్లూరి రమేష్ కల్పన దంపతులు కళ్యాణంనకు పట్టు వస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయాల చైర్మన్లు గొల్లపూడి సుబ్బారావు, ఎర్రబెల్లి బలరాం, నడిపెల్లి రాజేశ్వర్ రావు, నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్ మోహన్ రెడ్డి, వేములపల్లి వెంకటప్రసాదరావు, నిమ్మగడ్డ శ్రీనివాసరావు, వేజెల్లా కిషన్ రావు, వేములపల్లి రామ్మోహన్ రావు, గోనిగుంట్ల సుబ్బారావు, దేవినేని హరికృష్ణ, మచ్చిక అశోక్ గౌడ్, బొప్పిడి పూర్ణచందర్ రావు, బోడ పూలునాయక్, మర్రి రామస్వామి, ఉమ్మినేని సతీష్, తుటి కోటి, బుస అశోక్, జాటోత్ రమేష్, జాటోతు సోదరులాల్, కోరే రాము, పిండి కుమార్, బంధారపు శ్రీనివాస్, మాచర్ల కొమ్మాలు, తాళ్లపల్లి శ్రీనివాసరావు, అడ్డూరి మోహన్ రావు, బుచ్చన్న, ఆయా ఆలయాల కమిటీ బాధ్యులు గ్రామస్తులు భక్తులు ఆయా ఆలయాల అర్చక బృందం పర్వతపు శివప్రసాద్ శాస్త్రి, అన్వేష్ శాస్త్రి, కోటేశ్వర శర్మ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం.

## పరకాల పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్.

పరకాల ఏప్రిల్ 6 (వుదయం ప్రతినిధి): పరకాల బిజెపి రాష్ట్ర,జిల్లా,మండల నాయకులు, ప్రజాప్రతినిదులు, పట్టణ బూత్ అధ్యక్షులు, కార్యకర్తల ఆధ్వర్యంలో పరకాల శక్తి స్థల్,వద్ద పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్బీజేపీ జెండాను అవిష్కరించారు. బిజెపి పట్టణ కార్యాలయం వద్ద పగడాల కాళీ ప్రసాద్ రావు బిజెపి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల కాంటెస్టెడ్ ఎమ్మెల్యే పగలాల కాళీ ప్రసాద్ రావురాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగీ సంతోష్ కుమార్ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం ఆధ్వర్యంలో సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని అన్నారు. అయోధ్యలో రామమందిర నిర్మాణామ్ జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలాన్నారు. దేశంలో ప్రధాని నరేంద్రమోదీ చేస్తున్న సబ్కా సాత్ సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్ మంత్రాన్ని సాకారం చేసేందుకు పార్టీ కృషి చేస్తుందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ఎన్ని మోసపూరిత వాగ్దానాలు చేసిన ప్రజలు బిజెపి వైపు ఉన్నారని బిజెపి జెండా ఎగరవేయడం ఖాయమని అన్నారు. భారతీయ



జనతా పార్టీ కుటుంబ సభ్యులకు, ప్రజలకు బిజెపి ఆవిర్భావ దినోత్సవ మరియు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పరకాల కాంటెస్టెంట్ ఎమ్మెల్యే పగడాల కాళీ ప్రసాద్ రావు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిరంగి సంతోష్ కుమార్, కాచం గురు ప్రసాద్,గుజ్జ సత్యనారాయణ రావు, దగ్గు విజేందర్, చందుపట్ల రాజేందర్, దేవనూరి మేఘనాథ్, ఆర్పీ జయంత్ లాల్, బెజకి పూర్ణ చారి, సిరంగి సతీష్ కుమార్, మార్త రాజభద్రయ్య, మార్తా బిక్షపతి, ఎర్ర%శీ% రామన్న, బండి రవి, కుక్కల విజయ్, సంఘ పురుషోత్తం, నాగెల్లి రంజిత్, మిడిదొడ్డి నరేష్, భాస్కరాచారి , బాసాని సోమరాజు,కోడల లింగమూర్తి, వెలిశెట్టి శారద, సదారాణి,సంగీత, కానుగుల గోపీనాథ్, ఆకుల రాంబాబు, పాలకుర్తి తిరుపతి, మెంతుల సురేష్, దారుణ సునీల్ బూత్ అధ్యక్షులు దాసరి వెంకటేశ్వర్లు,మరాఠీ నర్సింగరావు, ముత్యాల దేవేందర్, పిట్ట కిషోర్, ఆకుల శ్రీధర్, పెండ్లిశెట్టి రాజేష్, ఒంటేరు వీరేష్ వెల్దండ హేమంత్, మేకల ప్రవీణ్, దామ సతీష్, ఉడుత చిరంజీవి, సంఘ నరేష్, వేముల అశోక్, గుడిగంటి రఘుపతి, పైండ్ల రంజిత్, కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

# రాగంపేట గ్రామంలో ఎమ్మెల్యే దొంతి ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ.

**నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు.**

ఖానాపురం ఏప్రిల్06(వుదయం ప్రతినిధి): నేడు సోమవారం ఉదయం 10 గంటలకు మండలంలోని రాగంపేట గ్రామంలోని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి లబ్ధిదారులతో కలిసి భూమి పూజ నిర్వహిస్తున్నట్లు నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు తెలిపారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాట్లాడుతూ



నేడు నిర్వహించే ఇందిరమ్మ ఇండ్ల ముగ్గుల భూమి పూజ కార్యక్రమానికి పార్టీ నాయకులు బాధ్యులు కార్యకర్తలు లబ్దారులు సకాలంలో హాజరు కావాలని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తెలిపారు.

# ఘనంగా సీతారాముల కళ్యాణం.!

## - కళ్యాణ మహోత్సవానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి

వరంగల్/రాయపర్తి ఏప్రిల్ 06(వుదయం ప్రతినిధి) : మండలం బుహరాన్ పల్లి , రాయపర్తి మైలారం గ్రామాలలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా పురస్కరించుకొని ఈ కళ్యాణ మహోత్సవానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి హాజరై పట్టువస్త్రాలు సమర్పించి కళ్యాణంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి ,వి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. ఆ శ్రీరాముని చల్లని దీవెనలు ప్రజలందరి మీద ఉండాలని,సుఖ సంతోషాలతో వారి జీవనం కొనసాగాలని ఆ దివ్యమూర్తులను



ప్రార్ధించడం జరిగిందని తెలిపారు. ఈ కళ్యాణ మహోత్సవ వేడుకలు ఇంత ఘనంగా గ్రామాలలో నిర్వహించడానికి కృషిచేసిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూఅభినందించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మునావత్ నర్సింహ నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎస్ఆర్ఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతఆకుల రంగారెడ్డి, అడ్డూరి రత్నాకర్ రెడ్డి, ఎస్టీ ఉద్యోగుల రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, మాజీ సర్పంచ్ గారె నర్సయ్య, అనంత ప్రసాద్,చెడుపాకకుమారస్వామి,గ్రామస్థులు,భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రతిఘటించాలి.!

## - సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలునేదునూరి జ్యోతి



హసన్ పర్తి, ఏప్రిల్ 06(వుదయం ప్రతినిధి) : దేశంలో శ్రామిక వర్గం సంపదను సృష్టిస్తూ ఉంటే ఆ సంపదను గుత్తా కోటీశ్వరులకు దోచిపెడుతుంద ని నేదునూరి జ్యోతి కేంద్ర ప్రభుత్వం పై ధ్వజమెత్తినారు నవరత్నాలుగా పిలువబడే ప్రభుత్వ రంగ సంస్థలను ఊడరేవులు విమానాశ్రయాలు బొగ్గు గనులు జాతీయ జాతీయ రహదారులు రైల్వేలు బిఎస్ఎన్ఎల్ లాంటి ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరిస్తూ ఆదానీ అంబానీ నిరత్ మోడీ లాంటి వ్యక్తులకు కారు చౌకగా కట్టబెట్టడాన్ని ప్రజాస్వామిక వాదులు పౌర సమాజం వ్యతిరేకించాలని నేదునూరి జ్యోతి పిలుపునిచ్చారు ఆదివారం రోజున జక్కుల సాంబరాజు అధ్యక్షతన జరిగిన హసన్ పర్తి మండలం మడిపల్లి గ్రామంలో గ్రామ శాఖ మహాసభ సమావేశమునకు ముఖ్యఅతిథిగా నేదునూరి జ్యోతి హాజరై మాట్లాడుతూ 75 సంవత్సరాలుగా కష్టజీవులు కార్మికులు సేవా రంగంలో ఉత్పత్తి రంగంలో నిరంతరం శ్రమించి దేశ సంపదను సృష్టిస్తే మోడీ ప్రభుత్వం జాతీయ వాదం పేరుతో వికసిత్ భారత్ నినాదం ఎత్తుకొని దేశ సంపదను లూటీ చేస్తున్నాడని ధ్వజమెత్తారు విదేశీ బ్యాంకుల్లో ఉన్న సంపదను వెలికి తీసి ప్రతి ఒక్కరి బ్యాంకు ఖాతాలో 15 లక్షలు వేస్తానని ప్రతి సంవత్సరం కోటి ఉద్యోగాలు ఇస్తానని ప్రజల్ని మోసం చేసినదని పేర్కొన్నారు. భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ ఈ డి సిబిఐల తో ప్రతిపక్ష పార్టీల పై అక్రమ కేసులు పెడుతున్నారని విప్లవకారులపై మేధావులపై అర్బన్ నక్సలైట్ల పేరుతో జై లలో నిర్బంధించడం కగార్ ఆపరేషన్ పేరుతో ఎన్ కౌంటర్లు చేయడం చట్ట వ్యతిరేక చర్యలను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు తోలుత మోతే లింగారెడ్డి బి కే ఎం యు జాతీయ నాయకులు జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ మూడు సంవత్సరాలుగా ఢిల్లీ సరిహద్దులలో లక్షలాది మంది రైతులు కుటుంబాలతో మద్దతు ధర కల్పించాలని ప్రజాస్వామిక పద్ధతిలో ఉద్యమిస్తూ ఉంటే సైన్యాన్ని మొహరించి పోలీస్ చర్యలను చేపడుతూ రైతు ఉద్యమాన్ని అణిచివేయడం తీవ్రంగా ఖండించారు వెంటనే రైతుకు మద్దతు ధర కల్పించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు నేదునూరి రాజమౌళి ఆల్ ఇండియా ప్రోగ్రెస్ ఫోరం రాష్ట్ర సమితి సభ్యులు మాట్లాడుతూ విశ్వవిద్యాలయాలను పోలీసు క్యాంపులు గా మార్చడానికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్య ఉద్యమం ప్రకటించడం తప్పదన్నారు విశ్వవిద్యాలయాలను కాషాయీకరణ ప్రైవేటీకరణ చేయడానికి కేంద్ర ప్రభుత్వం చేపట్టే చర్యలను ప్రజలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు దొమ్మాటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రైట్ ఆఫ్ లోన్స్ పేరుతో బ్యాంకుల్లో రుణాలు తీసుకున్న పారిశ్రామికవేత్తలకు 16 లక్షల కోట్ల రూపాయలను రద్దు చేయడానికి తీవ్రంగా వ్యతిరేకించాలని తెలిపారు పేదలకు ఇస్తున్న సంక్షేమ పథకాలు సంపదలో మూడు శాతం మాత్రమే అని పేర్కొన్నారు మెట్టు శ్యాంసుందర్ రెడ్డి హసన్ పర్తి మండల కార్యదర్శి మాట్లాడుతూ ఏప్రిల్ 29న హసన్ పర్తి మండల కేంద్రంలో మండల మహాసభ జరుగుతుందని మే 26, 27 తేదీలలో జిల్లా మహాసభలు హసన్ పర్తి మండల కేంద్రంలో నిర్వహిస్తున్నమనీ మహాసభల విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం మడిపల్లి సిపిఐ గ్రామ శాఖ నూతన కమిటీ ని ఎన్నుకోవడం జరిగినది కార్యదర్శిగా జక్కుల సాంబరాజు సహాయ కార్యదర్శిగా సుధాకర్ సాంబరాజు సమ్మయ్య చెలుపురి రాములు లను ఎన్నుకున్నారు.

# కాంగ్రెస్ హయాంలోనే రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి కి నిధులు- తెచ్చింది కాంగ్రెస్సే

## -ఎమ్మెల్యే వివేక్ చిత్ర పటానికి పాలాభిషేకం..



రామకృష్ణాపూర్/ఏప్రిల్ 06(వుదయం ప్రతినిధి)క్యాతనపల్లి రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణంకు నిధులు మంజూరు చేసింది, పనులు పూర్తి చేసింది కాంగ్రెస్ హయంలోనే అని రామకృష్ణాపూర్ కాంగ్రెస్ నాయకులు అన్నారు. గత పన్నెండు సంవత్సరాలుగా కొనసాగుతున్న బ్రిడ్జి పనులు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఆదేశాలతో చివరిదశకు వచ్చిన నేపథ్యంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద సీఎం రేవంత్ రెడ్డి, ఎంపీ గడ్డం వంశి కృష్ణ, ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 12 ఏళ్ల క్రితం ఎంపీగా ఉన్న వివేక్ వెంకటస్వామి రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించినప్పటికి అప్పటి బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు నల్లాల ఓదెలు, బాల్క సుమన్ బ్రిడ్జి నిర్మాణానికి శంఖుస్థాపనలు చేసి పనులను నత్త నడకన కొనసాగించి ఈ ప్రాంత ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. ప్రస్తుత ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పనుల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదని, పనుల్లో జాప్యం జరుగుతున్న నేపథ్యంలో ఎలాంటి అవరోధాలు లేకుండా చేసి గెలిచిన సంవత్సరన్నర కాలంలోనే ఇచ్చిన మాట ప్రకారం బ్రిడ్జి పనులు పూర్తి చేశారని ఆనందం వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చొరవతోనే పనులు పూర్తి అయ్యాయాయని చెప్పుకుంటున్న బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ రాజరమేష్ కి సిగ్గు లేదా అని మండిపడ్డారు. త్వరలోనే బ్రిడ్జి ప్రారంభం చేసి ప్రాంత ప్రజల చిరకాల కోరికను ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి తీర్చుతారని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, జిల్లా అధికార ప్రతినిధి ఓడ్నాల శ్రీనివాస్, నాయకులు అబ్దుల్ అజీజ్, గాండ్ల సమ్మయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ జంగం కళ, యాకూబ్ అలీ, కళ్యాణ్, శివకిరణ్, రాజేష్, సుధాకర్, బాణేష్, లాడెన్, మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

# ఘనంగా బీజేపీ 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

## పార్టీ జెండా ఆవిష్కరించిన బిజెపి మండల అధ్యక్షుడు రాదారపు అశోక్.

ఖానాపురం ఏప్రిల్ 6 వుదయం ప్రతినిధి. భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించి 46 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా మండల కేంద్రంలోని క్రింది బస్టాండు ఆవరణలోని 46వ ఆవిర్భవ వేడుకలను జాతీయ రహదారి ఎన్ హెచ్ 365 జాతీయ రహదారిపై భారతీయ జనతా పార్టీ జెండాను మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు రాదారపు అశోక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ సూచనల మేరకు జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి నియోజకవర్గ నాయకుడు డాక్టర్ గోగుల రాణా ప్రతాపరెడ్డి సలహా సూచన మేరకు 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించినట్లు తెలుపుతూ, బిజెపి పార్టీ అంటేనే పేద బడుగు బలహీన వర్గాల పార్టీ అని మండల ప్రజలకు తెలుపుతూ, పేద బడుగు బలహీన వర్గాలతోపాటు ఉన్నత వర్గంలోని పేద



కుటుంబాల వారికి తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి ప్రతి నెల కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ ప్రతి ఒక్కరికి ఉచితంగా ఐదు కిలోల బియ్యం ఇస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ఒక కిలో బియ్యాన్ని కలిపి ఆరు కిలోల బియ్యం వేవే ఉచితంగా ఇస్తున్నామని లబ్ధిదారులకు ప్రజలకు చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుడిపూడి రాధాకృష్ణ, మాజీ ఎంపీపీ చెలుపురు వెంకన్న,జిల్లా కౌన్సిల్ మెంబర్ జల్లి మధు, మండల కన్వీనర్ షేక్ ఖలీల్, కో కన్వీనర్స్ అనబత్తుల విజయ్, బానోతు అనిల్, జిల్లా కార్యవర్గ సభ్యులు నార్లపురం పాపయ్య, బీజేవైఎం మండల అధ్యక్షుడు ఆకుల హేమంత్, మహిళా మోర్చా నాయకురాలు మందవ కనకదుర్గ, ఎస్టీ మోర్చా అధ్యక్షుడు ఈసం లక్ష్మీనారాయణ, శ్యామ మల్లరెడ్డి, కొరటాల శ్రీను, కలకోటి సహాదేవ్, అజ్మీర రమేష్, గొంది కిరణ్, కొయ్యడి శ్యామ్, మండవ నరేష్, రాసూరి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ సీతారాములు కల్యాణ మహోత్సవం...



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 6,(వుదయం ప్రతినిధి),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్ లోని శ్రీ వెంకట శివ రామాలయ ప్రథమ వార్షికోత్సవ మహోత్సవ వేడుకలో భాగంగా ఆలయ ధర్మకర్త,17వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆగం రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో స్థాపిత దేవత పూజలు, శాంతి పౌష్టిక మంత్ర హావనములు, కల్యాణ హెూమములు, శ్రీ దేవి భూదేవి సహిత జయది హెూమము, పూర్ణాహుతి, శ్రీ దేవి భూదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి అష్టోత్తర కలాశ, శివ పంచాయతనములకు అష్టోత్తర కళాశా శ్రీ హనుమాన్ సీతా లక్ష్మణ సహిత శ్రీ రామచంద్రమూర్తికి సహస్ర కలశ అభిషేకము,అలంకరణ, హారతి పూజలు నిర్వహించి శ్రీరామ నవమి సందర్భంగా అంగరంగ వైభవంగాశ్రీ సీతారాముల కళ్యాణ మహెూత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో
డివిజన్ ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భౌరంపేట్ లో అంగరంగ వైభవంగా శ్రీరామ నవమి వేడుకలు...



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 6,(వుదయం ప్రతినిధి),దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేట్ లోని శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి(భౌరమ్మ గుడి) దేవాలయంలో శ్రీ సీతారాముల స్వామి వారి కళ్యాణ మహెూత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామి వారి కల్యాణ మహెూత్సవానికి గ్రామ ప్రజలు తండోప తండాలుగా హాజరయ్యారు. కల్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమం చేసి తీర్ధ ప్రసాదాలు అందచేశారు. పలు కాలనీలలో జరిగిన శ్రీ సీతారామ కల్యాణ ఉత్సవాలకు భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ శ్రీరాముని కల్యాణ మహెూత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కాలనీల అధ్యక్షులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారాముల కల్యాణ మహెూత్సవం లో పాల్గొన్న కె ఎస్ అర్...



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 6,(వుదయం ప్రతినిధి),శ్రీరామనవమి సందర్భంగా నిజాంపేట్ లో వెలసినటువంటి శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి ఆలయం, శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలోని శ్రీ సీతా రామచంద్రస్వామి వార్ల కళ్యాణ వేడుకలకు ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ తేజ శ్రీనివాస్ రెడ్డి పాల్గొని సీతారామచంద్ర స్వామివార్లకు తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించి కళ్యాణ వేడుకలను అంగరంగ వైభవంగా జరిపించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలు ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పంగా శ్రీనివాసరావు, కుమార్ యాదవ్, కృష్ణమరాజు, శ్రీశైలం యాదవ్, సత్తిరెడ్డి, ప్రేమ్ కుమార్, మౌలేశ్వరరావు, శ్రీనివాసరాజు (మీసాల రాజు), ప్రశాంత్ రెడ్డి, క్రాంతి
గ్రామ ప్రజలు, పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన సిఐ కుమారస్వామి



బెల్లంపల్లి, ఎప్రిల్06 (వుదయం ప్రతినిధి) తాండూరు ఐబీలో వొడ్నల భీమయ్యా జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు చలివేంద్రం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన తాండూరు సిఐ కుమారస్వామి, మాదారం ఎస్ ఐ సౌజన్య తో కలిసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని కోరారు. మండల కేంద్రంలో ప్రధాన కూడలిలో ప్రజల దహార్తిని తీర్చేలా చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అభినవ సంతోష్ కుమార్ రాజ్ కిరణ్ , ప్రదీప్ రావు , కుమార్ చందు , ప్రశాంత్ , కృష్ణమూర్తి , రాఘవి కుటుంబ సభ్యులు శ్రావణ్ ఆధ్యా సాయి ప్రియ అశ్విని యశోద సంతోషి సురేష్ మౌనిక మనుమడు అర్చన్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా రామాలయం లో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణోత్సవం...

**హాజరైన శాసనసభ్యులు కుచుకుళ్ళ రాజేష్ రెడ్డి,సరిత దంపతులు..**
**ఎమ్మెల్సీ కే.దామోదర్ రెడ్డి.**
**మున్నూరు కాపు సంఘం వారిచే ఆరు వేల ఐదు మంది భక్తులకు అన్నప్రసాద పంపిణీ**

నాగర్ కర్నూల్ ఏప్రిల్ 06(వుదయం ప్రతినిధి) శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని రామ్ నగర్ కాలనీలో గల శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో వేదమంత్ర చరణల మధ్య శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం మహెూత్సవం ఆదివారం నాడు వేదమంత్రోచరణల మధ్య నిర్వహించారు. శాసనసభ్యులు రాజేష్ రెడ్డి సరితా దంపతులను,ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి ని పూర్ణకుంభంతో ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. విశ్వవసునామ సంవత్సరం చైత్ర మాసంశుద్ధ నవమి రోజు శ్రీ సీతారామచంద్ర స్వామివారి కల్యాణోత్సవం పునర్వసు నక్షత్రం అభిజిత్ లగ్న సమయంలో స్వామి అమ్మవార్లకు ప్రత్యేక క్రతువులు నిర్వహించి కళ్యాణోత్సవాన్ని వేదమంత్ర చరణల మధ్య నిర్వహించారు.మొదటగా విశ్వక్సేన ఆరాధన, రక్షాబంధనం మహా సంకల్పం ప్రవర యజ్ఞోపవీత ధారణ మాల మార్పిడి జిలకర బెల్లం మాంగళ్య పూజ మాంగళ్య ధారణం తలంబ్రాలు వేద ఆశీర్వచనం మంగళహారతి రామాలయ ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగార్ అర్చక బృందంతో వేదమంత్రచరణల మధ్య క్రతువులు నిర్వహించారు.శాసనసభ్యులు కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కృప కటాక్షాలు నాగర్ కర్నూల్ ప్రాంత ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని, సుభిక్షంగా విరిజిల్లాలని ఆయన కోరారు.ఎమ్మెల్సీ కే.దామోదర్ రెడ్డి పాల్గొని భక్తులతో విరివిరిగా కలిశారు. స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలను సత్యసాయి సేవా సమితి నాగర్ కర్నూల్ వారు ప్రత్యేకంగా అందజేశారు. శాసనసభ్యులు దంపతులు పట్టు వస్త్రాలను ప్రత్యేకంగా సమర్పణ చేశారు.కాలనీ మాజీ కౌన్సిలర్ బాదం నరేందర్ సునీత,కొండూరు విజయభాస్కర్ లలిత దంపతులు



స్వామి వార్లకు పట్టు వస్త్రాలు సమర్పణ చేశారు.25 మంది భక్తుల దంపతులు ప్రత్యేకంగా కళ్యాణ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారి పేరిట గోత్రనామాలతో సంకల్పం చెప్పి కల్యాణం అనంతరం శేష వస్త్రాలు, ముత్యాల అందజేశారు.బాజా భజంత్రీలు వేదమంత్ర చరణల మధ్య కన్నుల పండుగగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.అనంతరం తలంబ్రాలు, మహా మంగళహారతి, ప్రత్యేక నైవేద్యాలు సమర్పణ చేసి భక్తులందరికీ స్వామి అమ్మవార్ల తలంబ్రాలు వితరణ చేశారు. వాసవి క్లబ్,శిశు మందిర్ పాఠశాల,పలు యువజన సంఘాలు,స్వచ్ఛందంగా మజ్జిగ,నీటి పాకెట్లను,శనగలు, పానకం,భారతీయ జనతా పార్టీ సభ్యులు లడ్డు ప్రసాదాన్ని పంపిణీ చేశారు.నాగర్ కర్నూల్ తాలూకా మున్నూరు సంఘం సభ్యులు సీతారామ చంద్రస్వామి కళ్యాణోత్సవానికి వచ్చిన భక్తులందరికీ ఆరు వేల ఐదు మంది పైగా అన్న ప్రసాదాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో అర్చక బృందం కందడై శ్రీనివాసచార్యులు, చక్రవర్తి శ్రీనివాసచార్యులు, కరుణ శ్రీ విజయలక్ష్మి పద్మమ్మ వెంకట్రామన్,వేణుగోపాల్, మాడభూషి అజయ్ కుమార్ శర్మన్, శ్రీనివాసచార్యులు,హకీం సుదర్శన్,ఆకారపు విశ్వనాథం,ఎలిమే ఈశ్వరయ్య,అర్థం రవీందర్,శ్రీనివాసులు, మన్నెపురెడ్డి, మున్నూరు సంఘం అధ్యక్షులుతీగల సుభాష్, కార్యదర్శి పాలమూరు సతీష్,మున్నూరు సంగం యువత సభ్యులు,ఓం రక్ష కోలాట సభ్యులు,వివిధ మహిళా సంఘాలు,వివిదా ప్రాంతాల నుంచి భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రజలందరిపై శ్రీ సీతారాముల కృప కటాక్షాలు ఉండాలి

**ఐటి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు**

జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 06(వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ప్రజలందరి పై శ్రీ సీతారాముల కృపా కటాక్షాలు ఉండాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు ఆదివారం కాటారం మండలంలోని ధన్వాడ గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణం మహెూత్సవంలో ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దీళ్ళ శ్రీధర్ బాబు మరియు శ్రీను బాబు పాల్గొన్నారు కాటారం మండలంలోని తన స్వస్థలం ధన్వాడ గ్రామంలోని దత్తాత్రేయ స్వామి ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహెూత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దీళ్ళ శ్రీధర్ బాబు తన సోదరుడైన దుద్దీళ్ళ శ్రీను బాబుతో కలిసి



పాల్గొని కళ్యాణాన్ని కన్నులారా తిలకించారు. ముందుగా మంత్రి స్వామివారి పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించారు. అనంతరం అర్చకులు మంత్రి దుద్దీళ్ళ శ్రీధర్ బాబు కి తన సోదరుడైన దుద్దీళ్ళ శ్రీను బాబు కి



ఆశీర్వచనాలు అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి దుద్దీళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రజలందరిపై శ్రీ సీతారాముల కృప కటాక్షాలు ఉండాలంటూ రాష్ట్రం దేశం సుభిక్షం ఉండాలని పాడి పంటలు సమృద్ధి గా పండాలని శ్రీ సీతారాముల స్వామివారి కోరుకున్నట్లు మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో మంథని నియోజకవర్గం లోని గ్రామాల ప్రజలు,పరిసర ప్రాంతాల భక్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంత్యోదయ స్ఫూర్తితో దూసుకుపోతున్న బిజెపి

నారాయణపేట టౌన్ ఏప్రిల్ 06(వుదయం ప్రతినిధి)
అణగారిన ప్రజల అభ్యున్నతి జనసంఘ్ నేతల అంత్యోదయ స్ఫూర్తితో బిజెపి నేడు దూసుకుపోతున్నదని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగు రావు నామాజీ అన్నారు.ఆదివారంభారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పేట పట్టణంలోని అన్ని వార్డులలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. తర్వాత జిల్లా కేంద్రంలోని నూతన పార్టీ కార్యాలయం ముందు పార్టీ జెండాను ఎగురవేసి పట్టణ పురవీధుల గుండా



భారీ బైకులతో బైక్ ర్యాలీ నిర్వహించాటు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న నాగు రావు నామాజీ , జిల్లా అధ్యక్షులు కే సత్య యాదవ్ మాట్లాడుతూ జనసంఘ్ బిజెపిగా అవతరించిన తరువాత ఎన్నో ఒడుదుడుకులు పడుతు నాడు ఇద్దరు ఎంపీలతో గెలుపు ప్రస్థానం ప్రారంభించి నేడు వరుసగా మూడో సారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిందన్నారు. అంతే కాకుండా బిజెపి స్వయంగా 15 రాష్ట్రాల్లో అధికారంలో మిత్ర పక్షాలతో కలిపి 20 రాష్ట్రాల్లో అధికారంలో ఉండడమే కాకుండా ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం గల పార్టీగా బిజెపి నిలిచిందన్నారు.దీనికంతటికీ క్రమశిక్షణ గల కార్యకర్తలు ఉ ండడమేనని అన్నారు. అది పార్టీకి గర్వకారణమని అన్నారు.కార్యకర్తల బలంతోనే కేంద్ర ప్రభుత్వం సాహసోపేత నిర్ణయాలు తీసుకుని యావత్ ప్రపంచం భారత్ వైపు చూసేలా చేసిందన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు రఘురామయ్యగౌడ్ ,పట్టణ అధ్యక్షులు పోషల్ వినోద్, సీనియర్ నాయకులు ఆశప్ప,విజయ్ కుమార్, గోపాల్ యాదవ్ ,రఘువీర్ యాదవ్ ,సిద్ది వెంకట్ రాములు,సత్య రఘుపాల్, పాండు,దానపోల్ల కతలప్ప, సత్యనారాయణ,శ్రీనివాసరెడ్డి,కృష్ణ, యువమోర్చా నాయకులు జాజాపూర్ మణిశంకర్ మోహన్ చేతన్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కమనీయం సీతారాములోరి కళ్యాణం

బెల్లంపల్లి, ఎప్రిల్ 6 (వుదయం ప్రతినిధి) తాండూరు మండలంలోని ఆయా గ్రామాల్లో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. తాండూరు ఐబీ, మాదారం టౌన్ షిప్, బోయపల్లి, రెపల్లెవాడ, కొత్తపల్లి, కాసిపేట, ద్వారాకపూర్, అచ్చులపూర్, రేచిని తదితర ఆలయాల్లో ఆదివారం సీతారాముల కళ్యాణం కన్నుల పండువలా జరిగింది. అభిజిత్ లగ్నంలో రాములోరు సీతమ్మ వారి మెడలో మాంగళ్య ధారణ చేశారు.కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా




ఆయురారోగ్యాలతో, అష్టఐశ్వర్యాలతో, వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలతో అందరు సుఖ సంతోషాలతో గడపాలని భక్తులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

# సర్వమానవాళికి ఆదర్శ పురుషుడు శ్రీ రాముడు...

: టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 6,(వుదయం ప్రతినిధి),కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని కోలన్ తులసి రెడ్డి కాలనీలో శ్రీ రామనవమి సందర్భంగా నిర్వహించిన రాములవారి కళ్యాణ మహెూత్సవ కార్యక్రమంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జెట్టి కుసుమ కుమార్ తో కలిసి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మ పరిపాలన, ఆదర్శవంతమైన జీవితంతో యుగాలు మారిన ఏ యుగానికైనా సర్వమానవాళికి ఆదర్శనంగా శ్రీ రాముడు నిలిచాడని స్వామి వారి కళ్యాణ మహెూత్సవంలోపాల్గొనడం చాలా సంతోషంగా ఉన్నదని నియోజకవర్గ ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కడియాల ఇందిరా, వరగాని వాసు, ఏలూరి సత్యా, మధుసూదన్, బండ్ల విజయ్, బత్తుల చిరంజీవి, దాసరి మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి కృష్ణారావు విజేత దంపతులు



కోరుట్ల ఏప్రిల్ 06 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన కళ్యాణ మహెూత్సవంలో పాల్గొని శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు విజేత దంపతులు ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు బీర్నంది నర్సింహ చారి ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ ఆ సీతారామచంద్ర ప్రభు కృపా కటాక్షాలు ప్రజలందరిపై ఉండి వర్షాలు సమృద్ధిగా కృషి పంటలు బాగా పండి ప్రజలు సుఖ సంతోషాలతో జీవించారని వేడుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు విజేత దంపతులతో పాటు పేస్ చైర్మన్ ఎలిశెట్టి భూమారెడ్డి మాజీ ఆలయ చైర్మన్ పుప్పాల ప్రభాకర్ ఉమాదేవి దంపతులు నాయకులు ఎతిరాజం నర్సయ్య పలువురు పట్టణ ప్రముఖులు యువకులు మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

# స్వామి వారి కళ్యానోత్సవం లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



కొండపాక ఏప్రిల్06(వుదయం ప్రతినిధి): శ్రీరామనవమి పర్వదినాన కన్నుల పండుగగా జరుపుతున్న సీతారాముల కళ్యాణోత్సవ వైభవంలో భాగంగా జాప్తినాచారం గ్రామంలో స్వామివారి కళ్యాణ వేడుకలో పాల్గొని, తీర్థ ప్రసాదాలు స్వీకరించి అశీస్సులు పొందారు కాంగ్రెస్ పార్టిసిద్దిపేట జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడు కొమ్ము విజయ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు ఏర్పుల మల్లేశం, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ రవీందర్ గౌడ్ లు. అనంతరం వారు మాట్లాడుతూ సీతారాముల కరుణాకటాక్షాలతో ప్రజలు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఉండాలని, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం దిగ్విజయంగా ప్రజల శ్రేయస్సే ద్యేయంగా అభివృద్ధి పథంలో ముందుకు సాగేలా ఆశీస్సులు అందించమని ఆ భగవంతున్ని కోరుకున్నామన్నారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో రామాలయ కమిటీ చైర్మన్ గిరి నారాయణ రెడ్డి ,అంకిరెడ్డి పల్లితాజా మాజీ ఉప సర్పంచ్ జాలిగామ నర్సిములు,కొడకండ్ల రవి ,గజ్వేల్ ఆత్మ కమిటీ డైరెక్టర్ శ్రవణ్, కొండపాక మండల యూత్ ఉపాధ్యక్షు కుంచం రవి, గ్రామ అధ్యక్షులు నర్సిములు, కిషన్, సంజీవ్, కర్ణాకర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# సిండి"కేట్"దందా

- బెల్టు దుకాణాల బెల్ట్ తీసేనా..
- గుడి,బడి జాంతానై.. వ్యాపారమే ధ్యేయం
- కనిపించని మద్యం ధరల పట్టిక
- కల్తీ మద్యం కట్టడి జరిగినా?
- అధికారులకు అంతా మామూలేనా..!




మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/( వుదయం ప్రతినిధి) డోర్నకల్ మండలంలో మద్యం అమ్మకాలు ఇష్టారాజ్యమయ్యాయి.సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో మద్యం దుకాణదారులు సిండికేట్ గా ఏర్పడి ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయిస్తున్నారు.మరో వైపు బెల్టు షాపుల నిర్వాహకులు మరింత అధిక ధరకు విక్రయిస్తున్నారు.ఒక మద్యం సీసా పై 30 నుంచి 50 వరకు ఆయా కంపెనీలను బట్టి వసూళ్లు చేస్తున్నారని మద్యం ప్రియులు ఆరోపిస్తున్నారు.

బెల్ట్ షాపుల జోరు..

పట్టణ,గ్రామాల్లో బెల్ట్ షాపుల జోరు ఇంత అంత కాదు.డోర్నకల్ పట్టణా నడిబొడ్డున పర్మిట్ రూముల మాటున యథేచ్ఛగా బెల్ట్ షాపులను నిర్వహిస్తున్నారు.మద్యం దుకాణాలు తెరవక ముందు,మూసీ వేసిన తర్వాత మద్యం ప్రియులంతా బెల్ట్ షాపులనే ఆశ్రయిస్తున్నారు.ఇక గ్రామాల్లో టీ హెటల్లు,కూరగాయలు,కిరాణా దుకాణాల మాదిరిగా ఉన్నప్పటికీ లోపల తతంగమంతా వేరేలా ఉంటుంది.మద్యం విక్రయాలతో పాటు అక్కడే తాగేందుకు నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.కూర్చుని సంపాదించే మార్గంగా బెల్ట్ షాపులను ఎన్నుకుంటున్నారు.మద్యం సీసా,బీర్ల పై అదనంగా రూ.30 నుంచి 50 వరకు వసూళ్లు చేస్తున్నారు.చిన్న బెల్టు షాపు అయిన రోజుకు ఎంత లేదన్నా రూ.1500 నుంచి 2,000 వరకు ఆదాయం వస్తుండడంతో బెల్ట్ షాపుల నిర్వహణ పై చాలా మంది మొగ్గు చూపుతున్నారు.షాపులకు ప్రత్యేకంగా ఆటోల్లో తరలిస్తూ ప్రతి బాటిల్ పై 20 నుంచి 30 రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారు.ఎక్సైజ్ శాఖ ఉత్తర్వులను బేఖాతరు చేస్తూ విచ్చలవిడిగా బెల్టు షాపులు ఏర్పాటు చేస్తున్నారు.జనావాసాల మధ్యనే బెల్టు షాపు దందాకు ఆజ్యం పోస్తూ గుడి,బడి అనే తేడా లేకుండా మద్యం అక్రమ విక్రయాలు జోరుగా సాగిస్తున్నారు.మద్యం షాపులు సిండికేట్ గా ఏర్పడి వ్యాపారుల లాభాల కోసం వేట మొదలెట్టి బెల్ట్ దందాను ప్రోత్సహించి,గ్రామీణ ప్రాంతంలోని ప్రజల కష్టాన్ని సొమ్ము చేసుకుంటూ మద్యం కోట్లు గడిస్తున్నారు.అబ్కారీ శాఖ లిక్కర్ వ్యాపారులకు కొమ్ము కాస్తూ నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.21 సంవత్సరం లోపు పిల్లలు మత్తుకు బానిసై బడులు, కాలేజీలు మానేసి బైకులపై షికార్లు కొడుతూ బలైపోతున్నారని యువత పెడదోవ పట్టించడంలో మొదటి కారణం మద్యమే అంటూ తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు..

కల్తీకి కాదేది అనర్హం..!?

కల్తీకి కాదేది అనర్హం అన్నట్లుగా కల్తీ మద్యం మందుబాబులను కాటేస్తుంది.ఇటీవల ఓ బెల్ట్ షాపులో కల్తీ మద్యాన్ని గుర్తించిన మందుబాబులు నిర్వాహకుని నిలదీసిన సంఘటన సోషల్ మీడియాలో చెక్కర్లు కొట్టింది.తనకేమీ తెలవదు పట్టణంలోని ఓ వైన్ షాప్ నుంచి మద్యం కొనుగోలు చేసినట్లు చెప్పుకొచ్చాడు.సిండికేట్ దందాలో భాగంగా బెల్ట్ షాపులకు ప్రత్యేక ఆటోలో తరలించే క్రమంలో సిబ్బంది మార్గమధ్యంలో మద్యం కల్తికి తెరతీస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.అధిక ధరకు విక్రయించడంతో పాటు కల్తీ మద్యం అంటగడుతున్నట్లు పలువురు వాపోతున్నారు. పచ్చిమందు స్పిరిట్ తో తయారు చేస్తున్నారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు?.మందుబాబులు 30 ఏండ్లకే కుటుంబాలకు దూరమవుతున్నారు. కన్నవారిని,కట్టుకున్నదాని దుఃఖసాగరంలో ముంచుతున్నారు.కల్తీ కాటుకు యువత బలవుతున్న ఎక్సైజ్ అధికారులు బెల్ట్ షాపుల బెండు తీయకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందంటున్నారు.

టార్గెట్ కోసం చూసీచూడనట్లు..

బెల్ట్ షాపుల్లో ఇంత బహిరంగంగా మద్యం అమ్మకాలు జరుగుతున్నా.. చర్యలు తీసుకోవాల్సిన అధికారులు పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. అధికారులకు నెలవారీగా విధించే మద్యం అమ్మకాల టార్గెట్ కోసం చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి.ప్రభుత్వ అనుమతితో పట్టణ కేంద్రంలో ఒక బారు షాప్ నడుస్తుంది.మిగతావి అన్ని వైన్ షాపులే ఉన్నాయి.వీటిలో ఎలాంటి సిట్టింగ్ ఉండకూడదు.అయినా యాథేచ్ఛగా వైన్స్ షాపుల్లో సిట్టింగ్ నిర్వహిస్తున్నారు.చర్యలు తీసుకోవాల్సిన అధికారులు పట్టనట్టు వ్యవహరిస్తుండటంతో వీరి అక్రమాలకు అంతేలేకుండా పోయింది.ఏది ఏమైనా పట్టణ,గ్రామాల్లో కొనసాగుతున్న బెల్ట్ షాపులను నియంత్రించాలని ప్రజాసంఘాలు,మహిళలు కోరుతున్నారు.

## ఘనంగా బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం....



అన్నపురెడ్డిపల్లి ఏప్రిల్ 6 :(వుదయం ప్రతినిధి ) అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు జుబ్బూరి రమేష్ ఆధ్వర్యంలో ఆదివారం భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణ వేడుకను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు జుబ్బూరు రమేష్, మాజీ మండల అధ్యక్షులు బాల వెంకటరెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఓ బి సి ప్రధాన కార్యదర్శి జటంగి కృష్ణ, ఇదుళ్ళపల్లి వెంకటేశ్వరరావు, నాగళ్ళ నరసింహారావు, భక్తుల వెంకటరావు,బొల్లోజు వెంకటేష్, గాదె సత్యం, సుధారాణి పాల్గొని మిఠాయిలు పంచుతూ ఘనంగా నిర్వహించడం జరిగింది...

## రామణీయం- కమనీయం.. రాములోరి కళ్యాణం..



రామకృష్ణాపూర్/ఏప్రిల్ 06(వుదయం ప్రతినిధి)శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం రామకృష్ణాపూర్ పట్టణంలోని శ్రీ కోదండ రామాలయం, విజయగణపతి దేవాలయంలో ప్రధాన పూజారులు వైభవంగా నిర్వహించారు. రాములోరి కళ్యాణాన్ని పట్టణంలోని భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి తిలకించారు. రాములోరి కళ్యాణ మహోత్సవంలో మందమర్రి ఏరియా జిఎం దేవేందర్ దంపతులు పాల్గొని దేవతా మూర్తుల తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కొన్ని స్వచ్ఛంద సంస్థలు భక్తులకు మజ్జిగ, మంచినీటి సౌకర్యాలను కల్పించారు. ఈ మహోత్సవంలో ఆలయ కమిటీ సభ్యులు, పురోహితులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కనుల పండువగా రాములోరి కల్యాణం పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు

ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి



నాగర్ కర్నూల్ ఏప్రిల్ 06(వుదయం ప్రతినిధి)రాష్ట్రంలో రెండో అపర భద్రాద్రిగా పేరుగాంచిన జిల్లా లోని చారకొండ మండలం సిర్సనగండ్ల సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవంలో పర్యాటక, జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున మంత్రి జూపల్లి కృష్ణారావు.. స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. అనంతరం మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు. రామాయణం మనకు ఎన్నో జీవిత పాఠాలను నేర్పిస్తుందని, ముఖ్యంగా కుటుంబ బాంధవ్యాల గురించి వర్ణిస్తుందని అన్నారు. మంచికి, చెడుకు మధ్య తారతమ్యాన్ని.. చెడు చేసిన వాళ్లను క్షమించగలిగే గుణాన్ని మనకు నేర్పిస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం సమాజంలో ఎన్నో ఆఘాయిత్యాలను చూస్తున్నామని, ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడానికి ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నం కావడం, భార్యాభర్తల మధ్య సంబంధాలు సరిగ్గా లేక పోవడం, ఇంట్లో మంచి మాటలు చెప్పే పెద్దలు లేకపోవడం, భార్యాభర్తల మధ్య అర్థం చేసుకునే స్వభావం లేకపోవడం ప్రధాన కారణాలని వివరించారు. సీతారాముల బాంధవ్యం గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పుకొచ్చారు. తండ్రి మాట జవదాటని శ్రీరాముడు, అంతే కాకుండా తమ జీవితంలో ఎన్ని కష్టాలు వచ్చినా ఒకరిని ఒకరు విడవలేని సీతారామచంద్రులు అందరికీ ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపీ మల్లు రవి తదితరులుపాల్గొన్నారు

## మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం...



నాగర్ కర్నూల్ ఏప్రిల్ 06 (వుదయం ప్రతినిధి)జిల్లా కేంద్రంలో శ్రీ సీతారామస్వామి దేవాలయంలో రాములవారి కళ్యాణం సందర్భంగా దేవాలయం వద్ద సీతారాముల కళ్యాణం అనంతరం టిటిడి ఫంక్షన్ హాల్లో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో అన్న ప్రసాద పంపిణీ జరిగింది.. ఈ కార్యక్రమం మున్నూరు కాపు కుటుంబ సభ్యుల విరాళాలతో గత సంవత్సరం నుండి ఈ అన్న ప్రసాద కార్యక్రమాన్ని మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలియజేశారు.

. అలాగే ఈ సంవత్సరం 6,500 మంది భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు చేసినట్లు మున్నూరు కాపు సంఘం సభ్యులు తెలిపారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచుకుల రాజేష్ రెడ్డి ఆయన సతీమణి సరిత మరియు ఎమ్మెల్సీ కూచుకుల దామోదర్ రెడ్డి పాల్గొని భక్తులకు అన్న ప్రసాదం అందించడం జరిగింది..ప్రతి సంవత్సరం రాములవారి కళ్యాణ సందర్భంగా మున్నూరు కాపు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించుకుంటామని కమిటీ సభ్యులు తెలియజేశారు..

## ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర కమలం

-ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ వేడుకలు...



రామకృష్ణాపూర్/ఏప్రిల్ 06(వు దయం ప్రతినిధి)భారతీయ జనతా పార్టీ నలభై ఐదవ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రామకృష్ణాపూర్ లో నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు ఠాకూర్ ధన సింగ్ జెండా ఆవిష్కరించారు. ఆ పార్టీ సెంట్రల్ ఫిలిం బోర్డు మెంబర్ సీనియర్ నాయకులు అరుముళ్ల పోశం మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోతుందని పేర్కొన్నారు. బావి తరం అన్ని రంగాలలో రాణించే విధంగా దేశానికి దిశా నిర్దేశం చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు బంగారి వేణుగోపాల్, వేముల అశోక్, రాంకిషోర్, శ్రీనివాస్, కళాధర్ రెడ్డి, వైద్య శ్రీనివాస్, ఈశ్వరచారి, సంతోష్ రాం, శ్రీలత, శెట్టి రమేష్, దేవేందర్, మేకల రమేష్, పాల్గొన్నారు.

## పాలెం లో వైభవంగా సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం



నాగర్ కర్నూల్ ఏప్రిల్ 06 (వుదయం ప్రతినిధి)జిల్లాలోని బిజీనపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామంలో గల శ్రీ అలర్మేల్ మంగా సమేత వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీరామ నవమి సదర్భంగా ఆదివారం నాడు ఆలయంలో సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా వేదమూర్తులైన బ్రాహ్మణులచే వేద మంత్రోచరణల మధ్య శాస్త్రోక్తంగా జరపిన్నట్లు ఆలయ వంశపారపర్య ధర్మకర్త మనుసాని విష్ణుమూర్తి,ఆలయ కార్యనిర్వాణాధికారి సి. హెచ్. రంగారావు లు తెలిపారు.కళ్యాణంలో పాల్గొన దంపతులకు కళ్యాణ దాతలకు స్వామి అమ్మవారి శేష వస్త్రాలు,తలంబ్రాలు ప్రసాదాలు అందజేసిన్నట్లు తెలిపారు. పాల్గొన్న భక్తులందరికీ తీర్థ ప్రసాదాలతో పాటు ప్రత్యేకంగా ప్రసాదల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో అర్చకులు జయంత్ కుమార్, శుక్ల, చక్రపాణి, సిబ్బంది ఆర్. శివకుమార్,మాజీ ధర్మకర్తలు,మాజీ సర్పంచులు,గ్రామ ప్రజలు. భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం...



కోరుట్ల ఏప్రిల్ 06 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు కళ్యాణ మండపంలో పచ్చని పెళ్లి పందిరిలో ఆలయ ప్రధాన అర్చకులు వీర్నంది నర్సింహాచారి వైదిక నిర్వహణలో వేదమంత్రోచారణతో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం నిర్వహించారు కళ్యాణ అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ధర్మపురి దేవస్థానం మాజీ చైర్మన్ జువాడి కృష్ణారావు విజేత దంపతులు ఆలయ ఈవో ఎం విక్రమ్ జూనియర్ అసిస్టెంట్ పేడిపల్లి నర్సయ్య ఆలయ మాజీ ధర్మకర్త ఎతిరాజం నర్సయ్య మాజీ కౌన్సిలర్లు తిరుమల వసంతా గంగాధర్ పుప్పాల ఉమాదేవి ప్రభాకర్ భక్తులు ఓడికే రాములు దివాకర్ నేతి శ్రీనివాస్ కోట గంగాధర్ గౌడ్ విజయ్ కుమార్ భక్తులు మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

## మధిర సేవాసమితి ఆధ్వర్యంలో పేదలకు చీరల పంపిణీ అన్నదాన కార్యక్రమం.

కోనా రోహిత్ గుప్తా పుట్టినరోజు సందర్భంగా పేదలకు చీరల పంపిణీ



మధిర,ఏప్రిల్06(వుదయం ప్రతినిధి) మధిర సేవా సమితి ఆధ్వర్యంలో మధిర 15వ వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్ నాయకులు కోనా ధని కుమార్ సుచరితల కుమారుడు కోనా రోహిత్ గుప్తా జన్మదిన సందర్భంగా పట్టణంలోని నిరుపేద మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కోనా రోహిత్ గుప్తా అమెరికాలో ఉద్యోగం చేస్తున్నారు. మధిర సేవా సమితి అధ్యక్షులు పల్ల పోతు ప్రసాదరావు మాట్లాడుతూ కోనా రోహిత్ గుప్త పుట్టినరోజు సందర్భంగా చీరలు పంపిణీ కార్యక్రమం చేయటం అభినందనియమని అన్నారు.ఆర్కే ఫౌండేషన్ అనాథ ఆశ్రమం లో, మదర్ థెరిస్సా సేవాసదనం లో, ఆదరణసేవా ఫౌండేషన్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పేదవారికి పుట్టినరోజు, పెళ్లిరోజు సందర్భంగా ప్రతి ఒక్కరూ అన్నదాన కార్యక్రమాలు, దుస్తుల పంపిణీ, నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమాలు నిర్వహించాలనికోరారు.ఈ కార్యక్రమంలో మధిర సేవా సమితి అధ్యక్షులు పల్ల పోతు ప్రసాదరావు, కోనా సుచరిత, కోనా దామోదరరావు, తన్నీరు రామకృష్ణ, లింగంపల్లి అప్పారావు, వేముల నవీన్ కుమార్, చల్లా సత్యనారాయణ, చలువాది కృష్ణమూర్తి ఆర్టీసీ రిటైర్డ్, దాచేపల్లి రాము, బోనాల నాగేశ్వరావు, చెడే రామ కోటేశ్వరరావు, మహంకాళి శ్రీనివాసరావు, ఇన్ స్టైల్ రాము, కొత్తూరు నరసింహారావు, మహంకాళి వెంకట శ్రీనివాసరావు, వందనపు శ్రీనివాసరావు, మాచర్ల శ్రీనివాసరావు, వట్టే సైదులు, ఎస్.కె మౌలాలి తదితరులు పాల్గొన్నారు

## ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర కమలం

-ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ వేడుకలు...

రామకృష్ణాపూర్/ఏప్రిల్ 06(వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ నలభై ఐదవ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రామకృష్ణాపూర్ లో నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు ఠాకూర్ ధన సింగ్ జెండా ఆవిష్కరించారు. ఆ పార్టీ సెంట్రల్ ఫిలిం బోర్డు మెంబర్ సీనియర్ నాయకులు అరుముళ్ల పోశం మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోతుందని పేర్కొన్నారు. బావి తరం అన్ని రంగాలలో రాణించే విధంగా దేశానికి దిశా నిర్దేశం చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు బంగారి వేణుగోపాల్, వేముల అశోక్, రాంకిషోర్, శ్రీనివాస్, కళాధర్ రెడ్డి, వైద్య శ్రీనివాస్, ఈశ్వరచారి, సంతోష్ రాం, శ్రీలత, శెట్టి రమేష్, దేవేందర్, మేకల రమేష్, పాల్గొన్నారు.

## మధిరలో కన్నుల పండుగగా సీతారాముల కల్యాణం



మధిర,ఏప్రిల్06(వుదయం ప్రతినిధి) శ్రీరామ నవమి వేడుకలు రామాలయం, రైల్వే కోదండ స్వామి వారి దేవాలయం, టీచర్స్ కాలనీ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ, లడక బజార్, మండల పరిధి మల్లవరం గ్రామంలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆదివారం భక్తులు ఎంతో వైభవంగా నిర్వహించారు. శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకుని వేద మంత్రోచ్ఛరణల మధ్య కన్నుల పండుగగా రాములోరి కల్యాణం జరిపారు. భాజాభజంత్రీలు, వేదమంత్రాలు, ముత్యాల తలంబ్రాలతో సీతారాముల కల్యాణాన్ని ఎంతో కమనీయంగా నిర్వహించారు. అనంతరం దేవాలయాల వద్ద కమిటీ సభ్యులు,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మందడపు రాణి,మందడపు సుజాత, పారుపల్లి వెంకట కృష్ణ నిర్వహించిన అన్నదానంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమంలో భక్తులు గ్రామ ప్రజలు, కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన భక్తులు పాల్గొన్నారు.

# నేడు శ్రీపురంలో 100 ఇండ్లలో సత్యసాయి జ్యోతిర్మయి కార్యక్రమం



నాగర్ కర్నూల్ ఏప్రిల్ 06 (వుదయం ప్రతినిధి)భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శత జయంతి ఉత్సవాలలో భాగంగా నాగర్ కర్నూల్ సత్యసాయి సేవా సమితి వారి ఆధ్వర్యంలో జిల్లాలాలోని నాగర్ కర్నూల్
మండల పరిధిలోని శ్రీపురం గ్రామంలో 100 ఇండ్లలో ప్రత్యేకంగా సోమవారం నాడు సాయంత్రం ఐదున్నర గంటలకు ఇంటింటి జ్యోతిర్మయి దీపోత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సత్యసాయి సేవా సమితి కన్వీనర్ హకీం విశ్వప్రసాద్ తెలిపారు.వివిధ ప్రాంతాల నుండి వస్తున్న సత్యసాయి భక్తులచే ప్రత్యేకంగా సామూహిక భజన శ్రీపురంలోని తిరుపతయ్య గారింట్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అనంతరం శ్రీపురం లోని వంద ఇండ్లలో ఇంటింటి జ్యోతిర్మై దిపోత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లుతెలిపారు. కావున ఈ ప్రాంత సాయి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపాకు పాత్రులు కాగలరని కోరారు. వివరాలకు 9441303182 లో సంప్రదించాలన్నారు.

# వైభవంగా శ్రీ సీతారాముల పరిణయ మహోత్సవం

- స్వామివారి దివ్య మంగళ రూపాన్ని తిలకించి పులకించిన భక్తజనం
- శ్రీరామనామ స్మరణతో మార్మోగిన దేవాలయాలు









ధర్మపురి ఏప్రిల్ 06(వుదయం విలేకరి): శ్రీరామనవమి పురస్కరించుకుని ఆదివారం ధర్మపురి మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో తిమ్మాపూర్, దొంతపూర్,జైనా,రాజారం, శాలపెల్లి,గండి,తీగల ధర్మారం, ధర్మపురి శ్రీలక్ష్మీ నరసింహ కాలనిలలో,గోదావరి నది వద్ద శ్రీ సీతారాముల దేవాలయంలో కల్యాణం వైభవోపేతంగా నిర్వహించారు.ఈ కల్యాణానికి అశేష భక్తజనం తరలిరాగా,
రామ నామస్మరణతో ఆలయాలు మార్మోగాయి.శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో నిర్వహించిన రాములోరి కల్యాణానికి ఈఓ సంకటాల.శ్రీనివాస్ పట్టు వస్త్రాలు,తలంబ్రాలు సమర్పిం చగా ముఖ్య అర్చకులు నంబి.శ్రీనివాస చార్యులు,వేద పండితులు బొజ్జా రమేష్ శర్మ,వేద మంత్రోచ్చారణల మధ్య శేషాప్ప కళావేదిక పై ప్రత్యేకంగా అలంకరించిన మండపంలో శాస్త్రోక్తంగా కల్యాణాన్ని నిర్వహించారు.శ్రీలక్ష్మీ నరసింహ స్వామి అనుబంధ దేవాలయమైన గోదావరి నది వద్ద శ్రీ సీతారాముల దేవాలయంలో స్వామివారి కల్యాణానికి శ్రీలక్ష్మీ నరసింహా స్వామి దేవస్థానం తరపున ఈఓ సంకటాల.శ్రీనివాస్,ముఖ్య అర్చకులు నంబి.శ్రీనివాసాచా ర్యులు,వేద పండితులు పట్టు వస్త్రాలు,తలంబ్రాలు సమర్పిం చగా అర్చకులు స్వామివారి కల్యాణాన్ని నిర్వహించగా పలు ఆలయాల్లో ప్రభుత్వ విప్ అడ్లూరి. లక్ష్మణ్ పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. తిమ్మాపూర్ గ్రామంలో నిర్వహించిన స్వామి వారి కల్యాణానికి ఈఓ శ్రీనివాస్, జువ్వాడి.నరసింగారావు శ్రీ సీతా రామచంద్ర స్వామి వారికి పట్టు వస్త్రాలు,తలంబ్రాలు సమర్పించ గా అర్చకులు, నంబి. అరుణ్,నెరేళ్ల విజయ్,నెరేళ్ల. వెూహన్,నేరేళ్ల. వంశీ,బొజ్జా. రాజ్ గోపాల్,ఒద్దిపర్తి. కళ్యాణ్,ఒద్దిపర్తి.కార్తిక్ చక్రపాణి, కిరణ్,సముద్రాల. వంశీ,నేరేళ్ల.కౌండిన్య, మంత్రోచ్చారణల మధ్య, భక్తుల జయ జయ ద్వానాల నడుమ స్వామి వారికి ప్రత్యేక పూజల అనంతరం కల్యాణాన్ని నిర్వహించా రు.లోక కళ్యాణార్ధం నిర్వహిం చే స్వామి వారి కల్యాణం తిలకిస్తే కలిగే ప్రయోజనాలు గురించి వేద పండితులు వివరించారు.అనంత రం అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు.

సాయంత్రం వేళలో స్వామి వారి ఉత్సవమూర్తులను రథాలపై ఆశీనులను చేసి పుర వీధుల్లో ఊరేగించారు .ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు జరుగకుండా సీఐ రాం నరసింహారెడ్డి నేతృత్వంలో ఎస్సై ఉదయ్ కుమార్ బందోబస్తు ఏర్పాట్లు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు,దేవస్థానం సీనియర్ అసిస్టెంట్ అల్వాల్. శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ వావిలాల. తిరుపతి,సిబ్బంది,గ్రామస్తులు,భక్తులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం.

**పరకాల పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్.**



పరకాల ఏప్రిల్ 6 (వుదయం ప్రతినిధి:) బి జెపి రాష్ట్ర,జిల్లా,మండల నాయకులు, ప్రజాప్రతినిదులు, పట్టణ బూత్ అధ్యక్షులు, కార్యకర్తల ఆధ్వర్యంలో పరకాల శక్తి స్థల్,వద్ద పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ బీజేపీ జెండాను అవిష్కరించారు.బిజెపి పట్టణ కార్యాలయం వద్ద పగడాల కాళీ ప్రసాద్ రావుబిజెపి జెండా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల కాంటెస్టెడ్ ఎమ్మెల్యే పగలాల కాళీ ప్రసాద్ రావురాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగీ సంతోష్ కుమార్ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం ఆధ్వర్యంలో సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని అన్నారు. అయోధ్యలో రామమందిర నిర్మాణామ్ జరిగిందన్నారు.కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలాన్నారు.
దేశంలో ప్రధాని నరేంద్రమోదీ చేస్తున్న సబ్కా సాత్ సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్ మంత్రాన్ని సాకారం చేసేందుకు పార్టీ కృషి చేస్తుందన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ఎన్ని మోసపూరిత వాగ్దానాలు చేసిన ప్రజలు బిజెపి వైపు ఉన్నారని బిజెపి జెండా ఎగరవేయడం ఖాయమని అన్నారు.భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులకు, ప్రజలకు బిజెపి ఆవిర్భావ దినోత్సవ మరియు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలోబిజెపి పరకాల కాంటెస్టెంట్ ఎమ్మెల్యే పగడాల కాళీ ప్రసాద్ రావు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిరంగి సంతోష్ కుమార్, కాచం గురు ప్రసాద్,గుజ్జ సత్యనారాయణ రావు, దగ్గు విజేందర్, చందుపట్ల రాజేందర్, దేవనూరి మేఘనాథ్,
ఆర్పీ జయంత్ లాల్, బెజకి పూర్ణ చారి, సిరంగి సతీష్ కుమార్, మార్త రాజభద్రయ్య, మార్తా బిక్షపతి, ఎర్ర%శీ% రామన్న, బండి రవి, కుక్కల విజయ్, సంఘ పురుషోత్తం, నాగేల్లి రంజిత్, మిడిదొడ్డి నరేష్, భాస్కరాచారి , బాసాని సోమరాజు,కోడల లింగమూర్తి, వెలిశెట్టి శారద, సదారాణి,సంగీత, కానుగుల గోపీనాథ్, ఆకుల రాంబాబు, పాలకుర్తి తిరుపతి, మెంతుల సురేష్, దారుణ సునీల్ బూత్ అధ్యక్షులు దానరి వెంకటేశ్వర్లు,మరాఠీ నర్సింగరావు, ముత్యాల దేవేందర్, పిట్ట కిషోర్, ఆకుల శ్రీధర్, పెండ్లిశెట్టి రాజేష్, ఒంటేరు వీరేష్ వెల్దండ హేమంత్, మేకల ప్రవీణ్, దామ సతీష్, ఉడుత చిరంజీవి, సంఘ నరేష్, వేముల అశోక్, గుడిగంటి రఘుపతి, పైండ్ల రంజిత్, కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామనవమి సందర్భంగా పటిష్ట బందోబస్తు



కరీంనగర్, ఏప్రిల్6(వుదయం ప్రతినిధి) శ్రీరామనవమి సందర్భంగా కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో అత్యంత వైభవంగా నిర్వహించు శ్రీ రాముల వారి కళ్యాణ మహోత్సవానికి దాదాపు 250 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం ఐపిఎస్ తెలిపారు. ఆలయం, కల్యాణ మండపం,వి.ఐ.పి. గ్యాలరీలను ఆదివారం ఉదయమే, హుజురాబాద్ ఏసీపీ శ్రీనివాస్ తో కలిసి ఆయన అక్కడ ఏర్పాటుచేయబడిన బందోబస్తును పర్యవేక్షించారు. కల్యాణ మండపంకు వెళ్లే ప్రవేశ మార్గం వద్ద ఏర్పాటు చేసిన డి.ఎఫ్.ఎం.డి. లు, ఈ కార్యక్రమం కొరకు పోలీసులు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనితీరును, ఆలయ పరిసరాలను పోలీసు కమీషనర్ స్వయంగా పరిశీలించారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసుశాఖ తరుపున అవసరమైన అన్నీ భద్రతా చర్యలు చేపట్టామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ తెలిపారు.

# భగవత్ గీత పుస్తకాల పంపిణీ.

**100వ బూత్ అధ్యక్షుడు రంజిత్.**



ఖానాపురం ఏప్రిల్ 6 వుదయం ప్రతినిధి.శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని భగవత్ గీత పుస్తకాల పంపిణీ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు రాధారపు అశోక్ చేతుల మీదిగా ఇంటింటికి పంపిణీ చేసినట్లు 100వ బూత్ అధ్యక్షుడు రాసూరి రంజిత్ తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రతి హిందువు చిన్న పెద్ద తేడా లేకుండా తప్పనిసరిగా భగవత్ గీత పుస్తకాన్ని చదవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి గుడిపూడి రాధాకృష్ణ, కలకోట సహదేవ్, ఈసం లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వేంసూర్ మండలంలో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం



సత్తుపల్లి ఏప్రిల్ 6 (వుదయం ప్రతినిధి)భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ సందర్భంగా వేంసూర్ మండలంలో రాష్ట్ర కార్యదర్శి వివి రమేష్ ఖమ్మం జిల్లా పార్లమెంట్ కన్వీనర్ నంబూరు రామలింగేశ్వరావు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేంసూర్ మండల అధ్యక్షుడు గొర్ల ప్రభాకర్ రెడ్డి , మట్టా ప్రసాదు ఎక్స్ ఎంపీటీసీ, మాదిరాజు శ్రీనివాస్ , సీనియర్ నాయకులు భీమిరెడ్డి బాలకృష్ణారెడ్డి, దొడ్డపునేని కృష్ణయ్ మరియు ,మా ఊరి రఘునాథరెడ్డి, పి నాగ సురేందర్ రెడ్డి,, ఉబ్బల కృష్ణ ,వై అప్పారావు ,యాకోబు జి రమేష్ ,బండి వెంకటరెడ్డి పాల్గొన్నారు

# ఎలిజబెత్,తెలంగాణ ముద్దుబిడ్డ ప్రజాయుద్ధ నౌక గద్దరన్న ఘనంగా76వ జయంతి



భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్ 6 (వుదయం ప్రతినిధి )గిరిజన విద్యార్థినులు వికలాంగులు, ఆటో డ్రైవర్లు మరియు భద్రాద్రి జిల్లా యువసేన అధ్యక్షులతో చింతల చెరువు. ఎర్నెస్ట్మరియు గాంధీపథం ఆధ్వర్యంలో ఆదివారం పోస్ట్ ఆఫీస్ సెంటర్లోముందుగా శాంతి పావురాన్ని ఎగరవేసి తరువాత కేక్ కట్ చేసి అనంతరం మాట్లాడుతూ. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కుపద్మశ్రీ అవార్డు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నామన్నారు తరువాత
గాంధీపథం గెర్షము గారు మాట్లాడుతూ మెట్టమొదట తెలంగాణ1969 మూడు నుంచి ఉద్యమ నేత మన ప్రజా యుద్ధ నౌక గద్దరన్నఆటలతో పాటలతో ప్రజల్ని చైతన్య పరిచిన నేత మన తెలంగాణగద్దరన్న ఆశయాలు నెరవేర్చాలంటే పద్మశ్రీ అవార్డు ఇవ్వాలి లేనిపక్షం లో అమర్ రహే హర్షాని చేస్తాముఈ సమావేశం లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గద్దరన్న యూత్ప్రెసిడెంట్ చింతల చెరువు. ఏర్నష్ మరియు గాంధీపనం జిల్లా అధ్యక్షులుగెర్షోము, అల్లు. దీపు, నరేందర్ వడ్డి, జ్ఞానవినోదిని, %జ౧%. ఎలిజబెత్, %జ%. అనూష తదితరులు పాల్గొన్నారు.

# వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో పట్టు వస్త్రాల సమర్పణ...



కోరుట్ల ఏప్రిల్ 06 (వుదయం ప్రతినిధి) శ్రీరామనవమి సందర్భంగా కోరుట్ల పట్టణంలోని అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవానికి వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలు పూలు పండ్లను సమర్పించారు ఈ సందర్భంగా వాసవి వనిత క్లబ్ కోశాధికారి గుడిసె శివజ్యోతి మాట్లాడుతూ రామ నామ జపం చేసిన విన్న జన్మ ధన్యం అవుతుందని అలాంటిది రాములోరి కళ్యాణంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు ఈకార్యక్రమంలో వాసవి వనిత క్లబ్ కార్యదర్శి ముత్యపు మంజుల ఉపాధ్యక్షురాలు మోటూరి అర్పణ మంచాల రాధ డిస్టిక్ ఆఫీసర్ నీలి లక్ష్మి జోనల్ చైర్మన్ శ్రీపతి వాణి వనిత క్లబ్ సభ్యులు మంచాల పద్మ కొత్త శోభ ఉత్తూరి భాగ్య తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా పులివర్తి వినీల్ పుట్టినరోజు వేడుకలు.



యర్రావారిపాలెం, ఏప్రిల్ 06 (వుదయం ప్రతినిధి): మండలం లో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తినాని తనయుడు యువనాయకుడు పులివర్తివినీల్ జన్మదిన వేడుకలను మండల టిడిపి పార్టి అధ్యక్షులు దేశ్ రెడ్డి రఘునాథ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.బోడేవాండ్లపల్లి మిట్టమీద శివాలయం లో పూజా కార్యక్రమాలు నిర్వహించి యువనాయకుడు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని దేవుణ్ణి ప్రార్ధించారు. అనంతరం కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమం లో మండలం లో కూటమి నాయకులు కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# నీటి తొట్టెలు అమర్చి పుణ్యం కట్టుకోండి.

**- నీరు,మేత కోసం మూగ జీవాల పాట్లు.**



తిరుపతి జిల్లా ,చంద్రగిరి,ఏప్రిల్ 02 (వుదయం ప్రతినిధి): భాకరాపేట రంగంపేట ఘాట్ లో ఉన్న అటవీ ప్రాంత సమీపాల రోడ్లలో మూగజీవాలైన వానరాలు, ఆవులు మేత ,నీరు కోసం అలమటిస్తున్నాయి. తమ దాహార్తి తీర్చుకోవడానికి ఎదురుచూస్తూ తమ కడుపు ఎవరు నింపుతారా అన్నట్టు ఎదురుచూస్తున్నాయి. ఎండ తీవ్ర రూపం దాల్చడంతో మూగజీవాలకు అటవీ ప్రాంతంలో ఆహారం, నీరు లభించక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. వానరాలు సైతం తాగడానికి నీరు, తిండి అందిస్తారని రోడ్డుపై వెళ్ళే వాహనదారుల కు అడ్డుగా నిలుస్తున్నాయి. ఈ క్రమంలో ఓ వానరం తాగి పడేసిన బాటిల్ లోని నీరు తాగి కడుపు నింపుకుంది. దాతలు మంచి మనసుతో నీటి తొట్టెలను,అమర్చి మూగజీవాల నీటి దాహాన్ని తీర్చుతారని పలువురు వాహన చోధకులు కోరుతున్నారు.

# ఎస్ ఎల్ బి సి, సొరంగం లో కొనసాగుతున్న సహాయక చర్యలు.

**సహాయక సిబ్బందికి శ్రీరామనవమి శుభాకాంక్షలు,**
**ఎస్ ఎల్ బి సి, టన్నెల్ ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి.**



నాగర్ కర్నూల్ ఏప్రిల్ 06 (వుదయం ప్రతినిధి) జిల్లా లోని అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం దోమలపెంట గ్రామంలో గల ఎస్ ఎల్ బి సి టన్నెల్ ప్రమాద ప్రదేశంలో సహాయక చర్యలు నిరంతరం కొనసాగుతున్నట్లుటన్నెల్ ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి తెలిపారు.ఆదివారం ఎస్ ఎల్ బి సి, టన్నెల్ ఇన్లెట్ 1 ఆఫీస్ వద్ద సహాయక బృందాల ఉన్నతాధికారులతో కలిసి సహాయక చర్యలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సహాయక బృందాల ఉన్నతాధికారులకు పలు సూచనలు, సలహాలు ఇస్తూ రెట్టింపు సహాయక సిబ్బంది తో పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. శ్రీరామనవమి పండుగ సందర్భంగా సహాయక బృందాలకు శుభాకాంక్షలు తెలియజేశారు. కుటుంబాలతో జరుపుకోవాల్సిన పండుగలను సైతం లెక్కచేయకుండా సహాయక చర్యల్లో పాల్గొంటున్న సహాయక సిబ్బందినీ ప్రత్యేకంగా అభినందించారు .ఎస్ ఎల్ బి సి, సొరంగం లో కొనసాగుతున్న మట్టి తవ్వకాలు ప్రతి రోజూ 20 మీటర్ల మేర చేపడుతూ, స్టీలు భాగాలను కత్తిరిస్తూ టన్నెల్ బయటికి తరలిస్తున్నట్లు,నిరంతరాయంగా వస్తున్న ఊట నీటిని అత్యధిక సామర్థ్యం గల మోటార్ పంపుల ద్వారా బయటికి పంపింగ్ చేస్తున్నట్లు, వివరించారు. ప్రమాద ప్రదేశంలో జి ఎస్ ఐ నీటి పారుదల శాఖ అధికారులు నిరంతరం పరిశీలిస్తూ సహాయక బృందాలకు అవసరమైన సూచనలు సలహాలు అందజేస్తున్నారని, దక్షిణ మధ్య రైల్వే సహాయక సిబ్బంది నిరంతరం స్టీల్ను కత్తిరించే పనులు చేపడుతూ మట్టి తవ్వకాలకు అనుగుణంగా కన్వేయర్ బెల్ట్ ద్వారా మట్టి నీ బయటకు తరలిస్తున్నట్లు తెలియజేశారు. టన్నెల్ లోపల సహాయక చర్యల్లో పాల్గొంటున్న సహాయక సిబ్బందినీ , సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న ఉన్నతాధికారులను ,సహాయక సిబ్బందికి కావలసిన సౌకర్యాలను, సామాగ్రిని, పౌష్టికాహారాన్ని అందిస్తున్న సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.ఈ సమావేశంలో, ఆర్మీ అధికారులు, జేపీ కంపెనీ సీనియర్ ప్రాజెక్టు ఇంజనీర్ సంజయ్ కుమార్ సింగ్, సింగరేణి మైన్స్ రిస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, ఎస్ డి ఆర్ ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, హైడ్రా అధికారి దక్షిణ మధ్య రైల్వే అధికారి రవీంద్రనాథ్, తదితరులు పాల్గొన్నారు.

**రాష్ట మంత్రి నాదెండ్ల మనోహర్ ను సత్కరించిన ఉమ్మడి చిత్తూరుజిల్లా జనసేన కార్యదర్శి. కలప రవి.**



యర్రావారిపాలెం, ఏప్రిల్ 06, (వుదయం ప్రతినిధి):తిరుమలకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కు మండలం లోని వి ఆర్ అగ్రహారం పంచాయతీకి చెందిన జనసేన చిత్తూరు ఉమ్మడి జిల్లా కార్యదర్శి కలప రవి మంత్రి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి దుశ్యాలవాతో సత్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రజలకు దగ్గరై వారి అవసరాలు గుర్తించి మన అందరి తరుపున సేవలందించి ప్రజాభివృద్ధికి తోడ్పడాలని మంత్రి సూచించినట్టు కలప రవి, తిరుపతి రూరల్ మండల జనసేన అధ్యక్షులు, వెంకట్ రాయల్, ప్రతాప్ లు తెలిపారు.

# చక్కని ఆరోగ్యం

## టమాటాలతో ఈ సైడ్ ఎఫెక్ట్స్ గురించి విన్నారా?



హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): టమాట లేనిదే దాదాపు చాలా కూరలను పూర్తి చేయలేం. టమాట వేస్తేనే కూర, పప్పు, సాంబారు, చారులో రుచి వస్తుంది. దోర ఎర్రని టమాట అంటే ఇష్టం లేనివాళ్లు బహుశా అరుదు అని చెప్పాలి. మరి టమాట తిన్నా కొన్ని సైడ్ ఎఫెక్ట్స్ ఉన్నాయన్న సంగతిని తెలుసుకోవాలి. అవేమిటో చూద్దాం...టమాటల శాస్త్రీయ నామ సోలానమ్ లైకోపెర్సికమ్. ఇది సోలనేసియా వృక్ష కుటుంబానికి చెందిన మొక్క. టమాటలు మధ్య, దక్షిణ అమెరికాలో పుట్టింది. మెక్సికోలో దీన్ని తొలుత ఉపయోగించారు. క్రమేణా ఇది ప్రపంచమంతటా వ్యాప్తి చెందింది. ఇవాళ టమాటను పచ్చిగా, ఉడకబెట్టి తినడమే కాదు.. వివిధ వంటకాల్లో, సాసులు, డ్రింకులు, సలాడ్లలో రూపంలో భాగం చేసుకుంటున్న సంగతి అందరికీ తెలిసిందే. మామూలుగా టమాట తినడం మంచిదే. కానీ కొందరిలో ఇవి సమస్యలను తెచ్చిపెట్టగలదు. అసిడిటీ, కండరాల నొప్పి, అస్థిరత్వం లాంటి సైడ్ ఎఫెక్ట్స్ దరిచేరే అవకాశం ఉంది. టమాట ఆకులు కూడా చాలా ప్రమాదకరం. పెద్ద మొత్తంలో టమాట తీసుకుంటే వాంతులు, విరేచనాలు, తలనొప్పి వచ్చే అవకాశం ఉంది. ప్రధానంగా టమాటలో ఉండే లైకోపీన్ అనే పదార్థం మూలాన సైడ్ ఎఫెక్ట్స్ వచ్చే ప్రమాదముంది. అయితే ఆశ్చర్యంగా ఈ లైకోపీన్ వల్ల లాభాలూ ఉన్నాయి. చాలా సందర్భాల్లో లైకోపీన్ చాలా సురక్షితమైనది. కానీ గర్భవతులుగా ఉన్నవారికి లైకోపీన్ సప్లిమెంట్లు అస్సలు ఇవ్వకూడదు. లైకోపీన్ వల్ల ప్రోస్ట్రేట్ క్యాన్సర్ వచ్చే ప్రమాదముంది. ఉదర అల్సర్లు లేదా ఉదర సమస్యలున్నవారికి లైకోపీన్‌తో సమస్య జటిలం కావచ్చు. అందుకే వీరు టమాటలను తగ్గించి తీసుకోవాలి. ఇక లైకోపీన్ బీపీ తగ్గిస్తుంది. లో బీపీ ఉన్న వారు టమాటలకు దూరంగా ఉండాలి. బ్లీడింగ్ డిజార్డర్లు ఉంటే దాన్ని మరింత ఎక్కువ చేస్తుంది. ఇక ఇతర సైడ్ ఎఫెక్ట్స్‌లో భాగంగా ఛాతీ నొప్పి, చర్మం కింద కొవ్వు పేరుకుపోవడం, అజీర్తి, ఎర్ర మచ్చలు ఏర్పడటం లాంటివి ఉంటాయి. క్యాన్సర్ చికిత్స తీసుకునేవారు టమాటలకు దూరంగా ఉండటమే మేలు. 1. యాసిడిటీ లేదా వేడిటమాటలు అధిక యాసిడిటీని కలిగి ఉంటాయి. దీని వల్ల వేడి కలగవచ్చు. టమాటల్లో మాలిక్, సిట్రిక్ యాసిడ్లు ఉండటం వల్ల అధిక మొత్తంలో గ్యాస్ట్రిక్ ఆమ్లం ఏర్పడవచ్చు. ఇది ఎక్కువ అయితే కడుపులో మంటలా అనిపిస్తుంటుంది. పచ్చి టమాటలు తిన్నవారికి ఇలా అవ్వడం చూడవచ్చు. ఇక టమాటలను ఉడకబెట్టినా పెద్దగా ఉపయోగం ఉండదు. టమాటలు ఉదర సంబంధ వ్యాధులను ప్రేరేపించగలవు అని రుజువైంది. మేరీల్యాండ్ మెడికల్ సెంటర్ అనే విశ్వవిద్యాలయం వారు టమాటలపై చేసిన పరిశోధనలో భాగంగా ఈ విషయం రుజువైంది. 2. అలర్జీలు, ఇన్ఫెక్షన్లుటమాటలతో అలర్జీ ఉన్న వ్యక్తులకు ఆ ప్రభావం వెంటనే కనిపిస్తుంది. వాటిలో స్కిన్ ర్యాషెస్, ఎక్జీమా, దగ్గు, ముక్కు దిబ్బడ, గొంతులో గరగర, మొహం ఉబ్బడం, నాలుక, నోరు వాచినట్టు అవ్వడం లాంటి సాధారణం. టమాటల్లో హిస్టమైన్ అనే పదార్థం ఉంటుంది. ఇదే అలర్జీలకు దారితీస్తుందని పోలాండ్‌లో జరిగిన ఓ పరిశోధనలో తేలింది. టమాటలు చర్మ సంబంధ అలర్జీలను కూడా కలిగిస్తుంది. పెదాలు కూడా తడారిపోయినట్టుగా అనిపిస్తుంది. కొందరికి కళ్ల చుట్టు ఎర్రటి వలయాలు ఏర్పడవచ్చు. అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెల్త్ అండ్ హ్యూమన్ సర్వీసెస్ వాళ్లు ప్రచురించిన నివేదిక ఆధారంగా టమాటలు తిన్నవారికి కిడ్నీ సమస్యలు వచ్చే ప్రమాదముందని తేల్చారు. టమాటల్లో అధిక మోతాదులో పొటాషియం ఉంటుంది. తీవ్రమైన కిడ్నీ సమస్యలున్నవారు టమాటలను తగ్గించి తీసుకోవడం మేలు. టమాటలను సాస్ రూపంలోనూ తీసుకోవడం తగ్గించాలని చెబుతారు. టమాట సాస్ లలో అధిక మొత్తంలో ఆక్సలేట్ అనే పదార్థం ఉంటుంది. ఇది కిడ్నీ సమస్యలను మరింత జటిలం చేయవచ్చు. 4. బొవెల్ సింద్రోమ్‌టమాటలపైన ఉండే చర్మం, వాటి విత్తనాలంటే చిరాకుగా అనిపిస్తుంది. ఇవే చిరాకు తెప్పించే బొవెల్ సింద్రోమ్‌కు కారణం కావచ్చు. పెద్ద పేగు, చిన్నపేగు సమస్యలకు కూడా టమాటలు కారణం కావచ్చు. 5. డయేరియాటమాటలంటే పడని వ్యక్తుల్లో డయారియా సమస్యలు ఏర్పడవచ్చు. లాంగ్‌వుడ్ విశ్వవిద్యాలయం వారు ప్రచురించిన నివేదికలో టమాటలు జిగటుగా, ఆమ్లాలు ఎక్కువగా ఉంటాయని తేల్చారు. డయేరియాతో బాధపడేవారు వీటిని తినకపోవడమే మంచిదని అంటారు. ఇక యూనివర్సిటీ ఆఫ్ మిన్నెసోటావారు టమాటల్లో సాల్మొనెల్లా అనే సూక్ష్మక్రిములు పెరిగేందుకు అవకాశం ఎక్కువని ఇదే డయేరియాకు దారితీయవచ్చని తేల్చారు. 6. అధిక సోడియంతక్కువ మోతాదులో ఉన్న టమాట సాస్‌లను ఎంచుకోమని నిపుణులు సూచిస్తారు. సాధారణంగా టమాట సాస్‌లలో ఎక్కువ మొత్తంలో సోడియం కలుపుతారు. ఒక కప్పు టమాట సాస్‌లో 700 నుంచి 1260 మి.గ్రా. సోడియం ఉంటుంది. ఇక క్యాన్డ్ టమాటల్లో 220 మి.గ్రా. సోడియం ఉంటుంది. 7. లైకోపీనో డెర్మియాఅన్ని రకాల టమాటల్లో లైకోపీన్ ఉంటుందన్న సంగతి తెలిసిందే. అధిక మొత్తంలో లైకోపీన్ తీసుకుంటే లైకోపీనో డెర్మియా సమస్య ఏర్పడవచ్చు. దీని వల్ల చర్మం డీప్ ఆరెంజ్ రంగులోకి మారుతుంది. ఇది పెద్ద ఆరోగ్య సమస్య కాదుగానీ చూసేందుకు మాత్రం బాగుండదు. అయితే ఈ సమస్య నుంచి సులువుగానే కోలుకోవచ్చు. టమాటలను తినడం తగ్గించాలంతే. 8. మూత్ర సమస్యలుఆమ్లాలు అధికంగా ఉండే టమాటలు తినడం వల్ల మూత్రనాళాల్లో చిరాకు కలిగి మూత్ర సమస్యలు ఏర్పడవచ్చు. కొన్ని సార్లు సిస్టైటిస్ అనే సమస్య ఏర్పడవచ్చు. ఇది మూత్రనాళంలో మంట పుట్టిస్తుంది. 9. ఒళ్లు నొప్పులుశరీరంలోని రోగనిరోధక వ్యవస్థ టమాటల్లోని ప్రోటీన్లతో రియాక్టయితే హిస్టమైన్ అనే కంపౌండ్ విడుదలవుతుంది. ఇది బాడీలో స్వెల్లింగ్, జాయింట్ పెయిన్స్ తీసుకురాగలదు. టమాటల్లో సోలనైన్ అనే పదార్థం ఉంటుంది. ఇది క్యాల్షియంను పెంచి అవయవాల్లో ఇన్‌ఫ్లమేషన్ కలిగిస్తుంది. టమాటలను తింటే యూరిక్ యాసిడ్ లెవల్స్ పెరుగుతాయి. కొందరిలో ఆర్థరైటిస్ సమస్యలను కూడా తెచ్చిపెట్టగలదు. టమాటలంటే పడనివారు అవి తీసుకుంటే శ్వాస సమస్యలను ఎదుర్కొనవచ్చు. అమెరికాలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ వారు టమాటలను తిన్న కొందరికి అలర్జీలు, శ్వాస సమస్యలు వచ్చినట్టు గుర్తించారు. 11. మైగ్రేన్‌టమాటలు మైగ్రేన్ తలనొప్పిని తీసుకురాగవు అని తేల్చారు. నిపుణుల ప్రకారం డైట్ లో కొన్ని మార్పులు చేసుకుంటే చాలు 40శాతం మేర మైగ్రేన్ నుంచి తప్పించుకోవచ్చంటారు. ఇరాన్‌లో జరిగిన పరిశోధన ప్రకారం టమాటలు మైగ్రేన్ తలనొప్పి మరింత పెంచే అవకాశం ఉందని తేల్చారు. 12. తీవ్రమైన ఉదర సమస్యలుటమాటల్లో అధిక మొత్తంలో ఆమ్లాలు ఉన్న కారణంగా అవి తింటే కడుపు అప్‌సెట్ అవొచ్చు. వేడి కలగవచ్చు. దీని వల్ల తీవ్రమైన ఉదర సమస్యలు ఏర్పడవచ్చు. పైన పేర్కొన్న వివిధ అంశాల ద్వారా టమాటలను అధిక మోతాదులో తీసుకోకుండా జాగ్రత్త పడాలి. అంతేకాదు టమాటలంటే అలర్జీ ఉన్నవారు మిగతావారి కంటే మరింత అప్రమత్తంగా ఉండాలి. గర్భవతులు, పాలిచ్చే తల్లులు జాగ్రత్త...మామూలుగా అయితే టమాటలు గర్భవతులకు, పాలిచ్చే తల్లులకు మంచిదే. అయితే ఎక్కువ మోతాదులో తింటే కష్టమే అంటారు డాక్టర్లు. లైకోపీన్‌ను సప్లిమెంట్ల రూపంలో తీసుకోకపోవడమే మంచిది. ఇక టమాట సాస్‌ను వీలైనంత మేరకు దూరంగా పెట్టడమే మంచిది. ముఖ్యంగా పాలిచ్చే తల్లులు సాస్ అధికంగా సేవిస్తే బిడ్డలకు అసౌకర్యంగా ఉంటుంది.

## భోజనం చేసాక సోంపు ఎందుకు తినాలంటే..



హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): భోజనం చేసాక ఒక టీస్పూన్ మోతాదులో సోంపును తింటే ఎన్నో లాభాలు కలుగుతాయి. సోంపు తినడం వల్ల జీర్ణ సమస్యలు పోయి గ్యాస్, అసిడిటీ, అజీర్ణం ఉండవు. సోంపుతో అధిక బరువు సమస్య తొలగిపోతుంది. నోటిలో ఉండే బాక్టీరియా, ఇతర క్రిములు నశించి నోరు తాజాగా మారుతుంది. సోంపులో ఉండే ఐరన్, కాల్షియం, పొటాషియం, సెలీనియం, మెగ్నిషయంలు యాంటీ ఆక్సిడెంట్ గుణాలను కలిగి ఉంటాయి. సోంపు గింజలు బీపీని నియంత్రిస్తాయి. గుండె సంబంధిత సమస్యలు రాకుండా చూస్తాయి.

## షుగర్ ఉన్నవారు మామిడి పండ్లు తినవచ్చు

హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): వేసవి సీజన్‌లో మామిడి పండు తినడం చాలా మంచిది. వాటి ద్వారా ఎన్నో పోషకాలు అంది శరీరానికి శక్తి లభిస్తుంది. అయితే డయాబెటిస్ ఉన్న వారు మామిడి పండ్లను తినవచ్చా, తినరాదా? మధుమేహం ఉన్నవారు మామిడి పండ్లను తినవచ్చు. ఉదయం, మధ్యాహ్నం, రాత్రి భోజనం చేసిన వెంటనే కాకుండా ఆయా విరామాల నడుమ మామిడి పండ్లను తినవచ్చు. దీంతో షుగర్ లెవల్స్ పెరగకుండా ఉంటాయి.

మధుమేహం ఉన్న వారు నిర్భయంగా మామిడి పండ్లను తినవచ్చు.

## రోజూ బ్రేక్ ఫాస్ట్ తీసుకుంటే రెండు లాభాలేమిటో తెలుసా?

హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): రోజూ ఉదయం బ్రేక్‌ఫాస్ట్ తీసుకునే వారు స్లిమ్‌గా ఉండటంతో పాటు మున్ముందు బరువు పెరగకుండా ఉంటారని తాజా అధ్యయనం వెల్లడించింది. కేలరీలను తగ్గించుకునేందుకు, నాజూకుగా ఉండేందుకు పలువురు అల్పాహారం తీసుకోవడాన్ని విస్మరిస్తుంటారని, ఇది సరైంది కాదని మయో క్లినిక్ నిర్వహించిన అధ్యయనం పేర్కొంది. ఉదయాన్నే బ్రేక్‌ఫాస్ట్ తీసుకునే 350 మందిని పరిశీలించగా వారి నడుము భాగం సాధారణంగా ఉన్నట్టు గుర్తించామని, పదేళ్ల తర్వాత బ్రేక్‌ఫాస్ట్ తీసుకోనివారు ఎనిమిది పౌండ్లు పెరిగారని తెలిపింది.



## చింతకాయ చికెన్ తయారీ...



హైదరాబాద్ , (ఎ.ఎం.ఎస్): కావలసినవి: చికెన్– అరకిలో, టొమాటో– ఒకటి,ఉల్లిపాయ– ఒకటి, పచ్చిమిర్చి –ఎనిమిది, పచ్చిచింతకాయ గుజ్జు– ఐదు టేబుల్‌స్పూన్లు, అల్లంవెల్లుల్లి పేస్టు– రెండు టేబుల్‌స్పూన్లు, పసుపు, లవంగాల పొడి– ఒక్కొక్కటి పావు టీస్పూను చొప్పున, కారం– అరటేబుల్‌స్పూను, ఉప్పు–తగినంత, నూనె– తగినంత, కొత్తిమీర– సరిపడా.తయారీవిధానం: పాన్‌లో నూనె వేడిచేయాలి. అందులో పచ్చిమిర్చి, ఉల్లిపాయముక్కలు వేసి బంగారు రంగు వచ్చేవరకూ వేగించాలి. తర్వాత అందులో అల్లంవెల్లుల్లి పేస్టు వేసి పచ్చివాసన పోయే వరకూ వేగించాలి. సన్నగా తరిగిన టొమాటో ముక్కలు, పచ్చిచింతకాయ గుజ్జు ఈ మిశ్రమంలో వేసి ఒక కప్పు నీళ్లు కూడా పోయాలి. తర్వాత చికెన్ ముక్కలు వేసి బాగా కలిపి, కూరలోని నీళ్లు ఆవిరయ్యేంతవరకూ సన్నని మంటపై ఉడికించాలి. కూర రంగు మారేవరకు స్టవ్ మీద ఉంచాలి. తర్వాత సన్నగా తరిగిన కొత్తిమీరను చల్లాలి. వేడి వేడి అన్నంతో ఈ కూరను తింటే ఎంతో బాగుంటుంది.

## కలబంద వేర్లను పొడి చేసుకుని తీసుకుంటే శృంగారంలో తేలిపోవొచ్చు



హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): కలబంద ద్వారా లైంగిక సామర్థ్యాన్ని పెంచుకోవొచ్చు. మగవారు ఎక్కువ సేపు సెక్స్ లో పాల్గొనేందుకు ఇది చాలా ఉపయోగపడుతుంది. చాలామంది కొన్ని క్షణాల్లోనే సెక్స్ లో ఔటైపోతుంటారు. చాలామంది కొన్ని క్షణాల్లోనే సెక్స్ లో ఔటైపోతుంటారు. అలాంటి వారికి కలబంద జ్యూస్ బాగా ఉపయోగపడుతుంది. ఇక కలబంద గతంలో అస్సలు ఎవరూ పట్టించుకునే వారు. కొందరు దాన్ని ఒక పిచ్చి మొక్కలాగా చూసేవారు. మరికొందరు దాన్ని విషతుల్యమైన మొక్కగా భావించేవారు. రానురాను దాని వల్ల వచ్చే ప్రయోజనాలు తెలుసుకున్న జనాలు కలబందను ఉపయోగించడం ప్రారంభించారు.. అయితే అందరూ తాగుతున్నారని మనం కూడా ఆ జ్యూస్ తాగుతుంటాం. కానీ దాని ద్వారా ఎలాంటి లాభాలు వస్తాయనే విషయం ఎవ్వరికీ తెలియదు. కలబందలో అనేక ఔషధగుణాలున్నాయి. కలబందలో 99.3 శాతం నీరుతో పాటు ఏ, బీ, విటమిన్లు, ఎంజైములు, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. రోగ నిరోధక శక్తిని పెంచుతుందికలబందలోని ఎంజైమ్స్ ఒళ్లు నొప్పులను తగ్గించడానికి బాగా ఉపయోగపడతాయి. కలబందను జ్యూస్ జీర్ణశక్తిని పెంపొందిస్తుంది. గుండె, హెపటైటీస్, కిడ్నీ సమస్యలను నివారిస్తుంది. లైంగిక పటుత్వాన్ని, రోగ నిరోధక శక్తిని పెంచి మధుమేహాన్ని నివారిస్తుంది. కలబంద జ్యూస్ ద్వారా కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం కలుగుతుంది. ఇలా ఎన్నో రకాల ఔషధ గుణాలున్న కలబంద గురించి మరింత తెలుసుకుందాం. మలినాలను తొలగించుకోవచ్చుకలబంద రసాన్ని తాగడం వల్ల శరీరంలోని మలినాలను కూడా తొలగించుకోవచ్చు. శరీరంలో ఉండే విష పదార్థాలు మొత్తం అలోవెరా జ్యూస్ తాగితే బయటికి వెళ్లిపోతాయి. అలాగే అలోవెరా జెల్‌ను రోజూ తీసుకుంటే బరువు తగ్గుతారు. యంగ్ గా కనిపిస్తారువయస్సు పెరిగినా కూడా నిత్య యవ్వనంగా కనిపించాలంటే అలోవెరా జ్యూస్ ను తాగాలి. దీనివల్ల ఎప్పుడూ యంగ్ గానే కనిపిస్తారు. అలోవెరాను తీసుకోవడం ద్వారా చర్మం మృదువుగా, కాంతివంతంగా తయారవుతుంది. జీర్ణాశయ సమస్యలు కలిగి ఉన్న వారు కలబంద రసం తీసుకోవటం వలన ప్రోటీన్ గ్రహించే ప్రక్రియ అధికమై పేగు కదలికలు మెరుగుపడతాయి. జీర్ణ వ్యవస్థలో ఉన్న వివిధ రకాల బ్యాక్టీరియా, హానికర కారకాలను కలబంద బయటకి పంపి వేస్తుంది. జీర్ణ సమస్యలను తగ్గించటమే కాకుండా గుండెమంటలను కూడా తగ్గించేస్తుంది. ఫ్రీ–రాడికల్స్ ను తరిమికొట్టవచ్చుకలబంద రసంలో యాంటీ–ఆక్సిడెంట్ లు అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలో చేరే హానికర కారకాలకు వ్యతిరేకంగా పని చేస్తాయి. ఫ్రీ–రాడికల్స్ అస్థిరమైనవి కావున జీవక్రియలో దుష్ప్రభావాలను చూపటం, వయసు మీరిన వారిలా కనపడేలా చేయడం చేస్తాయి. క్రమంగా కలబంద రసం తాగితే ఫ్రీ–రాడికల్స్ ను తరిమికొట్టి శరీర రోగనిరోధక వ్యవస్థను పెంచుకోవొచ్చు. ఎర్ర రక్త కణాల సామర్థ్యం అధికంకలబంద రసంలో రక్త పీడనాన్ని నియంత్రించే కారకాలు ఉండటం వలన, రక్త ప్రసరణ, ఆక్సిజన్ సరఫరా చేసే సామర్థ్యం పెరుగుతుంది. శరీరంలో కొవ్వు పదార్థాల స్థాయిలను కూడా తగ్గించుకోవొచ్చు. అలాగే ఎర్ర రక్త కణాల విస్తరణ సామర్థ్యం కూడా అధికం అవుతుంది. నోటి సమస్యలను కూడా తగ్గిస్తుందికలబంద రసం చిగుళ్లు, నోటిలో కలిగే సమస్యలను కూడా తగ్గిస్తుంది. ఈ రసంలో యాంటీ–మైక్రోబియల్, యాంటీ–బ్యాక్టీరియల్ గుణాలుంటాయి.

అలాగే విటమిన్స్, మినరల్స్ కూడా అధికంగా ఉంటాయి. నోటి అల్సర్, చిగుళ్లు నుంచి రక్తస్రావం జరిగినపుడు శుభ్రమైన కలబంద రసం వాడితే చాలు. పోషకాలను పొందవచ్చుమన శరీరంలో ప్రోటీన్ల నిర్మాణానికి 20 రకాల అమైనో ఆసిడ్స్ అవసరం. అయితే శరీరానికి కావాల్సని 8 రకాల అమెనో ఆసిడ్స్ మన శరీరంలో ఉత్పత్తి కావు. ఇలాంటి అమైనో ఆసిడ్స్ కలబంద రసం నుంచి మనం పొందవచ్చు. అలాగే శరీరానికి కావాల్సిన అన్ని రకాల పోషకాలను కలబంద రసం నుంచి మనం పొందవచ్చు.

## ప్రెగ్నన్సీలో స్కిన్ డార్కెనింగ్ సమస్య సాధారణమేనా?

హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): ప్రెగ్నన్సీ అనేది కచ్చితంగా కేక్ వాక్ మాత్రం కానే కాదు. ఇది ఒక రోలర్ కోస్టార్ రైడ్ వంటిది. ఈ సమయంలో ఎమోషనల్ అప్స్ అండ్ డౌన్స్ ఎన్నో ఎదురవుతాయి. ప్రెగ్నన్సీ వలన హార్మోన్ల మార్పులు ఏర్పడతాయి. ఇవి మీ శరీరంలో అనేక మార్పులను తీసుకువస్తాయి. కొన్ని మార్పులు మీకు తెలిసినవై ఉంటే మరి కొన్ని మీకు కనీసం ఊహకు అందనివి. కొన్ని ప్రెగ్నన్సీ లక్షణాలు మిమ్మల్ని ఇబ్బంది పెట్టకపోవచ్చు. అయితే, కొన్ని లక్షణాలు బయటికి కనిపిస్తాయి కాబట్టి మిమ్మల్ని ఇబ్బందులకు గురిచేయవచ్చు. పొట్ట పెరగడం వంటి లక్షణాలు యిట్టే అందరికీ తెలుస్తాయి. కొందరిలో స్కిన్ డార్కెనింగ్ సమస్య కూడా ఎదురవుతుంది. బ్లాచెస్, ప్యాచెస్ అలాగే లైన్స్ ఏర్పడటం వంటివి ప్రెగ్నన్సీ వలన చర్మంపై కనబడే కొన్ని లక్షణాలు.? ముఖంపై కనిపించే డార్క్ ప్యాచెస్ ని 'క్లాస్మా' అనంటారు. వీటిని కొన్ని సార్లు 'మాస్క్ ఆఫ్ ప్రెగ్నెన్సీ' అని పిలుస్తారు. ఇవి డెలివరీ అయిన రెండు మూడు నెలల తరువాత వాటంతటవే తగ్గిపోతాయి.? నిపుల్స్ ఇంతకు ముందు కంటే డార్క్ గా మారతాయి. అలాగే, సెన్సిటివ్ గా కూడా మారతాయి. నిజానికి, నిపుల్స్ సెన్సిటివిటీ అనేది ప్రెగ్నెన్సీని గుర్తించేందుకు ముఖ్య లక్షణంగా వ్యవహరిస్తుంది. హోమ్ ప్రెగ్నెన్సీ టెస్ట్ కంటే ముందే ఈ లక్షణాన్ని గుర్తించడం ద్వారా ప్రెగ్నెన్సీ ని గుర్తించవచ్చు.? వెజీనల్ ప్రాంతం చుట్టూ డార్క్ ప్యాచెస్ అనేవి కనిపించడం సహజం. అప్పర్ లెగ్స్ తో పాటు అండర్ ఆర్మ్స్ కూడా రంగు కోల్పోతాయి.? అరచేతులు, అరికాళ్ళు రెడ్డిష్ గా మారతాయి.? ఫ్రెకిల్స్ తో పాటు పుట్టుమచ్చలు, ప్రత్యేకించి ముఖంపై నుండేవి ఇంతకు ముందు సరిగ్గా కనపడనివి ఇప్పుడు మరింత డార్క్ గా మారి స్పష్టంగా కనిపిస్తాయి? మీ బెల్లీని బాగా గమనిస్తే ప్రెగ్నెన్సీ నెలలు నిండే కొద్దీ బెల్లీకి మధ్యలో ఒక నల్లటి లైన్ ని గమనించవచ్చు. దానిని 'లీనియా నిగ్రా' అనంటారు. ఇది డెలివరీ తరువాత మూడు లేదా నాలుగు నెలలకు ఫేడ్ అయిపోతుంది.? డార్కర్ స్కిన్ టోన్ కలిగిన వారు ఫెయిర్ స్కిన్ కలిగిన వారి కంటే చర్మంలో కలిగిన మార్పులను సులభంగా గుర్తించగలుగుతారు. ఈ కింద చెప్పిన కొన్ని చిట్కాలను పాటిస్తే ప్రెగ్నన్సీ సమయంలో తలెత్తే పిగ్మెంటేషన్ సమస్యలను సులభంగా డీల్ చేయవచ్చు.? ఎండలో బయటికి వెళ్ళేటప్పుడు టోపీని ధరించండి. అలాగే, ఎక్కువ ఎస్ పీ ఎఫ్ కంటెంట్ కలిగిన నాణ్యత కలిగిన సన్ స్క్రీన్ ను అప్లై చేసుకోవడం మరచిపోకండి.? ఫుల్ స్లీవ్స్ కల్గిన దుస్తులను ధరించండి. ఎండనుంచి చర్మాన్ని రక్షించుకుంటే స్కిన్ డిస్కలరేషన్ సమస్య చాలామటుకు తగ్గుతుంది.? సూర్యుని హానికర కిరణాలూ శరీరంపై పడకుండా జాగ్రత్తపడండి.

ముఖ్యంగా మధ్యాహ్నం మరింత జాగ్రత్తగా ఉండాలి. ఒకవేళ, ఎండలో బయటికి వెళ్లాల్సి వస్తే మీ స్కిన్ ను వస్త్రంతో పూర్తిగా కవర్ అయ్యేలా కప్పుకోవడం మంచిది.? ప్రెగ్నన్సీ సమయంలో మీరు క్లొస్మా బారిన పడ్డారని మీ వైద్యులు నిర్ధారించినప్పుడు మీరు కచ్చితంగా సన్ స్క్రీన్ ను రోజూ ఉపయోగించవలసి రావచ్చు. ఎండలో బయటికి వెళ్లినా లేదా వెళ్లకపోయినా మీరు సన్ స్క్రీన్ ను రోజూ ఉపయోగించాలి. కిటికీలు అలాగే తలుపుల ద్వారా సన్ రేస్ ఇంట్లోకి చొరబడే అవకాశం ఉంది కాబట్టి మీ చర్మాన్ని రక్షించుకోవాలి.? కొంతమంది మహిళలు ఈ సమస్యను ఎదుర్కోవడానికి హెర్బల్ సొల్యూషన్స్ ను వాడమని లో ఇస్తారు. అందులో భాగంగా కొన్ని ఆయిల్స్ ను ఉపయోగించవచ్చు. అలాగే, వీటిని ప్రెగ్నెన్సీ పన్నెండవ వారం లోకి ప్రవేశించడాని కంటే ముందు ఆపేయడం మంచిది. ఈ ఆయిల్స్ ను లేదా క్రీమ్స్ ను వాడే ముందు వైద్యుల సూచనలు పొందటం మంచిది. తద్వారా, గర్భంలోని శిశువుకు ఏ విధమైన హానీ కలగకుండా కాపాడుకోవచ్చు.? కొంతమంది వైద్యులు ఫోలిక్

# సినిమా




## వారియర్ లుక్‌లో రష్మిక.. పాటతో ఆకట్టుకున్న విజయ్ దేవరకొండ!

నేషనల్ క్రష్ రష్మిక మందన్నా టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా “ది గర్ల్ ఫ్రెండ్”. ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, మాస్ మూవీ మేకర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. బ్యూటిఫుల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహిస్తున్నారు. ఈ రోజు(ఏప్రిల్ 5)రష్మిక బర్త్ డే సందర్భంగా “ది గర్ల్ ఫ్రెండ్” సినిమా నుంచి విశెస్ చెబుతూ కొత్త పోస్టర్, టీజర్ సాంగ్ ‘రేయి లోలోతుల’ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో రష్మిక వారియర్ లుక్ లో గన్, కత్తితో పవర్ ఫుల్ గా కనిపిస్తోంది. ‘రేయి లోలోతుల’ పాటను మ్యూజిక్ డైరెక్టర్ హేషమ్ అబ్దుల్ వాహబ్ బ్యూటిఫుల్ గా కంపోజ్ చేయగా, రాకేందు మౌళి క్యాచీ లిరిక్స్ అందించారు. విజయ్ దేవరకొండ, హేషమ్ అబ్దుల్ వాహబ్, చిన్మయి శ్రీపాద ఆకట్టుకునేలా పాడారు. ఈ పాటలో వచ్చే పోయెమ్ ను డైరెక్టర్ రాహుల్ రవీంద్రన్ రాశారు. ‘రేయి లోలోతుల’ పాట ఎలా ఉందో చూస్తే – ‘రేయి లోలోతుల సితార, జాబిలి జాతర, కన్నులలో వెన్నెలలే కురిసే, మదిమోసే తలవాకిట తడిసే, యెద జారెనే మనసు ఊగెనే, చెలి చెంతలో జగమాగెనే, యెద జారెనే మనసా..’ అంటూ మంచి లవ్ ఫీల్ తో సాగుతుందీ పాట. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాల్లో ఉన్న “ది గర్ల్ ఫ్రెండ్” సినిమా త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.

## క్లీవేజ్ షోతో కళ్ళు చెదరగొడుతున్న దివ్య భారతి



## జూనియర్ ఎన్టీఆర్ నా ఫేవరెట్.. కానీ ఆ విషయంలో భయంగా ఉంది



జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ ‘డ్రాగన్’ సినిమాతో బిజీగా ఉన్నాడు. అటు బాలీవుడ్‌లో హృతిక్ రోషన్ ‘వార్ 2’ మూవీ లోనూ భాగమయ్యాడు. ఈ సినిమా ఆగస్టు 14న విడుదల కానుంది. జార్జియాలో జరిగిన వార్ 2 ఈవెంట్‌లో హృతిక్ ఆసక్తికర విషయాలు వెల్లడించాడు. హృతిక్ మాట్లాడుతూ.. వార్ సినిమా సీక్వెల్ ఎలా ఉంటుందోనని చాలా భయపడ్డాను. కానీ ఇప్పుడీ సినిమా చూస్తుంటే గర్వంగా ఉంది. మొదటి భాగం కంటే కూడా ఇదే మరింత బాగుంటుంది. జూనియర్ ఎన్టీఆర్ నా ఫేవరెట్ కోస్టార్. తను అద్భుతమైన వ్యక్తి, చాలా తెలివైనవాడు. ఒక పాట మినహా మిగతా షూటింగ్ అంతా పూర్తయింది. ఆ పాటలో ఎన్టీఆర్‌తో కలిసి డ్యాన్స్ చేయాలంటే కాస్త భయంగా ఉంది. తను ఎలాగైనా చేయగలడు. నేను కూడా బాగా డ్యాన్స్ చేస్తానని అనుకుంటున్నాను. మీరు మా సినిమాను తప్పక ఆదరించాలి అని చెప్పుకొచ్చాడు. వార్ 2 విషయానికి వస్తే.. అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించిన ఈ సినిమాను యశ్ రాజ్ ఫిలింస్ బ్యానర్‌పై నిర్మించారు. ఈ మూవీతో తారక్ బాలీవుడ్‌లో ఎంట్రీ ఇవ్వనున్నాడు. హృతిక్ రోషన్ నెక్ట్స్ ‘క్రిష్ 4’ సినిమా చేయనున్నాడు. ఈ చిత్రంతో అతడు దర్శకుడిగా మారనున్నాడు. ‘25 ఏళ్ల క్రితం నిన్ను నటుడిగా ప్రవేశపెట్టాను.. మళ్లీ పాతికేళ్ల తర్వాత నిన్ను దర్శకుడిగా పరిచయం చేస్తుండటం సంతోషంగా ఉంది’ అని హృతిక్ తండ్రి రాకేశ్ ఇటీవల సోషల్ మీడియా పోస్ట్‌లో వెల్లడించాడు.




## శ్రీలీలని అచ్చం నా పెళ్లంలాగే ఉన్నావన్న నెటిజన్..

### క్రేజీ రియాక్షన్ ఇచ్చిన ముద్దుగుమ్మ

ప్రస్తుతం టాలీవుడ్ స్టార్ హీరోయిన్స్‌లో ఒకరిగా ఉన్న అందాల ముద్దుగుమ్మ శ్రీలీల. తెలుగులో శ్రీలీలకి మంచి అవకాశాలు వచ్చిన వాటిని ఎందుకో వినియోగించుకోలేకపోయింది. తాను చేసిన ప్రాజెక్ట్‌లు ఒక్కొక్కటిగా గాడి తప్పాయి. ఇటీవల వచ్చిన రాబిన్ హుడ్ చిత్రం కూడా శ్రీలీలకి కలిసి రాలేదు. బాలీవుడ్ ఎంట్రీతో ఇప్పుడు నేషనల్ లెవెల్‌లో హాట్ టాపిక్‌గా మారింది. యంగ్ హీరో కార్తీక్ ఆర్యన్‌తో కలిసి ఓ చిత్రం చేస్తుండగా, ఈ మూవీ షూటింగ్ ప్రస్తుతం జోరుగా జరుగుతోంది. అనురాగ్ బసు దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రేమకథా చిత్రం కోసం ఇప్పటికే కొన్ని ఫైర్ లవ్ గ్లింప్స్‌ను విడుదల చేయగా, వాటికి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇద్దరి కెమిస్ట్రీపై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. ఇక సినిమాలతో ఎంత బిజీగా ఉన్నా కూడా అప్పుడప్పుడు సోషల్ మీడియాలో తన అభిమానులతో చిట్ చాట్ చేస్తుంటుంది. ఈ క్రమంతో తాజాగా ఫాలోవర్స్ అడిగిన ఓ పది ప్రశ్నలకు తనదైన శైలిలో సమాధానాలు చెప్పింది. ‘ఎలా ఉన్నావ్?’ అని ఓ అభిమాని అడిగితే.. ఇలా ఉన్నాను అంటూ ఓ ఫోటోని పోస్ట్ చేసింది శ్రీలీల. ‘మీ ఆరోగ్యం జాగ్రత్త’ అని మరో ఫ్యాన్ అంటే.. ”నాకు సంబంధించిన ప్రతి విషయాన్ని తనే చూసుకుంటుంది” అంటూ తన తల్లితో దిగిన పిక్ ని షేర్ చేసింది. మరో నెటిజన్.. నాకు పరీక్షలు ఉన్నాయి. ఏమైనా టిప్స్ చెబుతావా అని అడగ్గా.. సోషల్ మీడియాకు దూరంగా ఉండు. ఎక్కువసార్లు రివిజన్ చేసుకో., ప్రీవియస్ ఇయర్స్ పేపర్స్ ప్రాక్టీస్ చేసుకో. అలసిపోతే వీడియోలు చూడు, చాట్ జీపీటీ సాయం తీసుకో అని చెప్పుకొచ్చింది. అవి టిప్స్ కాదు, నాకు బాగా ఉపయోగపడ్డాయని శ్రీలీల పేర్కొంది. ఇదే క్రమంలో మరో నెటిజన్ ‘నీ ఫేస్ అచ్చం నా వైఫ్ మాదిరిగా ఉంది’ అని కామెంట్ చేయగా.. ”ఐడియల్ సిచ్యుయేషన్స్ లో నన్ను భార్యగా చేసుకోండి అని నేనంటాను.. అయ్యో, నేను సరదాగా అన్నాను. మీ భార్యకు నా ప్రేమను తెలియజేయండి అని రిప్లై ఇచ్చింది. ఇక స్కిన్ కేర్ టిప్స్ చెప్పమని అడిగితే.. మొటిమలు రావడం ఈ రోజుల్లో సహజం. కాబట్టి మై లవ్లీ యంగ్ లేడీస్ మీరు వాటి గురించి ఏ మాత్రం దిగులు పడొద్దని పేర్కొంది.

# బెంగాల్‌లో రామనవమి ఊరేగింపునకు కోర్టు గ్రీన్‌సిగ్నల్



కోల్‌కతా: పశ్చిమబెంగాల్‌లో శ్రీరామ నవమి ఊరేగింపులకు అవాంతరం తొలిగిపోయింది. రామనవమి ఊరేగింపులు నిర్వహించుకునేందుకు హిందూ సంస్థలకు కోల్‌కతా హైకోర్టు అనుమతి ఇచ్చింది. గత ఏడాది శ్రీరామనవమి వేడుకల్లో హింసాత్మక ఘటనలు చోటుచేసుకోవడంతో ఈ ఏడాది ఊరేగింపులకు అనుమతి ఇవ్వరాదని బెంగాల్ పోలీసులు నిర్ణయించారు. ఈ నిర్ణయాన్ని హైకోర్టు తోసిపుచ్చింది. కొన్ని షరతులతో హౌరాలో రామనవమి ఊరేగింపులు నిర్వహించుకునేందుకు అనుమతి ఇచ్చింది. ఊరేగింపులో పాల్గొనే వారు ఎలాంటి ఆయుధాలు కానీ, కర్రలు కానీ కలిగి ఉండరాదని, వారి సంఖ్య 500కు పరిమితం చేయాలని, డీజేలు అనుమతించరాదని, ఊరేగింపు వెళ్లే రూట్‌ను కచ్చితంగా పాటించాలని, ఊరేగింపులో పాల్గొనే వారు ఐడీ కార్డు ప్రతిని పోలీసులకు అందచేయాలని కోర్టు షరతులు విధించింది. రామనవమి ఊరేగింపునకు అనుమతించాలని హౌరా జిల్లా పోలీసులను హిందూ సంస్థలు కోరాయి. అయితే 2023, 2024లో రామనవమి ఊరేగింపు సందర్భంగా హింసాత్మక ఘటనలు, రాళ్లు రువ్వుడు ఘటనలు చోటుచేసుకున్నందున అనుమతి ఇవ్వలేమని పోలీసులు నిరాకరించారు. ఈ నిర్ణయాన్ని అంజని పుత్ర సేన, విశ్వహిందూ పరిషత్ వంటి హిందూ సంస్థలు హైకోర్టులో సవాలు చేశాయి. అయితే కోర్టు నిర్ణయం హిందూ సంస్థలకు అనుకూలంగా వచ్చింది.

# ఇంటి రూఫ్‌పై రెండు కుటుంబాలు ఘర్షణ.. తర్వాత ఏం జరిగిందంటే?





ముంబై: రెండు కుటుంబాలకు చెందిన వారు ఇంటి రూఫ్‌పై ఘర్షణ పడ్డారు. ఉన్నట్టుండి ఆ రూఫ్ కూలిపోయింది. దీంతో సుమారు పది మంది కూలిన రూఫ్‌తో పాటు కిందపడ్డారు. అయితే ఎవరూ పెద్దగా గాయపడలేదు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. మహారాష్ట్రలోని థానే జిల్లాలో ఈ సంఘటన జరిగింది. భివాండిలోని దేనేనగర్‌లో రెండు కుటుంబాల మధ్య వాగ్వాదం జరిగింది. ఫోన్ కాల్‌లో మాటల దూషణపై మొయినుద్దీన్ నస్రుద్దీన్ షేక్, నస్రుద్దీన్ ఇమాముద్దీన్ షేక్ కుటుంబాల మధ్య గొడవ జరిగింది. వాగ్వాదం ముదరడంతో వారి మధ్య ఘర్షణకు దారి తీసింది. కాగా, ఇరు కుటుంబాలకు చెందిన సుమారు పది మంది తోసుకుని కొట్టుకునేందుకు ప్రయత్నించారు. ఈ ఘర్షణలో ఆ రూఫ్ ఒక్కసారిగా కుప్పకూలింది. దీంతో వారంతా కింద ఉన్న గదిలో పడిపోయారు. అయితే అదృష్టవశాత్తూ ఎవరికీ తీవ్ర గాయాలు కాలేదు. ఆ ఇల్లు మాత్రం ధ్వంసమైంది. దీంతో ఇంటి యజమానికి నష్ట పరిహారం చెల్లించేందుకు ఆ రెండు కుటుంబాలు అంగీకరించాయి. ఆ తర్వాత ఘర్షణపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసుకున్నారు. మరోవైపు కొట్లాట సందర్భంగా వారున్న రూఫ్ కూలిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# ఓల్డ్ ఏజ్ హోమ్‌కు పంపుతావా.. లేదా.. ? భర్తపై భార్య దాడి



**గ్వాలియర్:** ఇది భార్య భర్తల మధ్య చోటు చేసుకున్న రగడ. అత్తను ఓల్డ్ ఏజ్ హోమ్ లో జాయిన్ చేయమని డిమాండ్ చేస్తోంది కోడలు. అందుకు కొడుకు ఒప్పుకోవడం లేదు. అమ్మను ఓల్డ్ ఏజ్ హోమ్ లో జాయిన్ చేయడమేంటని పట్టుపట్టుకుని కూర్చున్నాడు. ఇక్కడ ఎవరు చెప్పినా వినే ప్రసక్తే లేదని భార్యకు తేల్చిచెప్పాడు. ఇది గత కొన్ని నెలలుగా వీరిద్దరి మధ్య చోటు చేసుకున్న సంఘర్షణ. ఇది కాస్తా వివాదానికి దారి తీసింది. తన మాట విననందుకు కుటుంబ సభ్యుల్ని పిలిపించింది భార్య. ఈ విషయంలో భర్తతో అమీతుమీ తేల్చుకోవడాని సిద్ధమైంది. ఈ క్రమంలోనే కుటుంబ సభ్యులతో ఆమె భర్త గొడవపడ్డాడు.. అయితే భర్తపై భార్య తరపు బంధువులు దాడికి దిగారు. తన కొడుకును ఒక్కడిని చేసి దాడి చేస్తున్నారని తల్లి పరుగెత్తుకొచ్చింది. కొడుకును రక్షించాలని తాపత్రాయపడింది. మరి కోడలు ఊరుకుంటుందా.. అత్తను జట్టు పట్టుకుని కిందకు పడేసింది. పడిపోయిన అత్తపై మళ్లీ మళ్లీ దాడి చేసింది సదరు కోడలు. వివరాల్లోకి వెళితే.. గ్వాలియర్ కు చెందిన విశాల్ బత్రా, నీలిక భార్యా భర్తలు. వీరితో కలిసి విశాల్ తల్లి ఉంటోంది. 70 ఏళ్ల పైబడ్డ వయసులో కొడుకును ఆశ్రయించింది. తన తల్లిని చూసుకోవాలనే బాధ్యతను గ్రహించిన విశాల్.. తల్లిని తన ఇంట్లోనే పెట్టుకున్నాడు. అయితే కోడలు ఊరుకోలేదు. ఎంతకాలం ఈ ముసలామెను ఇంట్లో ఉంచుతావంటూ భర్తతో పదే పదే గొడవ పడేది. ఇలా ఏడాదికి పైగానే గడిచింది. ఎంతకాలమైనా తన వద్దే తల్లి ఉంటుందని భర్త తెగేసి చెప్పాడు. దాంతో ఆగ్రహించిన భార్య.. తన బంధువుల్ని గొడవకు పురామాయించింది. ఎలాగైనా సరే అత్తను ఇంట్లో నుంచి పంపించాలని భీష్మించుకుని కూర్చొంది. విశాల్ ఇంటికి వచ్చిన 'పెద్దలు'( భార్య తరప/ బంధువులు) అతనిపై దాడికి పూనుకున్నారు. ఇద్దరు వ్యక్తులు కలిసి విశాల్ పై దాడికి దిగారు. దీన్ని చూసిన విశాల్ తల్లి దాన్ని ఆపడానికి యత్నించింది. ఇక్కడ కోడలు అమాంతం అత్త మీదకు దూకి ఆ పెద్దామెను జట్టు పట్టుకుని ఈడ్చేసింది. ఈ క్రమంలోనే ఆమె కిందపడిపోయినా మళ్లీ మళ్లీ దాడి చేసింది. ఈ ఘటనను ఇండియన్ ప్రైవేట్ న్యూస్ ఏజెన్సీ ఐఏఎన్ఎస్ తో సహా పలు జాతీయ చానళ్లు వెలుగులోకి తెచ్చాయి.

**నా భార్య వేధిస్తోంది.. చివరకు దాడి చేసింది..**

దీనిపై ఫిర్యాదు చేయడానికి పోలీస్ స్టేషన్ కు వెళ్లిన విశాల్.. బయట మీడియాతో మాట్లాడారు. ' నేను నా ఇంటిలో దాడికి గురయ్యాను. సుమారు 10 నుంచి 15 మంది వరకూ నా ఇంటికి వచ్చి నన్ను, మా అమ్మపై దాడి చేశారు. నా తల్లిని బయటకు పంపేయమని నా భార్య వేధిస్తోంది. దీన్ని నేను కాదనడంతో నాపై దాడికి చేయించింది. నీలిక సోదరుడు, తండ్రి కలిసి మమ్మల్ని దారుణంగా కొట్టారు. ఈ విషయంలో భార్య నీలిక నన్ను రోజూ తీవ్రంగా తిడుతూ ఉంటోంది. ఈ విషయంలో న్యాయం చేయాలని కోరుతూ ఎస్పీ ఆఫీస్ కు వచ్చాను' అని విశాల్ తెలిపాడు.

# కూలిన నాలుగు షాపులు.. శిథిలాల కింద చిక్కుకున్న కొందరు



**లక్నో:** నాలుగు షాపులు కూలిపోయాయి. ఈ సంఘటనలో పలువురు వ్యక్తులు శిథిలాల కింద చిక్కుకున్నారు. పోలీసులు, అధికారులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఐదుగురిని రక్షించారు. శిథిలాల కింద చిక్కుకున్న ఇద్దరిని రక్షించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రాలో ఈ సంఘటన జరిగింది. సికంద్రా ప్రాంతంలో హౌసింగ్ డెవలప్‌మెంట్ (ఆవాస్ వికాస్) డిపార్ట్‌మెంట్ నిర్మించిన షాపులను పునరుద్ధరిస్తున్నారు. అయితే శనివారం ఈ పనులు చేస్తుండగా నాలుగు షాపులు కూలిపోయాయి. కాగా, ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు, అధికారులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఏడుగురు వ్యక్తులు శిథిలాల కింద చిక్కుకున్నట్లు తెలుసుకున్నారు. జేసీబీలతో సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల నుంచి ఐదుగురిని కాపాడారు. మరో ఇద్దరు వ్యక్తులను కూడా శిథిలాల నుంచి బయటకు తీసేందుకు ప్రయత్నిస్తున్నారు. ముందు జాగ్రత్త కోసం అంబులెన్స్‌లను అక్కడకు రప్పించారు.

## తాను దంతేశ్వరి మాత ఆశీస్సులు పొందా

**ఛత్తీస్‌గఢ్:** దంతేవాడ జిల్లాలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా పర్యటించారు. దంతేశ్వరి అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. పాండుం ముగింపు సభలో ఆయన మాట్లాడుతూ తాను దంతేశ్వరి మాత ఆశీస్సులు పొందానని.. వచ్చే నవరాత్రి నాటికి ఎర్ర బీభత్సం అంతం కావాలన్నారు. బస్తర్ గొప్ప గిరిజన సంస్కృతిని దేశానికి, ప్రపంచానికి చాటి చెప్పే పాండుం ముగింపు కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని అమిత్ షా అన్నారు. ఇదే వేదికపై నుంచి మావోయిస్టులకు ఆయన గట్టి సవాలు విసిరారు. బస్తర్ గిరిజనుల అభివృద్ధిని మావోయిస్టులు ఆపలేరన్నారు. ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలవాలని మావోయిస్టులకు అమిత్‌షా పిలుపునిచ్చారు. మోదీ నుంచి తానొక సందేశం తెచ్చా.. వచ్చే ఏడాది దేశంలోని ప్రతీ గిరిజన జిల్లా నుంచి కళాకారులను ఒకే పేరుతో బస్తర్ పాండుం ఉత్సవాలకు తీసుకొస్తాం" అని అమిత్ షా ప్రకటించారు. బస్తర్ పాండుంకు అంతర్జాతీయ హోదా ఇవ్వడానికి బీజేపీ ప్రభుత్వం ప్రపంచం నలుమూలల నుంచి రాయబారులను బస్తర్‌కు తీసుకువస్తుందంటూ ఆయన చెప్పుకొచ్చారు.

## ఆ టీచర్ల కుటుంబాల్లో అంతా కన్నీటి వరదే





ఇది ఏ ఒక్కరి పరిస్థితో కాదు.. సుమారు 25 వేల మందికిపైగా ఉద్యోగస్తుల పరిస్థితి. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో ఎక్కడ చూసినా ఇదే టాపిక్. 2016 టీచర్ల నియమాకాల రద్దు టాపిక్.. ప్రస్తుతం హాట్ టాపిక్ అయ్యింది. ఎంతో హాయిగా తమ జీవితాల్లోకి వెలుగొచ్చిందని అనుకుంటుండగానే వారి జీవితాల్లో చీకటి అలుముకుంది. టీచర్లగా ఉద్యోగాలు చేస్తూ సంఘంలో ఎంతో గౌరవంగా బతుకుతున్న వారి జీవితాలను కారు మబ్బు అలుముకుంది. తమ నియామకాలు చెల్లవని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో టీచర్ల జీవితాలు అగమ్యగోచరంగా మారాయి. దేశ అత్యున్నత ధర్మాసనం తీర్పు ఇలా ఉంటే ఇక ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఆ టీచర్ల కుటుంబాల్లో కన్నీటి వరదలే తారసపడుతున్నాయి. పశ్చిమ బెంగాల్‌లో 2016 నుంచి పనిచేస్తున్న 25 వేల మంది ఉపాధ్యాయులు, సిబ్బంది నియామకాలను సుప్రీంకోర్టు రద్దు చేస్తూ రెండు రోజుల క్రితం తీర్పు ఇవ్వడంపై ఆ టీచర్ల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. టీచర్లు, నాన్ టీచింగ్ స్టాఫ్ నియమాకాలు కలిపి 25 వేల 753 పోస్టులను చెల్లవంటూ సుప్రీంకోర్టు నుంచి తీర్పు వచ్చిన నేపథ్యంలో వారంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక తమ జీవితాలు ఇంతేనా.. అంటూ కన్నీటి పర్యంతమవుతున్నారు. ఎందుకిలా జరిగింది.. మాకే ఎందుకు ఇలా జరిగింది అంటూ మౌనంగా రోదిస్తున్నారు. 2016లో టీచర్ గా నియమించబడ్డ రజత్ హల్దార్ మాట్లాడుతూ.. ' మాకు మాటలు రావడం లేదు. మేము అర్హత సాధించిన టీచర్లం. మాకు ఎటువంటి ఆరోపణలు లేవు. సుమారు 19 వేల మంది టీచింగ్ స్టాఫ్ పై ఎటువంటి అభ్యంతరాలు లేవు. కానీ మమ్మల్ని వారు అనర్హులు అంటూ సుప్రీంకోర్టు ప్రకటించడంతో మాకు ఏమీ చెప్పుకోవాలో.. ఎవరి చెప్పుకోవాలో తెలయని స్థితిలో ఉన్నాం. సుప్రీంకోర్టు తీర్పుతో మాకు అన్యాయం జరిగింది. ఇది న్యాయబద్ధమైన తీర్పు కాదు. ఏ దర్యాప్తు సంస్థలు కూడా మా నియామకం చట్టబద్ధతలో జరగలేదని చెప్పలేదు. మేము ఎటువంటి తప్పు చేయలేదు' అంటూ గద్గద స్వరంతో చెప్పుకొచ్చాడు. కాగా, వెస్ట్ బెంగాల్‌లో 2016 నుంచి పనిచేస్తున్న 25 వేల మంది ఉపాధ్యాయులు, సిబ్బంది నియామకాలను సుప్రీంకోర్టు రద్దు చేసింది. ఈ మేరకు 2024లో కోల్‌కతా హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. నియామకాల్లో భారీ అక్రమాలు, అవకతవకలకు పాల్పడిన పశ్చిమబెంగాల్ స్కూల్ సర్వీస్ కమిషన్(డబ్ల్యూబీఎస్ఎస్సీ)కు అత్యున్నత న్యాయస్థానం తలంటింది. మొత్తం 25,753 మంది ఉపాధ్యాయులు, సిబ్బంది నియామకాల్లో అవకతవకలను, లోపాలను ఉద్దేశపూర్వకంగానే కప్పిపుచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేస్తూ..మొత్తం నియామకాలు చెల్లవని తీర్పు వెలువరించింది. మళ్లీ నియామకాలు చేపట్టాలని మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్‌ల ధర్మాసనం గురువారం ఆదేశించింది. మరికొద్ది నెలల్లో అసెంబ్లీకి ఎన్నికలు జరగనుండగా చోటుచేసుకున్న ఈ పరిణామం మమతా సర్కారు గట్టి ఎదురుదెబ్బగా విశ్లేషకులు చెబుతున్నారు.

## మద్యం మత్తు కాదు..

## ఎఫ్ఎస్ఎల్ రిపోర్టులో షాకింగ్ విషయాలు





**గాంధీనగర్:** వడోదరా కారు ప్రమాదం కేసులో విస్తుపోయే విషయం ఒకటి వెలుగు చూసింది. ఈ కేసులో నిందితుడు రక్షిత్ చౌరాసియా తానేం మద్యం సేవించి బండి నడపలేదంటూ మొదటి నుంచి వాదిస్తున్నాడు. అయితే.. తాజాగా తేలింది ఏంటంటే అతను, అతని స్నేహితులు గంజాయి తీసుకుని కారు నడిపారని!. మార్చి 13వ తేదీన హోలీనాడు వడోదరా కరేలీబాగ్‌లోని అమ్రపాలి చౌరస్తాలో ఘోరం చోటు చేసుకుంది. 23 ఏళ్ల న్యాయ విద్యార్థి రక్షిత్ చౌరాసియా తన ఇద్దరు స్నేహితులతో కలిసి కారు ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ పలు వాహనాలకు మీదకు దూసుకెళ్లాడు. ఈ ప్రమాదంలో ఓ మహిళ అక్కడికక్కడే మరణించగా.. మరో ఏడుగురుకి గాయాలయ్యాయి. ఈ ఘటన అక్కడ ఉన్న కెమెరాల్లో రికార్డయ్యింది. అంతేకాదు.. ఘటన తర్వాత కూడా చౌరాసియా ఏదో మత్తులో జోగుతూ "ఇంకో రౌండ్.. ఇంకో రౌండ్.. ఓం నమఃశివాయ" అంటూ మాట్లాడిన మాటలు కూడా వైరల్ అయ్యాయి. దీంతో అతను మద్యం సేవించి బండి నడిపి ఉంటాడని అంతా భావించారు. అయితే ఆ వాదనను అతను, ఆ టైంలో అతనితో పాటు మరో ఇద్దరు స్నేహితులు తోసిపుచ్చుతూ వచ్చారు. ఘటన జరిగిన మరుసటిరోజే పోలీసులు అతన్ని అరెస్ట్ చేశారు. అతనిది ఉత్తర ప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌గా పోలీసులు ప్రకటించారు. అయితే కారు గుంతలో పడిపోయి ఎయిర్‌బ్యాగ్స్ తెరుచుకున్నాయని.. అందువల్లే తనకేం కనబడక ఆ ప్రమాదం జరిగిందని రక్షిత్ వాదించాడు. కావాలంటే బాధిత కుటుంబాన్ని తాను పరామర్శించి.. పరిహారం అందజేస్తానంటూ ప్రకటించాడు. ఈ క్రమంలో.. వాళ్ల నుంచి బ్లడ్ శాంపిల్స్ సేకరించిన ఫోరెన్సిక్ సైన్స్ లాబోరేటరీ 20 రోజుల తర్వాత ప్రాథమిక నివేదిక వెల్లడించింది. అందులో రక్షిత్ గంజాయి సేవించి ఉన్నారని తేలింది. దీంతో ఎడీపీఎస్ యాక్ట్ 1985 ప్రకారం పోలీసులు రక్షిత్‌తోపాటు అతని స్నేహితులపైనా కేసు నమోదు చేశారు. అలాగే.. రక్షిత్‌పై మోటార్ వెహికిల్స్ యాక్ట్‌లోని సెక్షన్ 185 ప్రకారం క్రిమినల్ కేసు నమోదు చేశారు. ఇప్పటికే రక్షిత్ వడోదరా సెంట్రల్ జైల్‌లో ఉన్నాడు. అతని స్నేహితుడిని తాజాగా అరెస్ట్ చేయగా.. మరో నిందితుడు పరారీలో ఉన్నాని, అతని కోసం గాలింపు చేపట్టామని పోలీసులు వెల్లడించారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.